PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 43 సంచిక : 127 | విజయవాడ, శుక్రవారం 8 డిసెంబర్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Friday 8 December 2023 | Rs

టి20 ప్రపంచకప్ కొత్త లోగో ఆవిష్కరణ

- 2024 జూన్‌లో మెగా టోర్నీ
- ఐసిసి క్రికెట్ టోర్నీకి అమెరికా తొలిసారి ఆతిథ్యం

8

చోమ్‌స్కీ @ 95



న్యూయార్క్: ప్రఖ్యాత రాజకీయ తత్వవేత్త , భాషావేత్త , బహుముఖ ప్రజ్ఞాశాలి నోమ్ చోమ్‌స్కీ డిసెంబరు7న 95వ జన్మదినాన్ని జరుపుకున్నారు. ఇప్పటికీ విద్యారంగంలో ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారు, 1960లలో పౌర హక్కుల ఉద్యమం ఉధృతంగా ఉన్న సమయంలో ప్రొఫెసర్ చోమ్‌స్కీ అమెరికా క్యాంపస్‌లలో చోదక శక్తిగా ఉన్నారు. భాషా శాస్త్ర అధ్యయనంలోనే కాకుండా, రాజకీయ, సామాజిక న్యాయ చర్చల్లోను దిట్ట. ప్రపంచవ్యాప్తంగా ప్రభావవంతమైన ఆలోచనాపరుడు చోమ్‌స్కీ ఖ్యాతి ఖండాంతరాలకు వ్యాపించింది.

897 గ్రూప్-2 పోస్టులకు నోటిఫికేషన్

- 21 నుంచి దరఖాస్తు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-2 పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 897 పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్‌ను, సిలబస్‌ను ఎపిపిఎస్‌సి కార్యదర్శి జె ప్రదీప్‌కుమార్ కమిషన్ వెబ్‌సైట్‌లో గురువారం పొందుపరిచారు. వీటిల్లో 331 ఎగ్జిక్యూటివ్ పోస్టులు, 566 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయి. ఈ నెల 21 నుంచి జనవరి 10 అర్ధరాత్రి వరకు www.psc.ap.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని కార్యదర్శి తెలిపారు. ప్రాథమిక పరీక్ష ఫిబ్రవరి 25న నిర్వహిస్తామని వెల్లడించారు. జిఓ 5 ఆధారంగా ప్రాథమిక పరీక్ష (స్క్రీనింగ్ టెస్ట్) నుంచి ప్రధాన పరీక్షకు అభ్యర్థులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ప్రధాన పరీక్ష నిర్వహణ తేదీలను తరువాత ప్రకటిస్తామన్నారు.

జనరల్ స్టడీస్ అండ్ మెంటల్ ఎబిలిటీ సబ్జెక్టులో 150 మార్కులకు ప్రాథమిక పరీక్ష ఆఫ్‌లైన్‌లో ఉంటుంది. ఆబ్జెక్టివ్ విధానంలో ఓఎంఆర్ విధానంలో 150 నిమిషాలపాటు ఈ పరీక్ష జరుగనుంది. ప్రతి తప్పుడు సమాధానానికి 1/3 వంతు నెగిటివ్ మార్కు ఉంటుంది. ప్రధాన పరీక్ష ఆబ్జెక్టివ్‌తో పాటు ప్రశ్నలకు సమాధానాలు రాసే విధానం కూడా ఉంటుంది. దీనిని ఓఎంఆర్ విధానంలో నిర్వహించాలా? కంప్యూటర్ ఆధారితంగా నిర్వహించాలా? అనేది కమిషన్ నిర్ణయిస్తుంది. పేపర్-1లో ఆంధ్రప్రదేశ్ సామాజిక చరిత్ర, భారత రాజ్యాంగం జనరల్ వ్యూ రెండు కలిపి 150 మార్కులకు పరీక్ష ఉంటుంది. దేశ, రాష్ట్ర ఎకనామీ సబ్జెక్టుతోపాటు సైన్స్ అండ్ టెక్నాలజీ సబ్జెక్టు కలిపి 150 మార్కులకు పేపర్-2 పరీక్ష జరగనుంది. ఈ పరీక్షల్లోనూ నెగిటివ్ మార్కులు ఉంటాయి. కటాఫ్ వివరాలను కమిషన్ వెల్లడించలేదు.

పాలకులం కాదు.. మీ సేవకులం!

ఆరు గ్యారంటీలపై రేవంత్ తొలిసంతకం

- ఎల్‌బి స్టేడియంలో సిఎంగా ప్రమాణస్వీకారం
- హాజరైన కాంగ్రెస్ అగ్రనేతలు
- ప్రగతి భవన్ ఇక మహాత్మా పూలే ప్రజాభవన్
- నేటి నుండి ప్రజాదర్బార్‌లు
- 9వ తేది నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం : కేబినెట్ నిర్ణయం

తెలంగాణ ముఖ్యమంత్రిగా పదవీ స్వీకార ప్రమాణం చేస్తున్న రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆ వెంటనే ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూత పథకాల అమలుకు సంబంధించిన ఫైలుపై తొలి సంతకం చేశారు. వికలాంగురాలైన నిరుద్యోగ పోస్ట్ గ్రాడ్యుయేట్ రజనీకి ప్రభుత్వ ఉద్యోగం మంజూరుకు సంబంధించిన ఫైలుపై రెండో సంతకం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే, ఆమెకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని గతంలో ఆమెకు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా కార్యక్రమానికి ఆహ్వానించి, ఉద్యోగ నియమాక పత్రాన్ని అందచేశారు. ఎల్‌బి స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకారానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన ప్రజానీకం రేవంత్‌రెడ్డి ఈ సంతకాలు చేస్తున్నంత సేపు పెద్ద ఎత్తున హర్షధ్వానాలు చేశారు. అంతకుముందు మధ్యాహ్నం 1.22 గంటలకు గవర్నర్ తమిళిసై రేవంత్‌రెడ్డి చేత ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక, కర్ణాటక సిఎం సిద్దరామయ్య, ఎఐసిసి పరిశీలకులు పలువురు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం వారు రేవంత్‌రెడ్డిని అభినందించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రజలనుద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తాము పాలకులం కాదు సేవకులమని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు. ప్రజలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయమే తమ విధానమన్నారు. రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, అమరవీరుల ఆకాంక్షలు నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని చెప్పారు. ప్రగతి భవన్‌ను ఇక నుండి మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌గా మారుస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వంలో ప్రజలను భాగస్వామ్యం చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. శుక్రవారం నుండి ప్రతిరోజు ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సచివాలయానికి మిగతా 7లో

1.47 లక్షల హెక్టార్లలో దెబ్బతిన్న వరి

- 31,498 ఎకరాల్లో ఉద్యాన పంటలు
- 3,292 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం
- 2,966 కిలోమీటర్ల రోడ్లు ధ్వంసం
- తుపాను ప్రభావిత ప్రాంతాలపై సిఎస్ సమీక్ష

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మిచౌంగ్ తుపాను వల్ల 1,47,795 హెక్టార్లలో వరి దెబ్బతిందని, 31,498 హెక్టార్లలో ఉద్యానపంటలు దెబ్బతిన్నాయని ప్రభుత్వం అంచనా వేసింది. తుపాను ప్రాంతాల్లో పరిస్థితిపై గురువారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.జవహర్‌రెడ్డి అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంటల నష్టంపై అంచనాలు వేశారు. ప్రాథమిక అంచనా ప్రకారం తుపాను వల్ల 92,577 హెక్టార్లలో వరి నీటమునగగా, 53,218 హెక్టార్లలో నేలకొరిగిందని అంచనా వేశారు. 31,498 ఎకరాల్లో అరటి, బొప్పాయితోపాటు ఇతర ఉద్యాన పంటలకూ తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదిక రూపొందించారు. విద్యుత్ శాఖకు సంబంధించి తొమ్మిది జిల్లాల్లో 33కెవి ఫీడర్లు 210, 11కెవి ఫీడర్లు 1581, 33/11 కెవి ఫీడర్లు 353 దెబ్బతిన్నాయని తెలిపారు. 33కెవి విద్యుత్ స్తంభాలు 379, 11కెవి లైన్లలో 1,592 స్తంభాలు, 2,481 గృహావసర సరఫరా లైన్లకు సంబంధించిన పోల్స్ దెబ్బతిన్నాయని అంచనా వేశారు. 3,292 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగగా, ఇప్పటికే 3,111 గ్రామాలకు పునరుద్ధరించామని, మిగతా 181 గ్రామాలకు విద్యుత్ పునరుద్ధరణ జరుగుతోందని పేర్కొన్నారు. 55 రహదారుల్లో 93.8 కిలోమీటర్ల పొడవున దెబ్బతిన్నట్లు గుర్తించారు. 2,816 కిలోమీటర్ల ఆర్‌అండ్‌బి రోడ్లు దెబ్బతిన్నట్లు లెక్కగట్టారు. అలాగే 14 స్థానిక సంస్థల్లో 56.7 కిలోమీటర్ల రోడ్లు, 2,770 వీధి దీపాలు దెబ్బతిన్నట్లు వివరించారు.

11 నుండి ఎన్యుమరేషన్

తుపాను ప్రాంతాల్లో దెబ్బతిన్న వాటికి సంబంధించి 11వ తేదీ నుండి ఎన్యూమరేషన్ పూర్తి చేయాలని, కేంద్రానికి నివేదిక పంపించాలని సిఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో వెంటనే తాగునీరు, విద్యుత్, మందులు, నిత్యావసర వస్తువుల సరఫరాపై దృష్టి సారించాలని కలెక్టర్లకు సూచించారు. పొలాల్లో నిలిచిన నీటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఎన్యూమరేషన్ పూర్తవగానే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని, నూరుశాతం బీమా సదుపాయం వర్తింపజేయాలని సూచించారు. తడిసిన, రంగుమారిన ధాన్యం సేకరణకు సంబంధించి నిబంధనలు సడలించాలని కేంద్రానికి లేఖ రాసినట్లు పేర్కొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ చేశాం : సిసిఎల్‌ఎ

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో 1.01 లక్షల కుటుంబాలకు గాను 66,256 కుటుంబాలకు 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, పామాయిల్, ఉల్లిపాయలు, కిలో బంగాళాదుంపలు చొప్పున పంపిణీ చేశామని సిసిఎల్‌ఎ సాయిప్రసాదు తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న 9,321 కుటుంబాలకు గాను కుటుంబానికి రూ.2,500 చొప్పున సాయం అందించాలని, ఒకే వ్యక్తి అయితే రూ.1000 చొప్పున 1,162 మందికి ఇచ్చామని సమీక్షలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కె.విజయానంద్, బి.రాజశేఖర్, ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన

ప్రజాశక్తి - వన్‌టౌన్ (ఎన్‌టిఆర్ జిల్లా)

విజయవాడ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానంలో రూ.216 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు గురువారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. అమ్మవారి అన్నప్రసాద భవనం రూ.30 కోట్లు, లడ్డూ ప్రసాదం పోటు భవనం రూ. 27 కోట్లు, కనకదుర్గా నగర్ నుండి మహా మండపం వరకు ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ రూ.13 కోట్లు, రాజగోపురం ముందు మెట్ల నిర్మాణం రూ.23.50 కోట్లు, కనకదుర్గానగర్ ప్రవేశ ద్వారం వద్ద మహారాజా ద్వారం నిర్మాణానికి రూ.7.75 కోట్లు, పూజా మండపం నిర్మాణానికి రూ. ఏడు కోట్లు, మల్లిఖార్జున మహా మండపం క్యూ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ. 18.30 కోట్లు, నూతన కేశ ఖండన శాల రూ. 19 కోట్లు, గోశాల వద్ద బహుళ ప్రయోజన సౌకర్యం సముదాయం రూ. 10 కోట్లు, ఒక మెగా వాట్స్ సోలార్ విద్యుత్ కేంద్రం నిర్మాణానికి రూ. 5.66 కోట్లు, ప్యానల్ బోర్డు ఎనర్జీ మేనేజ్‌మెంట్ రూ.3.25 కోట్లు, దాతల సహకారంతో అమ్మవారి ఆలయం నుండి మల్లేశ్వరస్వామి ఆలయానికి చేరుకునే దారిలో గ్రానైట్ రాతి యాగశాలకు రూ.ఐదు కోట్లు, దేవస్థానం ప్రయివేట్ భాగస్వామ్యంతో కనకదుర్గానగర్‌లో మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ నిర్మాణానికి రూ.33 కోట్లతో నిర్మించాల్సిన వాటికి కనకదుర్గానగర్‌లో సిఎం శంకుస్థాపన చేశారు. మాస్టర్ ప్లాన్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 'కనక దుర్గా వైభవం - ఉపాసన విధానం' గ్రంథావిష్కరణ చేశారు. అనంతరం ఇంద్రకీలాద్రి చేరుకుని అమ్మవారి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, హోం మంత్రి తానేటి వనిత, ఎమ్మెల్యేల, ఎమ్మెల్సీలు, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, తదితరులు

12 నుంచి అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీ, పెన్షన్ అమలు చేయాలని కోరుతూ ఈ నెల 8 నుంచి తలపెట్టిన సమ్మెను ఈ నెల 12కు వాయిదా చేస్తున్నట్లు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు), ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ (ఎఐటియుసి), ఎపి ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) సంఘాలు తెలిపాయి. ఈ మేరకు గురువారం రాష్ట్ర శిశు సంక్షేమశాఖ కమిషనరుకు అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కె సుబ్బరావమ్మ, ఎంసిహెచ్ సుప్రజ, జె హెల్డా, ఫారన్, విఆర్ జ్యోతి సమ్మె నోటీసు అందజేశారు. నవంబరు 16న సమ్మె నోటీసులు కమిషనర్‌కు అందజేశామన్నారు. తుపాను నేపథ్యంలో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అంగన్వాడీలు అందజేయాల్సి వుంది. అలాగే ఉన్నతాధికారుల సూచన మేరకు నేటి నుంచి తలపెట్టిన నిరవధిక సమ్మెను ఈ నెల 12 నుండి చేయాలని సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు అనుబంధ అంగన్‌వాడీ యూనియన్లు నిర్ణయించినట్లు వారు తెలిపారు.

డ్రైనేజీ నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యం

- నిర్లక్ష్యంవల్లే వరిపంటకు అపార నష్టం : వి.శ్రీనివాసరావు
- వరికి ఎకరాకు రూ.25 వేలు, ఇతర పంటలకు రూ.50 వేలు పరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మురుగునీటి వ్యవస్థ నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. గురువారం విజయవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్లనే వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక పొలాల్లో నిలిచిపోయిందని తెలిపారు. ఫలితంగా పెద్దఎత్తున వరి, ఇతర పంటలు నీటమునిగి దెబ్బతిన్నాయని చెప్పారు. ఎనిమిది జిల్లాల్లో ధాన్యం పూర్తిగా నీటమునిగిందని, పట్టణాలు, గ్రామాల్లో కాలనీల్లో నీరు నిలిచిపోయిందని తెలిపారు. తుపాను ప్రాంతాల్లో సిపిఎం నాయకులతో కూడిన మూడు బృందాలు పర్యటించాయని, ఈ పర్యటనల్లో అనేక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం చెబుతున్న మాటలకు, ఆచరణకు పొంతనలేదన్నారు. సిఎం చేస్తున్న ప్రకటనల్లో ఒక్క శాతం కూడా అమలు జరగడం లేదని తమ పరిశీలనలో వెల్లడైనట్లు చెప్పారు. పంట పొలాల్లో ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణ పూర్తిగా నిర్వీర్యం అయిందని పేర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు నిధులతో వేలకోట్లు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ ఇప్పుడు ఎందుకు పనిచేయడంలేదో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా ఉంటే నీరు బయటకు వెళ్లి కొంత నష్టం తగ్గేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తుపాను వల్ల 10 నుండి 20 శాతం పంట దెబ్బతింటే డ్రైనేజీ లోపం వల్ల 80 శాతం దెబ్బతిందని వివరించారు, అన్నిచోట్లా డ్రైనేజీలు దురాక్రమణకు గురయ్యాయని తెలిపారు. కృష్ణా, గుంటూరు, బాపట్ల, అమలాపురం తదితర జిలాల్లో పొలాల్లో పెద్దఎత్తున నీరు నిలిచిపోయిందని తెలిపారు. ఇప్పటికీ 75 శాతం ధాన్యం పొలాల్లోనే ఉందని పేర్కొన్నారు. మంత్రులు రూ.1100 కోట్లు ధాన్యం కొనుగోలుకు కేటాయించి రూ.800 కోట్లు విలువైన ధాన్యం కొనేశామని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. పొలాల్లో కాలుపెట్టకుండా రోడ్లపై తిరిగి అదే పరిశీలనగా ప్రచారం చేసుకుంటూ రైతులను ప్రజలు మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

ఎక్కడికక్కడ కాలనీల్లో నీరు నిలిచిందని, నెల్లూరు, బాపట్లలో పరిస్థితి చెన్నై నగరం కంటే అన్యాయంగా ఉందని అన్నారు.. కాలనీల్లో కరెంటు, నీరు లేదని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లోనూ సరైన సదుపాయాలు లేవని తెలిపారు. ఈ ఏడాది సాధారణంగానే వర్షాభావం, నీటి నిర్వహణలో వైఫల్యం కారణంగా సాగు జరగలేదని, సాగైన పంట తుపానుకు దెబ్బతినిపోయిందని అన్నారు. కల్లాల్లో ధాన్యం తడిచిపోతుంటే రక్షణ కోసం పట్టాలు కూడా సరఫరా చేయలేదని, ఆర్‌బికెల ద్వారా సబ్సిడీకి ఇస్తామన్నారని, ఇప్పుడా ఊసేలేదని విమర్శించారు. ఎక్కువచోట్ల కౌలు రైతులు సాగు చేస్తున్నారని, వారందరూ నష్టపోయారని తెలిపారు. సాగుకోసం వారు ఇప్పటికే చాలా అప్పులు చేశారని, వారందరికీ పరిహారం అందించాలని, దీనికోసం నిబంధనలు మార్చాలని కోరారు. ఆర్బిటేషన్ కమిటీలు వేసి, గ్రామసభలు నిర్వహించి కౌలు రైతుల రుణాలు మాఫీ చేయడంతోపాటు దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇప్పించాలని డిమాండు చేశారు. రైతులకు నష్టం జరగకూడదని మిగతా 2లో

35 శాతం పంట దెబ్బతింటేనే పరిహారం

- మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మిచౌంగ్ తుపాను కారణంగా దెబ్బతిన్న పంట నష్టం అంచనాలను సంబంధిత కమిటీలతో శనివారం నుండి అంచనాలు వేయిస్తామని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. 35 శాతానికిపైగా పంట దెబ్బతిన్న రైతులే పరిహారానికి అర్హులని చెప్పారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గతంలో కంటే రూ.2 వేలు అదనంగా నష్ట పరిహారం ఇస్తామని తెలిపారు. వరి, పత్తి, మిరప, శనగ, కూరగాయలు, అరటి, మామిడి పంటలకు, మూగ జీవాలకు నష్టం అంచనాలను వేయాలని అధికారులకు సూచించారు. రైతులు అధైర్యపడొద్దని, పంటలను జాగ్రత్తగా నష్టం అంచనాలు వేయించుకోవాలని సూచించారు. కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో కమిటీ వేసినట్లు తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

తుపానులో వర్షాభావం!

- రాష్ట్రంలో వింత వాతావరణం
- తుపాను తీరం దాటిన బాపట్లలో మూడు వర్షాభావ మండలాలు
- ప్రకాశం, నెల్లూరు, తిరుపతి సహా చాలా చోట్ల ఇదే పరిస్థితి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రాష్ట్రంలో వింత వాతావరణం నెలకొంది. మిచౌంగ్ తీవ్ర తుపాను సృష్టించిన బీభత్సానికి పలు ప్రాంతాలు చిగురుటాకులా వణికిపోయాయి. ఈదురుగాలులు, ఎడతెరిపిలేని భారీ వర్షాలకు లక్షల ఎకరాల్లో పంటలకు అపారనష్టం వాటిల్లింది. కాగా 'మిచౌంగ్' తర్వాత సైతం రాష్ట్ర వ్యాప్తంగా 307 మండలాలు వర్షాభావంతో మగ్గుతున్నాయి. మరీ విచిత్రమేమంటే తుపాను తీరం దాటిన బాపట్ల జిల్లాలో మూడు మండలాల్లో లోటు వర్షం నమోదు కావడం. తుపాను ప్రభావంతో ఈ నెల 2 నుంచి 6 మధ్య ఎపిలోకెల్ల తిరుపతి జిల్లాలో అత్యధికంగా 67 సెంటీమీటర్ల వర్షం పడింది. కాగా ఆ జిల్లాలో ఒక మండలంలో ఇప్పుడు కూడా వర్షాభావం కొనసాగుతోంది. తుపాను ప్రభావం ఉన్న నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, ఎన్‌టిఆర్, ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లిలో ఇంకా వర్షాభావ మండలాలున్నాయి. జూన్ 1 నుంచి డిసెంబర్ 7 సాయంత్రం వరకు చూస్తే రాష్ట్రం సగటున సాంకేతికంగా సాధారణ వర్షం కేటగిరిలో ఉంది. మైనస్ 15.2 శాతం వర్షపు లోటులో ఉంది. 846.2 మిల్లీటర్లకుగాను 716.7 మిమీ నమోదైంది. జిల్లాలవారీగా శ్రీకాకుళం, విశాఖ, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య.. 12 జిల్లాల్లో సాధారణం కంటే తక్కువ వర్షం కురిసింది. ఇదిలా ఉండగా నార్మల్ కేటగిరిలో ఉన్న జిల్లాల్లో వర్షాభావ మండలాలున్నాయి. కృష్ణా, గుంటూరు తప్ప మిగిలిన జిల్లాల్లో ఒకటో రెండో తక్కువ వర్షం కురిసిన మండలాలున్నాయి. మిచౌంగ్ తుపాను ప్రభావిత జిల్లాల్లో సైతం వర్షాభావ మండలాలుండటం విశేషం. శ్రీకాకుళం 16, విజయనగరం 3, మన్యం 3, అల్లూరి 2, విశాఖ 6, అనకాపల్లి 8, కాకినాడ 13, కోనసీమ 16, తూర్పుగోదావరి 6, పశ్చిమగోదావరి 13, ఏలూరు 5, ఎన్‌టిఆర్ 6, బాపట్ల 3, ప్రకాశం 29, పల్నాడు 8, నెల్లూరు 20, కర్నూలు 24, నంద్యాల 23, అనంతపురం 24, శ్రీసత్యసాయి 25, కడప 28, అన్నమయ్య జిల్లాలో 22 వర్షాభావ మండలాలున్నాయి. రాయలసీమలో ఆరు, కోస్తాలో ఒక జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు 103 కరువు మండలాలను ప్రభుత్వం ప్రకటించింది. కరువును గుర్తించిన మండలాల్లో పంట నష్టం అంచనాలు పూర్తయ్యాయి. కేంద్ర బృందాలు పర్యటిస్తాయన్నారు. ఈ లోగా తుపానొచ్చింది. దాంతో కరువు మండలాల్లో కేంద్ర బృందాల పర్యటన వాయిదా పడిందని చెబుతున్నారు.



తీవ్ర వర్షాభావంతో కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలో నెర్రెలిచ్చిన వరి పొలం

అక్రమ వలసదారుల వివరాలివ్వండి

- కేంద్రాన్ని కోరిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ : అస్సాంతో సహా భారత భూ భాగంలోకి ప్రవేశించిన అక్రమ వలసదారుల వివరాలు ఇవ్వాలని సుప్రీం కోర్టు గురువారం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. దీంతో బాటు ఈ అక్రమ వలసదారులను నిరోధించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో తెలపాలని కోరింది. పౌరసత్వ చట్టం 1955 సెక్షన్ 6ఎ(2) ద్వారా ఎంతమందికి పౌరసత్వం ఇచ్చారో ఆ వివరాలు కూడా కావాలని అడిగింది. పౌరసత్వ చట్టం 1955 లోనిసెక్షన్ 6ఎ(2) రాజ్యాంగ చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్లను ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు జడ్జిలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం విచారిస్తున్న సంగతి తెలిసిందే. కొన్ని అస్సామీ గ్రూపులు వేసిన పిటీషన్లపై విచారణ వరుసగా మూడో రోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా పలు ప్రశ్నలను సుప్రీం ధర్మాసనం సంధించింది. బంగ్లాదేశ్‌తో పశ్చిమ బెంగాల్ కూడా సరిహద్దును పంచుకుంటున్నప్పుడు కేవలం అస్సాంకు మాత్రమే ఈ సెక్షన్‌ను ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించింది. 1985లో అస్సాం ఒప్పందంపై సంతకం చేసిన కొద్ది కాలానికే మిగతా 7లో

వీటికి బదులేదీ..?

- పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6 ఎ(2) ప్రకారం పౌరసత్వం మంజూరు చేయబడిన వ్యక్తుల సంఖ్య, అంటే జనవరి 1,1966 నుండి మార్చి 25, 1971 మధ్య వచ్చిన వారు.
- పై కాలవ్యవధికి సంబంధించి విదేశీయుల ట్రిబ్యునల్‌ల ఆదేశాల ప్రకారం ఎంతమంది విదేశీయులను కనుగొన్నారు?
- అస్సాంతో సహా భారతదేశంలోకి అక్రమ వలసదారుల ప్రవాహం గురించిన అంచనాలు తెలపండి.
- మార్చి 25, 1971 తర్వాత భారతదేశంలోకి ప్రవేశించినట్లు ఆరోపణలెదుర్కొంటున్న వ్యక్తులకు సంబంధించి, (ఎ) కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొత్తం విదేశీయుల ట్రిబ్యునళ్ల సంఖ్య, (బి) పరిష్కరించబడిన మొత్తం కేసుల సంఖ్య, (సి) తేదీ నాటికి పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య, (డి) కేసుల పరిష్కారానికి తీసుకున్న సగటు సమయం (ఇ) అటువంటి సమస్యలపై గౌహతి హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య.
- భారత భూభాగంలోకి, ప్రత్యేకించి ఈశాన్య రాష్ట్రాలలోకి అక్రమ వలసలను ఎదుర్కోవడానికి పరిపాలనా స్థాయిలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు.

ఈ అంశాలపై కేంద్ర ప్రభుత్వం, అస్సాం రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి అఫిడవిట్‌ను దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది.

నష్టపోయిన రైతులను ఆదుకోండి

ఎకరాకు రూ.30 వేలు ఇవ్వాలని సిపిఎం డిమాండ్

క్షేత్రస్థాయి పరిశీలన చేసిన నాయకులు

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నేతలు

అల్లూరి జిల్లా డుంబ్రిగుడ మండలంలోని జాకరవలసలో దెబ్బతిన్న రాజ్మా పంటను పరిశీలిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర

ప్రజాశక్తి - యంత్రాంగం

'మిచౌంగ్ తుపాను వల్ల కురిసిన వర్షాలకు వరితోపాటు మొక్కజొన్న, పొగాకు, పత్తి, వేరుశనగ పంటలు నీట మునిగాయి. వర్షాలు, ఈదురుగాలులకు వరి పంటలు నేలకొరిగాయి. కొన్ని ప్రాంతాల్లో కుప్పలు తడిసి ముద్దయ్యాయి. ధాన్యం తడవడంతో మొక్కలు వచ్చాయి' అని సిపిఎం నేతల ఎదుట రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వేలాది రూపాయలు పెట్టుబడిపెట్టి పంటలు సాగు చేశామని, తీరా పంటలు చేతికి వచ్చే సమయంలో తుపాను, భారీ వర్షాలు దెబ్బతీశాయని వాపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. తుపాను కారణంగా ముంపుకు గురైన పంట పొలాలను సిపిఎం నేతలు గురువారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

అప్పులు తెచ్చి ఎకరాకు రూ.30 వేల వరకూ పెట్టుబడి పెట్టామని, తుపాను కారణంగా ధాన్యం తడవడంతో మొక్కలు వచ్చాయని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి, తాండవపల్లి గ్రామాల్లోని రైతులు సిపిఎం నేతల ఎదుట వాపోయారు. సగం వరకూ పంటను కోశామని అదంతా తడిసి ముద్దయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలుతో కలిసి ఎకరాకు రూ.40 వేల వరకూ నష్టం వాటిల్లిందని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ఎదుట వాపోయారు. కాకినాడ జిల్లా కరప మండలంలో సిపిఎం కాకినాడ కన్వీనర్ ఎం.రాజశేఖర్, ఏపి కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లు రాజబాబు పర్యటించి నీట మునిగిన వరిపొలాలు, తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.

నెల్లూరు జిల్లా కోవూరులో దెబ్బతిన్న తమలపాకు తోటలు, అరటి సాగు తోటలను రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్ బాబురెడ్డి పరిశీలించారు. ఆందోళన చెందవద్దని రైతులకు ధైర్యం చెప్పారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలంలోని కండ్రుం పంచాయతీ జాకరవలస గ్రామంలో దెబ్బతిన్న వరి, రాజ్మా, వలిసెలు, చిక్కుడు తదితర పంటలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కిల్లో సురేంద్ర నేతృత్వంలో సిపిఎం నేతలు పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీ పరిధిలో ఏపి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామరావు పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అనకాపల్లి జిల్లాలో నీట మునిగిన పంట పొలాలను సిపిఎం నేతలు పరిశీలించి పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి, కాటంపూడి, జాలిపూడి గ్రామాల్లో ముంపునకు గురైన పొలాల్లో నీరు తోడుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. తమను ఆదుకోవాలంటూ నినాదాలు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలంలోని మల్లవరం, మల్లవరం లంక, లిఖితపూడి గ్రామాల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం పరిశీలించారు. వరితోపాటు ఆక్వా, కూరగాయలు, పండ్ల తోటలు, ఇతర పంటల రైతులను కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గుంటూరు జిల్లా మంగళగిరి, తాడికొండలో దెబ్బతిన్న పొలాలను సిపిఎం, రైతు సంఘాల నాయకులు పరిశీలించారు. ప్రతి బాధిత రైతుకూ నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. రైతులను ఆదుకోవాలని దుగ్గిరాలలో డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. వైఎస్ఆర్ కడప జిల్లాలోని ఒంటిమిట్టలో నేలకొరిగిన అరటి పంటను ఏపి రైతు సంఘం నాయకులు పరిశీలించారు.

కులగణన వాయిదా

- మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మిచౌంగ్ తుపాను ప్రభావం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 9 నుంచి జరగాల్సిన కులగణనను వాయిదా వేస్తున్నట్లు బిసి సంక్షేమ, సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో తుపాను వల్ల చాలా జిల్లాల్లో తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. వ్యవసాయ పంటలన్నీ దెబ్బతిన్నందున అధికారులంతా సహాయ పనుల్లో వున్నందున ఈ నెల 9 నుంచి కులగణన చేపట్టడం సాధ్యపడదన్నారు. సాధారణ పరిస్థితులు నెలకొన్నాక మరో తేదీని కులగణన కోసం ప్రకటిస్తామని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం తుపాను సహాయక చర్యల్లో వుంటే, చంద్రబాబు రాజకీయం చేయడం తగదని అన్నారు.

ఆరు అంశాలే కీలకం

- బడ్జెట్ ప్రసంగానికి ఆర్థికశాఖ కసరత్తు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఓట్ ఆన్ అక్కౌంట్ ద్వారా ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై శాసనసభలో ఆర్థిక మంత్రి ప్రసంగం కోసం వివరాలు సమర్పించాలని అన్ని శాఖలకు ఆర్థికశాఖ సర్క్యులర్ జారీచేసింది. అన్ని రంగాల వివరాలు ఇస్తూనే ప్రధానంగా ఆరు రంగాలపై ఎక్కువగా దృష్టి సారించాలని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతాపరంగా అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలపై వివరాలు అందించాలని కోరింది. ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు, వాటి వల్ల ప్రజలకు కలిగిన ప్రయోజనాలు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో కొత్తగా అమలు చేయాలనుకుంటున్న పథకాలు, కార్యక్రమాలు, 2024-25లో ప్రయోగాత్మకంగా అమలు చేయానుకుంటున్న కార్యక్రమాలు, సంస్కరణల వివరాలను అందచేయాలని కోరింది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

దాసరి ఏడుకొండలుకు డాక్టరేట్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధి హామీ పథకంపై పరిశోధన చేసిన దాసరి ఏడుకొండలుకు డాక్టరేట్ ప్రకటించారు. నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ డాక్టర్ పి కిరణ్మయి పర్యవేక్షణలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం గుంటూరు జిల్లాలో ప్రభావంపై పరిశోధన చేసిన ఏడుకొండలు పిహెచ్‌డి పూర్తి చేశారు. దీనిపై వైస్ ఛాన్సలర్ డాక్టరేట్‌ను ప్రకటిస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు.

ఎస్ఎస్ఎ జెఎసి అధ్యక్షులుగా కాంతారావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జెఎసి అధ్యక్షులుగా బి కాంతారావు ఎన్నికయ్యారు. ఈ మేరకు జెఎసి గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో అధ్యక్షులైన బాలకాశి సంఘ విచ్ఛిన్నకర, అవినీతి కార్యకలాపాలకు పాల్పడినందుకు సిఐటియు నుంచి బహిష్కరించినట్లు పేర్కొన్నారు. ఆయన స్థానంలో బి కాంతారావును అధ్యక్షులుగా ఇటీవల సమావేశంలో ఎన్నుకున్నట్లు తెలిపారు.

గన్నవరం నూతన టెర్మినల్ కేవలం 40 శాతం పూర్తి

- కేంద్ర మంత్రి వి.కె సింగ్

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

విజయవాడ ఎయిర్‌పోర్టు (గన్నవరం) నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవన నిర్మాణం పనులు కేవలం 40 శాతమే పూర్తి అయ్యాయని కేంద్ర విమానయాన శాఖ సహాయ మంత్రి వి.కె సింగ్ తెలిపారు. టిడిపి ఎంపి కేశినేని నాని అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఎయిరల్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) రూ.611.80 కోట్లతో విజయవాడ ఎయిర్‌పోర్టు నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనం, ఇతర అనుబంధ పనులను నిర్మిస్తుందని, దీని పనులు అక్టోబర్ 31 నాటికి కేవలం 40 శాతం మాత్రమే పూర్తి అయ్యాయని తెలిపారు. 2024 జూన్ నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుందని అన్నారు. ఇప్పటి వరకు రూ.611.80 కోట్లలో రూ.224.46 కోట్లు ఖర్చు అయినట్లు మంత్రి తెలిపారు. నిర్మాణం జాప్యానికి కరోనా, భారీ వర్షాలు, తుఫానులు కారణమని అన్నారు.

శ్రీసిటీకి ఎల్జీ పాలిమర్స్ తరలింపునకు అనుమతి

- ఉత్తర్వులు జారీ చేస్తామన్న హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

విశాఖలోని ఎల్జీ పాలిమర్స్ ఇండస్ట్రీని ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని శ్రీసిటీకి తరలింపునకు హైకోర్టు అనుమతినిచ్చింది. రీలొకేట్ చేసే ముందు సంబంధిత శాఖల నుంచి చట్టపరమైన అనుమతులు పొందాలని జస్టిస్ యు దుర్గాప్రసాదరావు, జస్టిస్ ఎం కిరణ్మయితో కూడిన డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. గ్యాస్ లీకేజీ కారణంగా 2020 మే 7న పలువురు మరణించిన ఘటనను హైకోర్టు సుమోటోగా విచారణ చేపట్టింది. సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని పలువురు పిల్స్ వేశారు. ఈ నేపథ్యంలో తమ సంస్థను శ్రీసిటీకి తరలింపునకు అనుమతి ఇవ్వాలంటూ ఎల్జీ పాలిమర్స్ లీగల్ విభాగం డిప్యూటీ మేనేజర్ అరుణ్‌కుమార్ అనుబంధ పిటిషన్ వేశారు. ఎన్‌జిటి, సుప్రీంకోర్టు నుంచి అడ్డంకులు కూడా లేవని, తరలింపునకు అనుమతివ్వాలని పిటిషనర్ సీనియర్ అడ్వకేట్ ఎస్ రవి చెప్పారు. షరతులకు అంగీకరిస్తే తరలింపునకు అభ్యంతరం లేదని ప్రభుత్వ ప్లీడర్ సి సుమన్ అన్నారు. రీలొకేట్‌కు అనుమతిస్తూ తాము ఉత్తర్వులను తర్వాత జారీ చేస్తామని హైకోర్టు ప్రకటించింది. విచారణను వాయిదా వేసింది.

ప్రజా ప్రతినిధులపై కేసుల సత్వర విచారణకు చర్యలు

ప్రజాశక్తి-అమరావతి

ప్రజా ప్రతినిధులపై నమోదైన కేసుల విచారణ వేగవంతం చేయాలని, విచారణను పర్యవేక్షించాలని సుప్రీంకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో హైకోర్టు ఆ అంశాలపై గురువారం విచారణ జరిపింది. సుప్రీంకోర్టు ఈ ఏడాది నవంబరు 9న పలు మార్గదర్శకాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో గురువారం జస్టిస్ యు దుర్గాప్రసాదరావు, జస్టిస్ ఎం కిరణ్మయితో కూడిన డివిజన్ బెంచ్ విచారణ జరిపింది. అడ్వకేట్ జనరల్ అందుబాటులో లేకపోవడంతో విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఇందులో ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, హైకోర్టు పిపి, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై కేసులను విచారించే విజయవాడలోని ప్రత్యేక కోర్టును ప్రతివాదులుగా పేర్కొంది.

రాష్ట్ర అభివృద్ధి కోసమే టిడిపితో కలిశాం

- పదవుల కోసం ఓట్లు అడగడం లేదు
- జనసేన అధినేత పవన్ కల్యాణ్

బహిరంగసభలో మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతోందని, మరోకసారి వైసిపి గెలిచి ప్రజల భవిష్యత్తు అంధకారం కాకూడదనే ఉద్దేశంతో, రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపితో అలయన్స్‌గా ముందుకు వెళ్తున్నామని జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ చెప్పారు. తెలుగుదేశం వెనుక నడవటం లేదని, తెలుగుదేశంతో కలిసి నడుస్తున్నామని చెప్పారు. ఉత్తరాంధ్రకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ సుందరపు వెంకట సతీష్‌కుమార్ గురువారం సాయంత్రం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... టిడిపి, జనసేన కలిసి పోటీచేస్తాయని, ముఖ్యమంత్రి ఎవరు అన్నది ప్రజలు గెలిపించే స్థానాల ఆధారంగా నిర్ణయం అవుతుందని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రంలో వలసలు ఆగి ఇక్కడే ఉపాధి కలిగేలా చర్యలు చేపట్టేందుకు కృషిచేస్తామన్నారు. తాను పదవుల కోసం ఓట్లు అడగటం లేదని, మార్పు కోసం మాత్రమే అడుగుతున్నానని తెలిపారు.

151 స్థానాలు గెలిచిన వైసిపి ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయలేదన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తును శాసించే స్థాయికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎదిగారని విమర్శించారు. గ్రామ సచివాలయల పేరుతో పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం దాటినా రాజధాని ఏదో తెలియని స్థితిలో ప్రజలు ఉన్నారన్నారు. కేంద్రం పదేపదే అమరావతి రాజధాని అని చెప్పినా, ప్రజలను మూడు రాజధానుల పేరుతో మభ్యపెడుతున్నారని విమర్శించారు. విడిపోయిన ఆంధ్రకు న్యాయం చేసేందుకే బిజెపితో కలిశానని చెప్పారు. తాము గెలిస్తే మత్స్యకారులకు ప్రతి 30 కిలోమీటర్లకు ఒక జెట్టీ ఏర్పాటుచేస్తామని, మహిళల రక్షణకు కట్టుబడి ఉంటామని, పోలీస్ వ్యవస్థను బలోపేతం చేస్తామని, సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని తెలిపారు. అంబేద్కర్ విద్యా విధానం, ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌ను అమలు చేస్తామని, పథకాలు కొనసాగిస్తామని, అవకాశముంటే మరిన్ని పథకాలు అమలు చేస్తామని చెప్పారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై మాట్లాడుతూ 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' అన్న నినాదం ఆంధ్ర రాష్ట్రాన్ని ఏకం చేసిందన్నారు. ఇదే విషయాన్ని అమిత్‌షాకు వివరించి స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపాలని కోరానని చెప్పారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా మొదట స్పందించింది తానేనని, కానీ తనకు ఇక్కడి పాలకుల నుంచి సహకారం లభించలేదని తెలిపారు. తమ పార్టీకి ఒక్క ఎంపి ఉన్నా పార్లమెంట్‌లో గళాన్ని వినిపించి స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు సాధించేందుకు పోరాటం చేసే వాడినని తెలిపారు.

న్యాయస్థానాల్ని తప్పుదోవ పట్టిస్తున్న ఎజి

- టిడిపి అధికార ప్రతినిధి మాణిక్యరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇసుక దోపిడీని సమర్థిస్తూ అడ్వకేట్ జనరల్ (ఎజి) ఎల్ శ్రీరామ్ న్యాయస్థానాల్నే తప్పుదోవ పట్టించే దుస్థితికి దిగజారారని టిడిపి అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు విమర్శించారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా ఇసుక తవ్వకాలు జరపడానికి వీల్లేదని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) ఇచ్చిన ఆదేశాలను జగన్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ కనుసన్నల్లో తవ్వకాలు, రవాణా, అమ్మకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయని అన్నారు. ఎక్కడా ఇసుక తవ్వకాలు జరగడం లేదని అడ్వకేట్ జనరల్ హైకోర్టులో పచ్చి అబద్ధాలు చెబుతూ న్యాయవాద వృత్తికే కళంకం తీసుకొచ్చారని విమర్శించారు.

16 మంది రైతులకే పంటల బీమా : పట్టాభిరామ్

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేవలం 16 మంది రైతులకే ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రూ.1.42 లక్షల ప్రీమియం సొమ్ము కట్టిందని టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. అన్నపూర్ణగా పిలవబడే రాష్ట్రంలో కేవలం 16 మంది రైతులే ఉన్నారా? అని సిఎం జగన్‌ను ప్రశ్నించారు. నాలుగున్నరేళ్లలో 60 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగి రైతులు రూ.30 వేలకోట్లు నష్టపోతే.. జగన్ వారికి చెల్లించిన పంటల బీమా సాయం సున్నా అని విమర్శించారు.

ఎపిలో 12.67 లక్షల ఇళ్లు పూర్తి కాలేదు

రాష్ట్రానికి రూ.10,659.84 కోట్లు విడుదల చేయాల్సి ఉంది : కేంద్రం

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ (పిఎంఎవై-యు) కింద 12,67,689 ఇళ్లు ఇంకా పూర్తి కాలేదని కేంద్ర హౌసింగ్, పట్టణ వ్యవహారాల సహాయ మంత్రి కౌషల్ కిశోర్ తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నను కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2015 జూన్ 25న ప్రారంభమైన పిఎంఎవై-యు కింద నవంబర్ 20 వరకు ఏపికి 21,32,432 ఇళ్లు మంజూరు కాగా, అందులో 20,07,436 ఇళ్ల నిర్మాణం ప్రారంభం అయిందని, 1,24,996 ఇళ్ల నిర్మాణం ఇంకా ప్రారంభం కాలేదని తెలిపారు. ఇళ్ల నిర్మాణం ప్రారంభమైన వాటిలో 8,64,743 ఇళ్లు పూర్తి అయ్యాయని, అందులో 7,30,435 ఇళ్లు ప్రజలకు అందాయని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం రూ.32,499.33 కోట్లు మంజూరు కాగా, అందులో రూ.21,839.49 కోట్లు విడుదల అయింది. రూ.19,767.25 కోట్లు ఖర్చు అయిందని తెలిపారు. అయితే ఇంకా ఆంధ్రప్రదేశ్‌కు రూ.10,659.84 కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది.

తెలంగాణకు పిఎంఎవై-యు కింద నవంబర్ 20 వరకు 2,50,084 ఇళ్లు మంజూరు కాగా, 2,44,219 ఇళు నిర్మాణం ప్రారంభమైందని, అందులో 2,24,339 ఇళ్లు పూర్తి అయ్యాయని తెలిపారు. 1,23,933 ఇళ్లు ప్రజలకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే ఇళ్ల నిర్మాణానికి



రూ.4,475.66 కోట్లు మంజూరు కాగా, రూ.3,314.27 కోట్లు విడుదల అయ్యాయని, అందులో రూ.3,170.89 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇంకా తెలంగాణకు రూ.1,161,39 కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది. దేశవ్యాప్తంగా 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో పిఎంఎవై-యు కింద 118.63 లక్షల ఇళ్లు మంజూరు కాగా, అందలో 78.15 లక్షల ఇళ్లు మాత్రమే పూర్తి అయ్యాయి. ఇంకా 40.48 లక్షల ఇళ్లు పూర్తి కాలేదు. అలాగే రూ.2 లక్షల కోట్లు మంజూరు కాగా, రూ.1.54లక్షల కోట్లు మాత్రమే విడుదల అయింది. అందులో రూ.1.45 లక్షల కోట్లు ఖర్చు అయింది. ఇంకా రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు రూ.46 లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది.

దీక్షలో కూర్చున్న స్టీల్‌ప్లాంట్ డబ్ల్యుఆర్ఎం విభాగాల కార్మికులు, భెల్ కార్మిక సంఘాల నాయకులు

కేంద్రం ఒంటెత్తు పోకడలు మానుకోవాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

కేంద్ర ప్రభుత్వం ఒంటెత్తు పోకడలు మానుకోవాలని, కార్మికుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన దీక్షలు గురువారం నాటికి 1029వ రోజుకు చేరాయి. దీక్షలో స్టీల్‌ప్లాంట్ డబ్ల్యుఆర్ఎం- 1, 2 విభాగాల కార్మికులు కూర్చున్నారు. భెల్ పరిశ్రమకు చెందిన ఐఎన్‌టియుసి, సిఐటియు నేతలు శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. దీక్షలనుద్దేశించి ఆదినారాయణ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చెలరేగుతున్నాయని, విశాఖ ఉక్కును కాపాడుకోవడానికి కార్మికులు ఎంతటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నారని గుర్తుంచుకోవాలని అన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో భెల్ కార్మిక నాయకులు వి.బాబూరావు, జిటిపి.ప్రకాష్, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు ఎన్.రామారావు, జె.రామకృష్ణ, కె.పరంధామయ్య, గుమ్మడి నరేంద్ర, యు.వెంకటేశ్వర్లు, డబ్ల్యుఆర్ఎం- 1, 2 విభాగాల నాయకులు కె.తిరుపతిరాజు, ఎమ్ఎస్ఆర్.ప్రసాద్, వి.మురళీ, దామా హరిబాబు, ఎస్.తులసి, కె.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాల్లో కేంద్రం ఇచ్చిందెంత?

- రాష్ట్ర సర్కారుకు కాగ్ ప్రశ్న

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాలపై కాగ్‌ఆరా తీస్తోంది. ఇప్పటికే పలు దఫాలుగా లేఖలు రాసిన కంప్ట్రోలర్ ఆడిట్ జనరల్ (కాగ్) తాజాగా మరో లేఖ రాసింది. సమాచార హక్కు చట్టంకింద కొందరు ఈ పథకాల వివరాలు కోరాలని, వారికి సమాధానం ఇవ్వాల్సిఉన్నందున సాధ్యమైనంత తరగా వివరాలు అందచేయాలని తాజా లేఖలో కాగ్ కోరింది. నవరత్నాల్లో భాగంగా అమలు చేసే వివిధ పథకాలకు రాష్ట్రం ఎంత నిధులు విడుదల చేసింది? కేంద్రం నుండి అందిన నిధులు ఎంత? తదితర వివరాలను తెలియచేయాలని తాజా లేఖలో కోరింది. ఇప్పటికే కేంద్ర నిధులను రాష్ట్ర పథకాల అమలుకు ఖర్చు చేస్తున్నారంటూ బిజెపి నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. గతంలో కూడా ఇటువంటి లేఖే రాష్ట్ర ప్రభుత్వానికి అందింది. అమలు చేస్తున్న పథకాలకు ఆడిట్ జరగడం లేదని, ఆడిట్ చేసిన వివరాలు సమర్పించాలని ఐదు నెలల క్రితం ప్రిన్సిపల్ అక్కౌంటెంట్ జనరల్ (పిఎజి) నుంచి లేఖ వచ్చింది. రాష్ట్రంలో నవరత్నాల పేరిట జగనన్న విద్యా కానుక, వైఎస్ఆర్ గోరుముద్ద, వైఎస్ఆర్ గృహవసతి, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ వంటి పథకాలపై ఆడిట్ కోసం పిఎజి లేఖ రాయడం అప్పట్లో చర్చనీయాంశమైంది. ఈ పథకాలతోపాటు కేంద్ర నిధులతో అమలు చేసే స్వచ్ఛ భారత్ మిషన్, జాతీయ గ్రామీణ లైవ్లీహుడ్ మిషన్, ప్రధాన మంత్రి పోషణ్ శక్తి నిర్మాణ్ వంటి పథకాలపైనా వివరాలు కోరడం గమనార్హం. ఈ లేఖకు ఇంకా ఆర్థికశాఖ నుంచి సమాధానం వెళ్లకముందే మరోసారి కాగ్ నుంచి లేఖ వచ్చింది. వినియోగ ధ్రువీకరణ పత్రాలు రావడం లేదంటూ రాష్ట్రానికి రావాల్సిన నిధుల్లో కోతలు పెడుతున్న కేంద్రం.. రాష్ట్ర పథకాల అమలుపై ఆరా పేరుతో ఒత్తిడి తీసుకువస్తోందని రాష్ట్ర అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఐఎఎస్‌లకు జైలుశిక్ష అమలు తాత్కాలికంగా నిలిపివేత

ప్రజాశక్తి-అమరావతి

కోర్టు ధిక్కార కేసులో ఇద్దరు ఉన్నతాధికారులకు నెలరోజుల జైలుశిక్ష, వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ గతంలో ఇచ్చిన తీర్పు అమలును హైకోర్టు డివిజన్ బెంచ్ మూడు వారాలపాటు నిలిపివేసింది. ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె శ్యామలరావు, కళాశాల విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్‌కు గతంలో సింగిల్ జడ్జి జైలుశిక్ష, జరిమానాను విధించారు. దీనిని వారిద్దరూ అప్పీల్ చేసిన వ్యాజ్యాలపై మరో డివిజన్ బెంచ్ విచారణ పూర్తి చేసి తీర్పును రిజర్వు చేసింది. ఈ నేపథ్యంలో 3 వారాలపాటు ఆ తీర్పు అమలును నిలిపేస్తూ జస్టిస్ యు దుర్గాప్రసాదరావు, జస్టిస్ ఎం కిరణ్మయితో కూడిన డివిజన్ బెంచ్ గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అన్‌ఎయిడెడ్ లెక్చరర్, ఎయిడెడ్ పోస్టులు భర్తీ చేయాలని గతేడాది జులై 26న హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీనిని అమలు చేయలేదంటూ తెనాలికి చెందిన కెపి సైనీ ఇతరులు వేసిన కోర్టు ధిక్కరణ కేసులో అప్పీల్‌పై విచారణను వాయిదా వేసింది.

రాజధాని రైతుల కౌలు పిటిషన్లపై తీర్పు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

అమరావతిలో రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు వార్షిక కౌలు చెల్లించేలా సిఆర్‌డిఎ, ప్రభుత్వాలకు ఉత్తర్వులు ఇవ్వాలంటూ రాజధాని రైతు సొసైటీలు వేసిన పిటిషన్‌కు విచారణ అర్హత ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. కౌలు చెల్లించలేదని, 24 శాతం వడ్డీతో చెల్లించాలని అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య జాయింట్ సెక్రటరీ కె రాజశేఖర్‌రెడ్డి, రాజధాని రైతు పరిరక్షణ సమితి జాయింట్ సెక్రటరీ ధనేకుల రామారావు వేసిన వ్యాజ్యాలను గురువారం విచారించింది. సొసైటీల్లో సభ్యుల వివరాలను అందజేయాలని పిటిషనర్లను హైకోర్టు ఆదేశించింది. రైతులు సొసైటీల పేరిట వ్యాజ్యాలను దాఖలు చేయడం పట్ల సిఆర్‌డిఎ గతంలో అభ్యంతరం చెప్పింది. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వులో పెడుతున్నట్లు హైకోర్టు ప్రకటించింది.

పాత పద్ధతుల్లో ఉద్యోగోన్నతుల పట్ల ఎన్ఎంయు హర్షం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి ఉద్యోగులకు ఉద్యోగోన్నతుల అంశంలో పాత పద్ధతిలోనే విద్యార్హతలకు మినహాయింపులు ఇచ్చి ప్రమోషన్లు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం పట్ల ఎపిపిటిడి ఎన్ఎంయు హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఎన్ఎంయు రాష్ట్ర అధ్యక్షులు పివి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఉత్తర్వులతో గ్రేడ్-1 ప్రమోషన్లతోపాటు 1,036 మందికి ఉద్యోగోన్నతుల్లో అర్హత కల్పించాలని కోరారు.

డ్రైనేజీ నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం, సిఎం ప్రకటనలు తప్ప ఆచరణలో ఎక్కడా న్యాయం జరగడం లేదని, ఇప్పటికీ ఎన్యూమరేషన్ చేయలేదని అన్నారు. రైతుకు తక్షణసాయంగా ఎకరాకు రూ.25 వేలు ఇవ్వాలని, ఇ క్రాప్‌తో నిమిత్తం లేకుండా కౌలు రైతులందరికీ పరిహారం అందించాలని, వ్యాపార పంటలకు ఎకరాకు రూ.50 వేలు చొప్పున ఇవ్వాలని కోరారు. తక్షణం డ్రైనేజీ వ్యవస్థను యుద్ధప్రాతిపదికన బాగుచేయించాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని నాణ్యతతో నిమిత్తం లేకుండా గిట్టుబాటు ధరమీద బస్తాకు రూ.200 బోనస్ కలిపి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తదుపరి పంట వేసుకోవడానికి ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత విత్తనాలు ఇవ్వాలని కోరారు. పేదవారికి కార్డుపై 20 కిలోల బియ్యంతోపాటు పప్పు, చింతపండు, నూనె, చక్కెర ఉచితంగా ఇవ్వాలని కోరారు. జగనన్న కాలనీల్లో ప్రభుత్వమే బాధ్యత తీసుకుని ఖర్చు భరించి నిర్మించి ఇవ్వాలని కోరారు. పంట రుణాలు రద్దు చేయాలని, ఉచిత పంట బీమా పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ఉమామహేశ్వరరావు, కె.ధనలక్ష్మి మాట్లాడారు.

'ఉపాధి' కార్మికులకూ ముఖ హాజరు

- అమలుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు
- సాంకేతిక సమస్యలు ఎదురైతే హాజరు గల్లంతే
- ఆందోళనల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జాతీయ ఉపాధి హామీ పథకంలో కార్మికులకు ఆధార్ ఆధారిత ముఖ హాజరు నమోదు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే క్షేత్రస్థాయి సిబ్బంది అయిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ఈ మేరకు మౌఖిక ఆదేశాలు జారీ అయ్యాయి. ఇప్పటి వరకూ ప్రభుత్వ ఉద్యోగులకు అమలైన ఈ విధానం ఉపాధి కార్మికులకు అమలు చేయడంపై ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్మికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఫీల్డ్ అసిస్టెంట్ల వద్ద ఉండే మొబైల్ ఫోన్‌లోని యాప్ ద్వారా కార్మికుల హాజరును ఈ విధానంలోనే నమోదు చేస్తారు.

తూర్పుగోదావరి జిల్లాలో 300 పంచాయతీలున్నాయి. జిల్లా వ్యాప్తంగా 2.96 లక్షల జాబ్ కార్డులున్నాయి. 5.26 లక్షల మంది కూలీలుఉన్నారు. 1.31లక్షల జాబ్ కార్డులకు సంబంధించి 1.95 లక్షల మంది పనులకు హాజరవుతున్నారు. 2023-2024కు సంబంధించి 53.29లక్షల పనిదినాలు లక్ష్యంగా తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం రానున్న రోజుల్లో ఆధార్ ఆధారిత ముఖ గుర్తింపు హాజరు నమోదుకే ప్రాధాన్యం ఇస్తారని స్పష్టమవుతోంది. పెద్ద పంచాయతీలలో సుమారు 400 నుంచి 500 మంది కూలీలు పనిచేస్తుంటారు. వీరందరికీ ఫేస్‌యాప్‌లో హాజరు వేయడం సాధ్యమేనా అనే సందేహమూ ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటాడుతోంది. ఇప్పటి వరకూ పని కోరిన కార్మికులకు ఒక్క రోజు ముందు వారికి ఎక్కడ, ఎన్ని రోజులు పని కేటాయించారన్న వివరాలను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ రూపొందించిన ఎన్ఎంఎంఎస్ యాప్‌లో నమోదు చేయాలి. ఆ పని జరిగినన్ని రోజులూ ముందుగా నమోదు చేసిన కార్మికుల్లో రోజూ ఎవరెవరు పనికి వచ్చారో పని జరిగే ప్రదేశంలోనే యాప్‌లో హాజరైనట్లు టిక్ చేయాలి. కార్మికులు పనిచేస్తున్నప్పుడు ఒక ఫొటో తీసి దానిని కూడా ఆ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఇప్పుడు వచ్చే కొత్త విధానంలో కార్మికుల హాజరు ఫీల్డ్ అసిస్టెంట్ మొబైల్ యాప్‌లో టిక్ రూపంలో నమోదు చేసే బదులు, ఆ కార్మికుని ముఖాన్ని ఫొటో తీస్తారు. ఆ వ్యక్తికి సంబంధించిన ఆధార్‌లో నమోదైన ఫొటోతో ఈ ఫొటో సరిపోతేనే హాజరు పడేలా మొబైల్ యాప్‌లో సాఫ్ట్‌వేర్‌ను ఆధునికీకరించనున్నారు. కొత్త విధానంలో పని ప్రాంతంలోనే ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయా కార్మికుల ఆధార్ ఆధారిత ముఖ గుర్తింపు హాజరును యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. నూతన విధానం అమలైతే ఇబ్బందులు తప్పవని స్పష్టమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో, ఏజెన్సీ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు ఇప్పటికే వెంటాడుతూనే ఉన్నాయి. ముఖహాజరు వేయాలంటే సిగ్నల్స్ ఉన్న ప్రాంతానికి వచ్చి వేయాల్సి ఉంటుంది. కార్మికులను వెంటబెట్టుకుని మైదాన ప్రాంతాలకు వెళ్లి అక్కడ హాజరు తీసుకుని తిరిగి పనిప్రదేశానికి తీసుకెళ్లడం కష్టసాధ్యమని ఫీల్డ్ అసిస్టెంట్లు చెబుతున్నారు. అంతేకాకుండా అందరి ముఖ హాజరు వేయడానికి పూటకుపైగా పట్టే అవకాశం ఉండటంతో అటు కార్మికుల్లోనూ, ఇటు ఫీల్డ్ అసిస్టెంట్లలోనూ వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

పనులు చేస్తున్న ఉపాధి కార్మికులు(ఫైల్)

ఎలాంటి ఆదేశాలు రాలేదు

ఉపాధి కార్మికులకు ఫేష్ యాప్ విషయమై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు, ఉత్తర్వులు రాలేదు. ఆదేశాలు వస్తే నిబంధనల ప్రకారం అమలు చేయాల్సి ఉంటుంది.

- జగదాంబ, డ్వామా పిడి, తూర్పుగోదావరి జిల్లా

రేవంత్‌కు జగన్, చంద్రబాబు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు వేర్వేరుగా గురువారం శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వానికి అభినందనలు అని సిఎం జగన్ సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్)లో పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సోదరభావం, సహకారం పరిఢవిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి అభినందనలు అని చంద్రబాబు ఎక్స్‌లో పేర్కొన్నారు. పదవీకాలంలో ముఖ్యమంత్రిగా ప్రజాసేవలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కూడా మరో ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్‌తో తనకు వ్యక్తిగతంగా స్నేహం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కూడా మరో ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

- అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ నాగిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మిచౌంగ్ తుపానుతో నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని ఎపి అగ్రికల్చర్ మిషన్ ఛైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులకు జరిగిన నష్టాలపై ప్రభుత్వం ఇప్పటికే సర్వేలకు ఆదేశించిందన్నారు. ప్రతి రైతునూ ఆదుకుంటామన్నారు. అధికారంలో వున్నప్పుడు గ్రామాలను, వ్యవసాయాన్ని ఏ మాత్రం పట్టించుకోని చంద్రబాబు.. ఇప్పుడు ప్రభుత్వం స్పందించడం లేదని మాట్లాడటం తగదని అన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

- ఎకరాకు రూ.25 వేలు పరిహారమివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

మిచౌంగ్ తుపాను బారిన పడ్డ రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తుపాను వల్ల రైతులతోపాటు వ్యవసాయ, అసంఘటితరంగ కార్మికులు, ఫుట్‌పాత్ వ్యాపారులు, మత్స్యకారులు ఉపాధి కోల్పోయారని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ, ఉద్యాన పంటలను రైతులు కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. విజయనగరం జిల్లా కెఎల్‌పురంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణతో కలిసి ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడారు. తుపాను వల్ల రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 67 మండలాల్లో తీవ్రమైన నష్టం వాటిల్లిందన్నారు. దాదాపు రూ.7 వేల కోట్ల మేర నష్టం వాటిల్లినట్టు అంచనాలు వెలువడుతున్నాయని వివరించారు. పంట చేతికందుతున్న సమయంలో వచ్చిన తుపాను అన్నదాత బతకు ఛిద్రం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నూర్పులు చేసి సిద్ధం చేసిన వాటికి సంచులు, ట్రాన్స్‌పోర్టు సదుపాయం లేకపోవడం వల్ల ధాన్యం తడిసిపోయిందన్నారు. ఈ నేపథ్యంలో రైతులందరికీ ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వడంతోపాటు గిట్టుబాటు ధరపై అదనంగా రూ.200 బోనస్ రూపంలో ప్రభుత్వం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కౌలుదారులను ప్రత్యేకంగా ఆదుకోవాలని కోరారు. ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటితరంగ కార్మికులు, ఫుట్‌పాత్ వ్యాపారులకు 25 కిలోల బియ్యంతోపాటు నెల రోజులకు సరిపడా పప్పు, ఉప్పు, ఇతర నిత్యావసర సరుకులు అందజేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రైతులకు న్యాయం జరిగే అవకాశం ఉండదన్నారు. నిబంధనల పేరుతో కొందరికే పరిహారం చెల్లించే ఆలోచనను విరమించుకొని నష్టపోయిన రైతులందరినీ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని తమ్మినేని మాట్లాడుతూ విజయనగరం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని కోరారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దాదాపు 17 మండలాల్లో తీవ్రమైన నష్టం జరిగినట్టు తెలిపారు. కష్టపడి పండించిన ధాన్యం కళ్లముందే వర్షపునీటిలో మునిగి తేలుతుంటే రైతులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. వారిని ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు ప్రభుత్వం అండగా నిలబడాల్సిన అవసరముందని పేర్కొన్నారు.

బాల్యం నుంచే గణితంపై పట్టు

- సమగ్ర శిక్ష డైరెక్టర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బాల్యం దశ నుంచే గణితంపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సమగ్ర శిక్ష డైరెక్టర్ బి శ్రీనివాసరావు అన్నారు. ఫౌండేషన్ స్కూల్ ఉపాధ్యాయులకు 'ఆటలతో గణిత బోధన' అనే అంశంపై వర్క్‌షాపు ముగింపు సభ గురువారం జరిగింది. అబ్దుల్ లతీఫ్ జమీల్ పోవర్టీ యాక్షన్ ల్యాబ్(జె-పాల్) ఆధ్వర్యంలో ఎస్‌సిఇఆర్‌టి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. విద్యార్థుల్లో గణితం అంటే భయం పారద్రోలేలా సరదా ఆటలతో నేర్పించాలని, అందుకోసం ఆసక్తికరమైన ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. విద్యాసాధనలో పేదరికం అడ్డు కాదని, విద్యతోనే దీని నిర్మూలన సాధ్యమవుతుందని అన్నారు. ప్రతిఒక్కరూ నాణ్యమైన విద్యను అందిపుచ్చుకునేలా ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షించారు.

పేదరికాన్ని జయించేలా విద్యావిధానాలు కొనసాగించాలని తెలిపారు. గణితంలో మెలకువలు నేర్చుకుని పిల్లలకు అర్థవంతమైన, ఆహ్లాదకరమైన అభ్యాసాలను నేర్చుకునేలా ప్రేరేపించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శామో జాయింట్ డైరెక్టర్ బి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు వద్ద సిహెచ్ బాబూరావు, పాశం రామారావు, ఇతర నాయకులు

సిపిఎం, సిఐటియు నాయకులపై అక్రమ కేసు కొట్టివేత

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

భవన నిర్మాణ కార్మికుల పక్షాన పోరాడిన క్రమంలో సిపిఎం, సిఐటియు నాయకులపై పోలీసులు మోపిన కేసును కోర్టు కొట్టివేసింది. 2016లో టిడిపి అధికారంలో ఉండగా వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నిర్మాణం సందర్భంగా నిర్మాణ కార్మికులకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం, సిఐటియు నాయకులు ఆందోళన చేశారు. ఈ క్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి, సిఐటియు గుంటూరు జిల్లా అధ్యక్షులు డి లక్ష్మీనారాయణ, నాయకులు జె నవీన్‌ప్రకాష్, డి లెనిన్, సిహెచ్ శ్రీనివాస్‌లపై తుళ్లూరు పోలీసులు ఐపిసి 143, 147, 188, 341, 506, 149 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అప్పటి నుండి మంగళగిరి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో వాయిదాలు నడుస్తున్నాయి. అయితే ఈ కేసును ప్రాసిక్యూషన్ వారు రుజువు చేయకపోవడంతో జడ్జి వి ప్రత్యూష కొట్టివేశారు. సిపిఎం, సిఐటియు నాయకుల తరుపున ప్రముఖ న్యాయవాది కోకా వెంకటప్రసాద్ వాదించారు.

రిలే దీక్షల్లో మాట్లాడుతున్న బాలరంగయ్య

ఆక్రమిత అటవీ భూములను పేదలకివ్వండి : సిపిఎం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం ముకుందాపురం, పెనకచర్ల డ్యాం గ్రామాల పరిధిలోని అటవీ శాఖ భూములను కొందరు ఆక్రమించారని, వారి నుంచి స్వాధీనం చేసుకుని పేదలకు ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సిపిఎం ఆధ్వర్యంలో పేద రైతులతో కలిసి అనంతపురం అటవీశాఖ కార్యాలయం ఎదుట రిలేదీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య, జిల్లా కమిటీ నాయకులు తరిమెల నాగరాజు, ఎం.కృష్ణమూర్తి మాట్లాడారు. గార్లదిన్నె మండలంలో అటవీ శాఖకు సంబంధించిన 800 ఎకరాల భూస్వాములను కొందరు భూస్వాములు ఆక్రమించారని, తక్షణమే ఆ భూములను స్వాధీనం చేసుకుని గార్లదిన్నె, పెనకచర్ల డ్యాం, ముకుందాపురం, ఇల్లూరు గ్రామంలోని దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల పేద రైతులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి రాజేశ్వరి, పండ్లతోటల రైతుసంఘం జిల్లా కార్యదర్శి శివారెడ్డి, సిపిఎం గార్లదిన్నె మండల కార్యదర్శి సి.చెన్నారెడ్డి, మండల సహాయ కార్యదర్శులు ఎం.నల్లప్ప, ఎం.డిరాముడు, దళిత, గిరిజన, బిసి రైతులు, కూలీలు పాల్గొన్నారు.

జాతీయ విపత్తుగా ప్రకటించండి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి - ఏలూరు, ఉండి

మిచౌంగ్ తుపాను బీభత్సాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.40 వేలు పరిహారమిచ్చి ఆదుకోవాలని, ఈ-క్రాప్‌తో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ సాయం అందించాలని, రైతుల పంట రుణాలు రద్దు చేయాలని, మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏలూరు జిల్లా ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలాల్లో ఆయన గురువారం పర్యటించారు. తడిసిన ధాన్యం రాశులను, మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కరువు పరిస్థితులు, తుపాను పంట నష్టాలు తదితర అంశాలపై ఈ నెల 9న విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు. అనంతరం ఉండిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం తెలంగాణ నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు సహకరించాలని కోరారు. ఆయన వెంట సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జాతీయ కార్యదర్శివర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్, గుజ్జుల ఈశ్వరయ్య, తదితరులు ఉన్నారు.

ఏలూరులో తడిసిన వరి పనలను పరిశీలిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రకాశం బ్యారేజీకి కొనసాగుతున్న వరద

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రకాశం బ్యారేజీకి వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువ నుంచి గురువారం ఉదయం వరకు 30 వేల క్యూసెక్కులు రాగా రాత్రి ఏడు గంటలకు తొమ్మిది వేల క్యూసెక్కులకు ప్రవాహం తగ్గిపోయింది. ప్రస్తుతం బ్యారేజీలో పూర్తిస్థాయి నీటినిల్వ 3.07 టిఎంసిలు ఉన్నాయి. తొమ్మిది వేల క్యూసెక్కులను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. పులిచింతల, నాగార్జున సాగర్‌కు కూడా వరద ప్రవాహం కొనసాగుతోంది. పులిచింతలకు ఎనిమిది వేల క్యూసెక్కుల చొప్పున వస్తోంది. సాగర్ జలాశయానికి 4868 క్యూసెక్కులు వస్తున్నాయి.

లువ్వ గెడ్డలో గల్లంతైన వారిలో ఇద్దరు మృతి

- మరొకరి కోసం గాలింపు

ప్రజాశక్తి -అనంతగిరి, మంగళం

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలోని భీంపోలు పంచాయతీ లువ్వగెడ్డలో గల్లంతైన ముగ్గురిలో ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. పోలీసుల వివరాల మేరకు..భీంపోలు పంచాయతీ సీతపాడు గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త గెమ్మెల లక్ష్మి (52), మిరియాల కుమార్ (25), గెమ్మెల కమల (40) బుధవారం కాశీపట్నం సంతకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో ఉన్న లువ్వ గెడ్డను దాటే క్రమంలో ప్రవాహ ఉధృతికి కొట్టుకుపోయారు. కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టినప్పటికీ అప్పటికే చీకటి పడటంతో వెనుదిరిగారు. గురువారం ఉదయం మళ్లీ గాలింపు చేపట్టారు. ఒకచోట గెమ్మెల లక్ష్మి మృతదేహం, కాశీపట్నం వంతెన సమీపంలో మిరియాల కుమార్ మృతదేహాలను గుర్తించారు. గెమ్మెల కమల ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. రెండు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎస్.కోట ప్రభుత్వ ఆస్పత్రికి పోలీసులు తరలించారు.

గెమ్మెల లక్ష్మి

మిరియాల కుమార్

తిరుపతిలో మరొకరి మృతదేహం లభ్యం

తిరుపతి జిల్లా మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతి కేబిఆర్ నగర్ వద్ద మంగళవారం వాగులో కొట్టుకుపోయిన నిఖిల్ వర్మ (11) మృతదేహం గురువారం లభ్యమయ్యింది. కెబిఆర్ నగర్ పెద్ద కాలువలో చిక్కుకున్న బాలుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై తిరుచానూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి శవ పంచనామా నిమిత్తం రూయా ఆస్పత్రికి తరలించామని సిఐ శివప్రసాద్ తెలిపారు. మృతుని కుటుంబానికి రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియాతో పాటు రెండు సెంట్ల భూమిని కేటాయించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.

చెట్టును ఢీకొని బోల్తా పడిన బస్సు

ప్రైవేటు బస్సు బోల్తా

- ఇద్దరు మృతి - పదిమందికి గాయాలు

ప్రజాశక్తి-చిలమత్తూరు(బాగేపల్లి)

కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి తాలుకాలోని పాతపల్లి గ్రామం బైరేగొల్లహల్లి సమీపంలో మలుపు వద్ద ఓ ప్రయివేటు బస్సు అదుపుతప్పి గురువారం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. పది మంది తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన మేరకు..కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి తాలూకా చేళూరు నుంచి చాక్వేల్, నారేముద్దేపల్లి, పాతపాళ్యం మీదుగా బాగేపల్లికి ప్రయాణికులతో ఓ ప్రయివేటు బస్సు ప్రతిరోజూ తిరుగుతుంది. చేళూరు నుంచి 45 మంది ప్రయాణికులతో వెళ్తుండగా పాతపాళ్యం సమీపం బైరేగొల్లహల్లి మలుపు వద్దకు రాగానే బస్సు అదుపుతప్పి రోడ్డుకు పక్కన ఉన్న చెట్టును ఢీకొంది. బస్సు బోల్తాపడి పొలాల్లో పడిపోయింది. నారేముద్దపల్లి గ్రామానికి చెందిన అహ్మద్ బాషా(25), రేచనాయకనహల్లి గ్రామానికి చెందిన తలారి వెంకటరాయప్ప(65) అక్కడికక్కడే మరణించారు. మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. మరో 13 మందికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం చిక్కబల్లాపుర్, బెంగుళూరు ఆస్పత్రులకు తరలించారు.

ఇక చిన్న రుణాలు పుట్టవు..!

- రూ.50వేల లోపు వ్యక్తిగత రుణాలకు దూరం
- ఫిన్‌టెక్ సంస్థలకు బ్యాంక్‌ల సూచన
- ఇప్పటికే పేటియం నిర్ణయం

న్యూఢిల్లీ : ఫిన్‌టెక్ డిజిటల్ వేదికలపై పొందుతున్న చిన్న రుణాల జారీ ఇకపై కఠినతరం కానుంది. ముఖ్యంగా రూ.50,000 లోపు వ్యక్తిగత రుణాల జారీని పరిమితం చేయాలని బ్యాంక్‌లు, బ్యాంకింగేతర విత్త సంస్థలు (ఎన్‌బిఎఫ్‌సి)లు తమ ఫిన్‌టెక్ భాగస్వామ్య సంస్థలను ఆదేశించినట్లు రిపోర్టులు వస్తోన్నాయి. ఇటీవల వ్యక్తిగత రుణాల జారీ విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలను కఠినతరం చేసిన విషయం తెలిసిందే. హామీలేని వ్యక్తిగత రుణాలకు రిస్క్ వెయిట్‌ను 25 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. ఈ నేపథ్యంలోనే బ్యాంక్‌లు తమ ఫిన్‌టెక్ భాగస్వాములను అప్రమత్తం చేశాయి. వ్యక్తిగత రుణాల జారీ పెంచాల్సి వస్తే.. బ్యాంకులు మరింత మూలధనాన్ని కేటాయించాలని ఆర్‌బిఐ సూచించింది. ఎన్‌బిఎఫ్‌సిల ద్వారా అధిక రుణాలు జారీ చేయడం ద్వారా ప్రమాదాలకు దారి తీయవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. ఆర్‌బిఐ స్పష్టమైన సంకేతాలతో తాము వ్యక్తిగత రుణాల జారీని తగ్గించుకోవాలని తమ ఫిన్‌టెక్ సంస్థలకు సూచనలు చేశామని ప్రయివేటు రంగంలోని ఓ టాప్ బ్యాంకర్ పేర్కొన్నారు. రూ.50,000 కంటే తక్కువ రుణ విభాగంలో ఉండకూడదని తమ ఫిన్‌టెక్ భాగస్వాములకు సూచించామన్నారు. ప్రస్తుత సమయంలో ఫిన్‌టెక్ భాగస్వాములకు నిధులను పూర్తిగా తగ్గించాలని అనుకోనప్పటికీ, చిన్న టిక్కెట్ల వ్యక్తిగత రుణాలపై పెద్దగా వెళ్లడం పట్ల తాము అసౌకర్యాన్ని వ్యక్తం చేశామని మరో బ్యాంకర్ పేర్కొన్నారు. చిన్న రుణాల జారీ పట్ల అప్రమత్తంగా ఉండాలని తమ ఫిన్‌టెక్ భాగస్వాములకూ సూచించామని ఓ ప్రభుత్వ రంగ బ్యాంకర్ వెల్లడించారు. కొంతకాలం ఆ విభాగానికి దూరంగా ఉండటం మంచిదని భావించామన్నారు.

పేటియం షేర్లపై ఒత్తిడి..

రూ.50,000 లోపు ఉండే వ్యక్తిగత రుణాల జారీని తగ్గించుకుంటామని పేటియం ప్రకటించింది. ఇకపై కేవలం పెద్ద రుణాలపైనే దృష్టి సారిస్తామని ఆ సంస్థ బుధవారం తెలిపింది. అదే విధంగా ఇప్పుడు కొనండి-తర్వాత చెల్లించండి వ్యాపారాన్ని పునర్వ్యవస్థీకరిస్తామని వెల్లడించింది. ఈ పరిణామం గురువారం పేటియం షేర్లను భారీగా నష్టపోయేలా చేసిందిజ ఇంట్రాడేలో 20 శాతం నష్టపోయి బిఎస్‌ఇలో రూ.650 కనిష్ఠ స్థాయికి దిగజారిన సూచీ.. తుదకు 18.69 శాతం నష్టంతో రూ.661.30 వద్ద ముగిసింది. పేటియం లిస్టింగ్ తర్వాత ఒకే పూటలో ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. వ్యక్తిగత రుణాల జారీని కఠినతరం చేస్తూ ఇటీవల ఆర్‌బిఐ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో పేటియం తన విధానాన్ని మార్చుకున్నట్లు స్పష్టమవుతోంది.

నేడు ఆర్‌బిఐ సమీక్షా ద్రవ్య నిర్ణయాల వెల్లడి

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్షా నిర్ణయాలను శుక్రవారం వెల్లడించనుంది. గవర్నర్ శక్తికాంత దాస్ అధ్యక్షతన బుధవారం ప్రారంభమైన ఈ భేటీ నేటితో ముగియనుంది. కాగా.. గత ఫిబ్రవరిలో చివరి సారిగా వడ్డీ రేట్లను పెంచింది. అప్పటి నుంచి కీలక వడ్డీ రేట్లను కదిలించలేదు. తాజా భేటీలోనూ యథాతథంగా ఉంచే అవకాశాలు ఉన్నాయని ప్రముఖ గ్లోబల్ బ్రోకరేజీ సంస్థ డచెస్ బ్యాంక్ పేర్కొంది. గత ఫిబ్రవరిలో చివరి సారిగా ఆర్‌బిఐ వడ్డీరేట్లు పెంచడంతో రెపోరేట్ ఆల్ టైం గరిష్ట స్థాయి 6.5 శాతానికి చేరుకుంది. 2025 నాటికి రెపోరేట్ 5.50 శాతానికి దిగి వస్తుందని భావిస్తున్నామని డచెస్ బ్యాంక్ అంచనా వేసింది.

హ్యుందాయ్ కార్లు ప్రియం

న్యూఢిల్లీ : ప్రముఖ కార్ల తయారీదారు హ్యుందాయ్ మోటార్ ఇండియా తన వాహన ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. ముడి సరుకుల ధరలు పెరగడం, ఫారెక్స్ కరెన్సీలో మార్పుల నేపథ్యంలో 2024 జనవరి 1తేది నుంచి కొత్త రేట్లు అమల్లోకి రానున్నాయని పేర్కొంది. అయితే ఎంత మొత్తంలో పెంచేది ఆ సంస్థ వెల్లడించలేదు.

ఫోన్‌పే షేర్. మార్కెట్ వేదికలో డిస్కవర్ విభాగం

న్యూఢిల్లీ : ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక ఫోన్‌పేకు చెందిన షేర్.మార్కెట్ వేదికలో కొత్తగా 'డిస్కవర్' విభాగాన్ని ప్రారంభించినట్లు ఆ సంస్థ వెల్లడించింది. దీని అత్యాధునిక ఇంటెలిజెన్స్ లేయర్ ద్వారా ఇన్వెస్టర్లకు మెరుగైన పెట్టుబడి అనుభవాన్ని సులభతరం చేస్తుందని పేర్కొంది. ఈ జోడింపు ద్వారా పరిశోధన ఆధారిత ఉత్పత్తులు, అనుభవాలను తీసుకురావడంతో పాటుగా డిస్కౌంట్ బ్రోకింగ్‌ను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. ఇది తమ పెట్టుబడిదారుల విభిన్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిందని షేర్.మార్కెట్ సిఇఒ ఉజ్జల్ జైన్ తెలిపారు.

బెంగళూరులో వాటర్స్ కార్పొరేషన్ కొత్త సెంటర్ ఏర్పాటు



బెంగళూరు : సాఫ్ట్‌వేర్, అనలిటికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్లోబల్ కంపెనీ వాటర్స్ కార్పొరేషన్ బెంగళూరులో కొత్త కేంద్రాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇక్కడ దాదాపు రూ.130 కోట్లు (16 మిలియన్ డాలర్ల) పెట్టుబడితో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జిసిసి)ని ఏర్పాటు చేశామని ఆ సంస్థ ప్రెసిడెంట్, సిఇఒ ఉదిత్ బత్ర వెల్లడించారు. వినూత్న కల్పనలు, గ్లోబల్ కస్టమర్ సక్సెస్‌లో భారత్ వేగంగా పెరుగుతుందన్నారు. కొత్త సెంటర్ ద్వారా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, డిజిటైజేషన్, ఆపరేషనల్ ఎక్సలన్సీ, ఉత్పత్తి, టెక్నాలజీలో రాణించడానికి నూతన పెట్టుబడులు దోహదం చేయనున్నాయన్నారు. కొత్త సెంటర్ ద్వారా కొత్తగా 300 ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు.

తుపాన్ ప్రాంతాల్లో టికెఎం ప్రత్యేక సర్వీసులు

న్యూఢిల్లీ: తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో తమ వినియోగదారులకు ప్రత్యేక కస్టమర్ సేవల మద్దతును అందిస్తున్నట్లు టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) తెలిపింది. ఆంధ్రప్రదేశ్, చెన్నయ్‌లోని ప్రభావితమైన వినియోగదారుల కోసం ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించినట్లు పేర్కొంది. అవసరమైన కస్టమర్‌లకు తక్షణ సహాయం అందించడానికి హెల్ప్‌లైన్ డెస్క్‌ను ఏర్పాటు చేయడంతో పాటుగా ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

వాహనాల వారంటీ గడువు పెంపు : టాటా మోటార్స్

మిచౌంగ్ తుఫాన్‌తో ప్రభావితమైన ప్రాంతాల్లోని తమ వినియోగదారుల వాహనాలకు మద్దతును అందించనున్నట్లు టాటా మోటార్స్ తెలిపింది. తమ వాహనాలపై డిసెంబర్ 1 నుంచి 15వ తేదిలోపు ముగియనున్న వారంటీని ఈ నెల 31 వరకు పొడగిస్తున్నట్లు పేర్కొంది. అదే విధంగా అన్ని సమయాల్లో రోడ్‌సైట్ ఎమర్జెన్సీ సర్వీసులను అందించడానికి హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించింది.

సంపాదకీయం

తెలంగాణ రెండవ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి గురువారంనాడు ప్రమాణ స్వీకారం చేయడంతో ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రెండు ప్రభుత్వాలు 'చే'జారిపోగా కొత్తగా దక్కిన ఈ సర్కారును సమర్ధవంతంగా నిర్వహిస్తారని జనం భావించడం సహజం. 'మేం పాలకులం కాదు, మీ సేవకులం' అని ముఖ్యమంత్రి ప్రకటించడం అభినందనీయం. దాన్ని యావత్ మంత్రివర్గం, అధికార పక్షం మనసా వాచా కర్మణా ఆచరించాలి. బిఆర్ఎస్‌గా రూపాంతరం చెందిన టిఆర్ఎస్ ఓటమికి దారి తీసిన గత సర్కారు వైఫల్యాలను అవగాహన చేసుకొని కొత్త ప్రభుత్వం అలాంటి తప్పులు చేయకుండా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ప్రయత్నించాలి. అన్నదాతలు, నిరుద్యోగ యువత, మహిళలు, ఉద్యోగ, ఉపాధ్యాయులు వంటి వివిధ వర్గాలు, తరగతుల ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వెంటనే పూనుకోవాలి. ప్రజల ప్రజాస్వామిక హక్కులను పున:ప్రతిష్టించడం ఎంతో అవసరం. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీల అమలుకు సిఎం తొలి సంతకం చేయడం హర్షణీయం. అయితే, వాటి అమలు అలవికాని ఆర్థిక భారం అవుతుందన్న ప్రత్యర్థుల శషభిషలను పటాపంచలు చేస్తూ ప్రజలకు సంక్షేమాన్ని అందజేయడం తమ విద్యుక్త ధర్మంగా భావించి సంపూర్ణంగా నెరవేర్చాలి. ఎప్పుడో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగ మహిళకు ప్రమాణ స్వీకారోత్సవ వేదికపైనే ఉద్యోగ నియామక పత్రాన్ని సిఎం స్వయంగా అందజేయడం ముదావహం.

సౌభ్రాతృత్వం

తొమ్మిదేళ్లపాటు అధికారాన్ని వెలగబెట్టిన పార్టీ ఈ ఎన్నికల్లో ఓడిపోయింది కానీ మతతత్వ బిజెపి ఎక్కువ ఓట్లు, సీట్లు పొందడం ప్రమాద సంకేతం. దేశంలో బిజెపి తన ప్రధాన ప్రత్యర్థి అని చెబుతున్న కాంగ్రెస్ దాని విధానాలను నఖశిఖ పర్యంతం ఎదుర్కోవడం మాని, తాను మృదు హిందుత్వను అనుసరించడం ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి ఒక ముఖ్య కారణమని విశ్లేషణలు వచ్చాయి. సెక్యులర్ పార్టీలను కలుపుకొని వెళ్లడంలోనూ హస్తం పార్టీ విఫలం కావడం పరాజయానికి మరో ప్రధాన హేతువుగా పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం ఆత్మపరిశీలన చేసుకొని త్వరగా దిద్దుకోవాల్సిన అంశాలివి. మతతత్వ ప్రమాదం పట్ల తెలంగాణ ప్రభుత్వం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండడం అవసరం. భాగ్యనగరంలో మత ఘర్షణలు, కర్ఫ్యూ, కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వుల వంటి విషాద చరిత్రను గుర్తు చేసుకుంటే మతోన్మాద శక్తులు ఎంతకు బరి తెగిస్తాయో బోధపడుతుంది. ప్రభుత్వం దాన్ని శాంతి భద్రతల అంశంగా చూడరాదు. తక్షణ, స్వార్థ ప్రయోజనాల కోసం అవకాశవాదానికి గురి కాకుండా రాజకీయ దృఢ సంకల్పంతో వ్యవహరిస్తేనే మత సామరస్యాన్ని కాపాడడం సాధ్యం.

రాష్ట్ర విభజన మూలంగా తలెత్తిన విభేదాలను చల్లార్చి సామరస్యత నెలకొల్పడం కేంద్రం, ఉభయ రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. కానీ విద్వేషాలు రెచ్చగొట్టడమే విధానంగా గల బిజెపి 2014లో కేంద్రంలో గద్దెనెక్కినప్పటినుంచీ విభజన హామీలను తుంగలో తొక్కి తెలుగువారిని ఇబ్బందుల పాల్జేస్తూనే ఉంది. బయ్యారం లేదా ఉక్కు, విశాఖ రైల్వే జోన్ లేదా ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ... ఇలా అన్నీ హుళక్కే! ఏవైనా వివాదాలుంటే వాటిని పరిష్కరించ వలసిందిపోయి కేంద్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం తానే అంతర్రాష్ట్ర జల వివాదాలకు తెర తీయడం దారుణం. ఉభయ రాష్ట్రాల మధ్య, తెలుగు ప్రజల నడుమ చిచ్చు పెట్టి తాను లబ్ధి పొందాలని చూస్తున్న కమలం కుట్రలను తిప్పికొట్టాలి. రాష్ట్రాల హక్కులను, వనరులను గుంజుకుంటున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలను ఐక్యంగా ప్రతిఘటించాలి. గతంలో కేంద్రాన్ని ఎదిరించి పోరాడిన తెలుగు ముఖ్యమంత్రులను స్ఫురణకు తెచ్చుకోవాలి. తెలుగు ప్రజలమధ్య సఖ్యతను నెలకొల్పడానికి, సమైక్యతను సాధించడానికి ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలి. అంతర్రాష్ట్ర జల వివాదాలు, సరిహద్దు తగాదాలు ఎవరికీ మేలు చేయవు. పెండింగులోనున్న ఆస్తులు, బకాయిలకు సంబంధించిన కొన్ని విభజన సమస్యలకు ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో ముగింపు పలకాలి. యువ ముఖ్యమంత్రులిద్దరూ సుహృద్భావంతో చర్చించుకొని సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి. తెలుగు ప్రజల మధ్య సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా నిబద్ధతతో కృషి చేయడం అవశ్యం.

మహనీయుల మాట

'నిజం' కూడా ప్రతి రోజూ ప్రచారంలో ఉండాలి. లేకుంటే 'అబద్ధం' నిజంగా మారి రాష్ట్రాన్ని, దేశాన్నే కాదు ప్రపంచాన్నే నాశనం చేస్తుంది.

-డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, భారత రాజ్యాంగ నిర్మాత

ఈ భూ హక్కు చట్టంతో ముప్పు !

సందర్భం

దిగుపాటి రాజగోపాల్

ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల చట్టం (ఎ.పి. ల్యాండ్ టైటిలింగ్ చట్టం 27/2023) అక్టోబరు 31 నుండి అమల్లోకి వచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.నెంబరు 512 జారీ చేసింది. ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదించడంతో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిపై న్యాయవాదులు కోర్టులు బహిష్కరిస్తున్నారు. ఈ చీకటి చట్టం నిజస్వరూపం తెలియని వారు అ చట్టం న్యాయవాదులకు నష్టమేమో అనుకొని మనకు సంబంధం లేదని ప్రజలు భావిస్తున్నారు. అసలు భూహక్కుల చట్టం అంటే ఏమిటి? ఎవరికోసం ఈ చట్టం తీసుకొచ్చారు, న్యాయవాదులు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు. ఈ చట్టంలో అంశాలు ఎవరికి నష్టం తదితర అంశాలు ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా తెచ్చిన ఈ చట్ట ఉద్దేశ్యం ప్రజల స్థిరాస్తుల విషయంలో వివాదాలు ఏర్పడినప్పుడు....ఆ వివాదాలను పరిష్కరించే అధికారం సివిల్ కోర్టుల పరిధి నుండి తప్పించి ప్రభుత్వం ఏర్పాటు చేసే జిల్లా స్థాయి ట్రిబ్యూనల్‌కు అధికారాలివ్వడం. ట్రిబ్యూనల్ ఉత్తర్వులపై నేరుగా హైకోర్టుకు అప్పీలు చేసుకునే అధికారాలిచ్చారు. ఈ చట్ట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నియమించే ల్యాండ్ టైటలింగ్ అధికారి నమోదు చేసే హక్కు రిజిస్టరులో ఒక్క సారి భూహక్కు దారుడు పేరున నమోదైన తరువాత....ఎవరికైనా అభ్యంతరముంటే జాయింట్ కలెక్టరు నేతృత్వంలో జిల్లా స్థాయిలో ఏర్పాటయ్యే రెవెన్యూ ట్రిబ్యూనల్‌లోనే తేల్చుకోవలసి ఉంటుంది. ఈ ల్యాండ్ టైటిలింగ్ చట్టం కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదన. ప్రపంచ బ్యాంకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సర్వే (2019) ప్రకారం భారత దేశం 154వ స్థానంలో ఆస్థి రిజిస్ట్రేషన్ విషయంలో ఉంది. అంతేకాక సివిల్ కేసుల్లో అత్యధికం కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. అందువల్ల ఈ సమస్య సత్వర పరిష్కారం కోసం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం ఈ చట్టాన్ని తీసుకొచ్చినట్లుగా ప్రభుత్వం చెపుతోంది. చట్టాలను అమలు చేసే విషయంలో భారతదేశం 163వ స్థానంలో ఉంది. అదే విధంగా సివిల్ కోర్టుల అధికారాన్ని తీసివేస్తే త్వరగా వ్యాపారం జరుగుతుందనే ఉద్దేశ్యంతో నీతి ఆయోగ్ తీసుకొచ్చిన దేశవ్యాప్త ప్రతిపాదన ఇది. మహారాష్ట్రలో ఇప్పటికే ఈ చట్టం ఉంది.

అధికార పార్టీ ఆదేశాల ప్రకారం నిర్ణయాలు తీసుకునే రెవెన్యూ అధికారులు, ఇతర యంత్రాంగం ప్రజల ఆస్తులకు, హక్కులను నిర్ణయిస్తారని, అలా నిర్ణయించిన హక్కులను టైటిల్ రిజిస్టర్‌లో నమోదు చేస్తారని, భూహక్కుదారులకు ఇది శాశ్వతంగా హక్కును కల్పిస్తుందని ఎ.పి. ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ద్వారా చెప్పడం శోచనీయం. ఇప్పటి వరకు రెవెన్యూ అధికారులు చేసిన, చేస్తున్న తప్పుడు రికార్డుల్లో

"న్యాయస్థానాలు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో పనిచేస్తాయి, టైటలింగ్ ఆఫీసర్ అయితే అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు పనిచేస్తారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు జిల్లా కోర్టులు 151, సీనియర్ సివిల్ జడ్జి కోర్టులు 131, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు 271లతో కలిపి రాష్ట్రం మొత్తం మీద 553 సివిల్ కోర్టులు పనిచేస్తున్నాయి. ఈ చట్టం అమల్లోకి వస్తే...ఈ 553 కోర్టుల్లో సివిల్ కేసులు దాఖలు చేయడానికి వీలుండదు. వీటి స్థానంలో ప్రతీ జిల్లా కేంద్రంలో ఒక్కో ట్రిబ్యూనల్ చొప్పున 26 ట్రిబ్యూనళ్లలో కేసులను త్వరితగతిన పరిష్కరిస్తామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉంది. 553 కోర్టుల్లో చేయలేని పనిని 26 ట్రిబ్యూనల్స్ ఎలా పరిష్కరిస్తాయో ప్రభుత్వమే ప్రజలకు చెప్పవలసి ఉంది."

చిన్న, సన్నకారు రైతులు వారి భూహక్కులను కోల్పోతూ కోర్టులు చుట్టూ తిరుగుతున్నారు. మళ్లీ ఆ అధికారులకే భూములకు శాశ్వత హక్కులను కల్పించడానికి ఈ చట్టం ద్వారా అధికారాలను కట్టబెట్టడం... అదే శాశ్వతం అనడం చాలా అన్యాయం. కేవలం చిన్న, సన్నకారు రైతులు, దళిత, గిరిజన భూములను కబ్జా చేయడానికి ఈ భూహక్కుల చట్టం అవకాశమిస్తోంది. ఈ చట్టం అమల్లోకి వస్తే ఇప్పటి వరకు భూములకు ఉన్న 30 రకాల రికార్డులు (ఉదాహరణకు పట్టాదారు పాస్ బుక్, టైటిల్ డీడ్, అడంగళ్, 1బి లాంటివి) రద్దు కానున్నాయి. జాయింట్ కలెక్టరు హోదాకు తగ్గని టైటిలింగ్ ఆఫీసరు భూ యజమాని పేరున టైటిల్ రిజిస్టర్ రికార్డు చేస్తారు. ఆ భూ యజమానే శాశ్వత హక్కుదారుగా ఉంటారు. రిజిస్టర్‌లో నమోదైన వ్యక్తి భూ యజమాని కాదని ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తే.... టైటిల్ రిజిస్టరులో యాజమాని పేరు నమోదైన రెండేళ్ల లోపు జిల్లా స్థాయి ట్రిబ్యూనల్‌లో కేసు దాఖలు చేయాలి. ఆన్‌లైన్‌లో యజమాని పేర కనిపించకపోవడం వల్ల చాలా మంది చిన్న, సన్నకారు రైతులు టైటిల్ రిజిస్టర్‌లో నమోదైన రెండేళ్ల లోపు వివరాలు తెలియక శాశ్వతంగా భూమిని కోల్పోయే ఆవకాశం ఉంటుంది. జిల్లా స్థాయిలో ఉండే ట్రిబ్యూనల్‌లో న్యాయం జరగలేదని భావిస్తే....అక్కడ తీర్పు వెలువడిన 15 రోజుల్లో రాష్ట్ర స్థాయి ట్రిబ్యూనల్‌లో అప్పీల్ చేయవలసి ఉంటుంది. అక్కడ కూడా న్యాయం జరగలేదని భావిస్తే... హైకోర్టులో కేసును దాఖలు చేయవలసి ఉంటుంది. ఈ విధంగా చేయడమనేది చిన్న, సన్నకారు రైతులకు ఆచరణలో సాధ్యమయ్యే పనికాదు. ఇదంతా జరిగే సరికి ఆస్తి కంటే ఖర్చులు ఎక్కువ అవుతాయి. ప్రస్తుతం ఉన్న చట్టాల్లో సి.పి.సి. (సివిల్ ప్రోసీజర్ కోడ్) ప్రకారం ఆయా ప్రాంతాల పరిధిలో ఉన్న కోర్టులో మనకు తెలిసిన న్యాయవాదితో భూమి హక్కును నిర్ధారణ చేసుకోవచ్చు. తాజా చట్ట ప్రకారం మనకు అందుబాటులో ఉన్న కోర్టులో కేసు వేయడానికి వీలులేదని ఈ చట్టంలో నిబంధన ఉండటం ప్రజా వ్యతిరేకం. ఈ నిబంధన వల్ల చిన్న, చిన్నకారు రైతులు...తమకు ఉండే కొద్దిపాటి భూముల విషయంలో వారి హక్కును నిర్ధారించుకోవడానికి అవకాశం లేక శాశ్వతంగా భూమిని కోల్పోవలసి ఉంటుంది. ఇరుపక్షాల న్యాయవాదుల సమక్షంలో విచారణ చేపట్టిన తరువాత తీర్పులిస్తున్న కోర్టులను కాదని అధికార పార్టీకి చెందిన రాజకీయ నాయకులు చెప్పే మాటలు విని తీర్పులు చెప్పడానికి అవకాశం ఉన్న ట్రిబ్యూనల్స్ నమ్ముకోమని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఈ కొత్త చట్టం చెపుతోంది. ఈ చట్టం వల్ల చిన్న, సన్నకారు రైతులు భూస్వాముల చేతుల్లోకి వెళ్ళిపోయి రాచరిక పాలనకు దారి తీస్తుందనే విషయం గుర్తుంచుకోవలసి ఉంది. కనుక ఈ చట్టం ప్రమాదం..న్యాయవాదులకు కాదు, సన్న, చిన్న కారు, దళిత, గిరిజన, పేద వర్గాలకు చెందిన వారికనే విషయం గుర్తించాలి.

న్యాయవ్యవస్థ స్వతంత్రంగా పనిచేసే విధంగా మన రాజ్యాంగ నిర్మాతలు పొందుపరిచారు. తీర్పులను త్వరగా వచ్చే విధంగా అధిక సంఖ్యలో జడ్జీలను, కోర్టులను ఏర్పాటు చేసుకుని అభివృద్ధి చేయవలసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవ్యవస్థను ప్రజలకు దూరం చేసి ఈ చట్టం ద్వారా భూ కబ్జాలకు పాల్పడే వ్యక్తులు, కార్పొరేట్లకు భూములు ధారాదత్తం చేసే విధంగా... భూ హక్కు చట్టం -2023ను తీసుకురావడం రాజ్యాంగ హక్కులను కాలరాయడమే అవుతుంది.

భూ యజమాని పేరును టైటిల్ రిజిస్టర్‌లో నమోదు చేయడానికి రాష్ట్ర వ్యాపితంగా ప్రతీ మండలానికి జాయింట్ కలెక్టర్ స్థాయికి తగ్గని ఒక టైటిలింగ్ అధికారిని రాష్ట్ర స్థాయిలో ఉండే ల్యాండ్ అథారిటీ నియమిస్తుంది. ఈ అథారిటీని అధికార పార్టీ నియమిస్తుంది. చైర్మన్, కమిషనర్‌తోపాటు ముగ్గురు సభ్యులు ఉండేదే ఈ అథారిటీ. ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా ఉండే ల్యాండ్ అథారిటీ వారు నియమించబోయే మండల టైటలింగ్ అధికారి ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అధికార పార్టీ చెప్పుచేతల్లోనే టైటలింగ్ అధికారి ఉంటారనేది నిర్వివాదాంశం. ఇప్పుడున్న తహశీల్దార్లు, వి.ఆర్.ఓలు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఇప్పటి వరకు చేపట్టిన తప్పుడు భూసర్వేల వివరాలను ల్యాండ్ టైటలింగ్ అధికారికి అందిస్తారు. అవే శాశ్వత హక్కులుగా మారే ప్రమాదముంది. భూహక్కుల చట్టం 27/2023 అమల్లోకి వస్తే రెవెన్యూ అధికారులు చేసే ఏ తప్పుడు పనినైనా ప్రశ్నించే నాథుడే ఉండడు.

ఇప్పటి వరకు స్థానికంగా ఉండే సివిల్ కోర్టులు రెవెన్యూ అధికారుల తప్పులను ప్రశ్నించి ప్రజలకు కొంతమేరకైనా న్యాయం చేస్తున్నాయి. ఈ చట్టం అమలు చేస్తే.. రెవెన్యూ అధికారులందరూ న్యాయమూర్తులవుతారు. అధికార పార్టీ నాయకులు, రెవెన్యూ అధికారులు జేబులు నింపుకుంటారు. వీరిద్దరి కుమ్మక్కుతో ఆగడాలకు అడ్డూ అదుపూ ఉండదు సరికదా, ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని పరిస్థితి. గౌరవ సుప్రీంకోర్టు వారు పలు సందర్భాల్లో రెవెన్యూ రికార్డుల్లో పేరు నమోదైనంత మాత్రాన ఆస్తికి అతను యజమాని కాదని, రెవెన్యూ రికార్డులు యాజమాన్య హక్కులకు సాక్ష్యంగా పనికి రావని స్పష్టం చేసింది. ఎందుకంటే అవన్నీ శిస్తు వసూలు చేయడానికి బ్రిటీష్ హయాం నుండి రాసుకున్న లెక్కల పుస్తకాలు. అందులో పన్ను ఎంతకట్టాలో ఉంటుంది తప్ప ఆ భూమి మీద ఎవరికి హక్కు ఉంటుందని చెప్పలేదు. ఈ చట్టం అమల్లోకొస్తే భారత పౌరుని టైటిల్ ప్రాపర్టీ హక్కుకే నష్టం కలిగే అవకాశం ఏర్పడుతుంది.

ఈ చట్టం తేవడానికి ముఖ్య ఉద్దేశ్యం ప్రజలు స్థిరాస్తి హక్కులను న్యాయ వ్యవస్థ పరిధి నుండి తొలగించి రాజకీయ కబంధహస్తాల్లోకి తీసుకుపోవడం. అందువల్ల రాజకీయ ఒత్తిళ్ల కారణంగా సాధారణ మానవులకు న్యాయం అందకపోగా అన్యాయం జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. లక్షలాది రూపాయలు జీతాలు చెల్లించి ప్రతీ మండలానికి ఒక టైటిలింగ్ ఆఫీసర్ నియమించే బదులు అదే స్థానంలో మండల న్యాయస్థానాలు ఏర్పాటు చేసి న్యాయమూర్తులను ఏర్పాటు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేసినట్లయితే సివిల్, క్రిమినల్ కేసులు సత్వర పరిష్కారం కావడానికి అవకాశం ఏర్పడుతుంది. అయితే మన పాలకులు ఇలా చెయ్యరు.. ఎందుకంటే....న్యాయస్థానాలు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో పనిచేస్తాయి, టైటలింగ్ ఆఫీసర్ అయితే అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు పనిచేస్తారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు జిల్లా కోర్టులు 151, సీనియర్ సివిల్ జడ్జి కోర్టులు

131, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు 271లతో కలిపి రాష్ట్రం మొత్తం మీద 553 సివిల్ కోర్టులు పనిచేస్తున్నాయి. ఈ చట్టం అమల్లోకి వస్తే...ఈ 553 కోర్టుల్లో సివిల్ కేసులు దాఖలు చేయడానికి వీలుండదు. వీటి స్థానంలో ప్రతీ జిల్లా కేంద్రంలో ఒక్కో ట్రిబ్యూనల్ చొప్పున 26 ట్రిబ్యూనళ్లలో కేసులను త్వరితగతిన పరిష్కరిస్తామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉంది. 553 కోర్టుల్లో చేయలేని పనిని 26 ట్రిబ్యూనల్స్ ఎలా పరిష్కరిస్తాయో ప్రభుత్వమే ప్రజలకు చెప్పవలసి ఉంది.

ఈ చట్టం అమల్లోకి వస్తే మొట్టమొదటగా నష్టపోయేది ప్రజలు. పేదల భూములను అక్రమ రికార్డులతో ఆక్రమించే భూ కబ్జాదారులకు ఇది ఉపయోగం. ఈ చట్టం వల్ల ప్రజలకు మంచి జరుగుతుందని మాయ మాటలు చెప్పడమేకాక ఈ సమస్య న్యాయవాదులకు సంబంధించిందనీ, ప్రజలకు ఎలాంటి సంబంధమే లేదనీ దుష్ప్రచారం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఈ నల్లచట్టాన్ని సన్న, చిన్నకారు, దళిత, బలహీన వర్గాలు, ఇతర భూ యజమానులందరూ వ్యతిరేకించి ఈ చట్టం రద్దు చేసేవరకూ పోరాటం చేయాల్సి ఉంది. ఈ చట్టాన్ని ఉపసంహరించుకునేలా ప్రభుత్వంపై వత్తిడి తేవాల్సిన బాధ్యత న్యాయవాదులతోపాటు వివిధ వర్గాల ప్రజలు, సంస్థలు, ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీలపై ఉంది.

-వ్యాస రచయిత అడ్వకేట్, మాజీ శాసనసభ్యులు.
సెల్ నెం.9848024831

★

మూర్ఖత్వం ఆవహిస్తే ఇలాగే !

ఖుద్ గలత్ హోకర్ ఖుద్ కొ నహీ..!
సాబిత్ కర్‌నా ఇతనా ముష్కిల్ నహీ హోతా
జిత్‌నా సహీ, హోకర్, ఖుద్‌కొ సహీ..., సాబిత్ కర్‌నా-

డాక్టర్ దేవరాజు మహారాజు

తప్పు చేసి, చేసిన పని సరైనదేనని నిరూపించుకోవడం ఏమంత కష్టమైన పనికాదు. సరైన పని చేసి, చేసింది సరైనదే అని నిరూపించుకోవడం. ఈ రోజుల్లో చాలా కష్టం!

'ఇది భారత్! ఇండియా కాదు' అని అంటాడొకడు. తాజ్‌మహల్‌ను తేజోమహల్ అని అంటానంటాడొకడు. అసలు యహుదీ..అనే పదమే తప్పు, దాన్ని యాదవ అని అనాలని అంటాడు ఇంకొకడు. ఇక భార్యను హత్య చేసి తత్త్వవేత్తగా మారిన వాడొకడు ఆస్ట్రేలియాను అస్త్రాలయా అని పిలవాలంటాడు. ఇంతమంది అపర మేధావులు ఈ దేశంలో పుట్టుకు రావడానికి మూల కారణం ఆరెస్సెస్ సంస్థ. అది ఎలాంటిదో, అది ఎన్నెన్ని ఘనకార్యాలు వెలగబెట్టిందో చూడండి. 1925లో ఆరెస్సెస్ స్థాపన జరిగింది.

1930 మార్చిలో ఉప్పు సత్యాగ్రహం జరిగినప్పుడు. అందులో ఆరెస్సెస్ పాల్గొనదని తేల్చి చెప్పాడు హెడ్గేవార్! పైగా 1940 డిసెంబర్‌లో బ్రిటీష్ వారి 'ఇంపీరియల్ సివిల్ గార్డ్'లో చేరిన ఆరెస్సెస్.... వారికి భజన చేసింది. 1942 ఆగస్టులో క్విట్ ఇండియా ఉద్యమం ఊపందుకున్న ప్పుడు తాము అందులో పాల్గొనమని ఆరెస్సెస్ ప్రకటించింది. 1947 ఆగస్టులో దేశానికి స్వాతంత్ర్యం లభించిన ప్పుడు, మువ్వన్నెల త్రివర్ణ పతాకాన్ని తాము జాతీయ జెండాగా గౌరవించేందుకు తిరస్కరించింది. చాలా కాలం వారు దాన్ని ఎగురేయలేదు. అదీ వారి దేశభక్తి! 1948 జనవరిలో గాంధీని చంపిందెవరు? ఆరెస్సెస్ కార్యకర్త గాడ్సేనే కదా? 1948 ఫిబ్రవరిలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్న సంస్థగా గుర్తించబడి ఆరెస్సెస్, భారత ప్రభుత్వ నిషేధానికి గురైంది. 1949 నవంబర్‌లో మనుస్మృతిని తప్పించి, అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని ఒప్పుకోబోమని ఆరెస్సెస్ బహిరంగంగా ప్రకటించింది. 1951 ఫిబ్రవరిలో మహిళలకు సమాన హక్కులు ప్రసాదించే 'హిందూ కోడ్ బిల్'ను ఆరెస్సెస్ వ్యతిరేకించి దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేపట్టింది. ఇవన్నీ నిశితంగా పరిశీలిస్తే ఏమనిపిస్తుంది?

చంద్రుడి ఉపరితలాన్ని ఇస్రో ఫొటోలు తీయగలుగుతుంది. కానీ మెదళ్లలోని మూర్ఖత్వాన్ని ఇంకా మనం ఫొటో తీయలేకపోతున్నాం. చంద్రయాన్-3 విజయవంతమైంది గనక, అక్కణ్ణించి దేవుణ్ణడిగి మాకు వర్షాలు ఎప్పుడు కురుస్తాయో అడిగి చెప్పాలని బీహార్‌కు చెందిన ఒక వ్యక్తి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్నాడు. సామాన్యుల్లో మూర్ఖత్వం ఉంటే అర్థం చేసుకోవచ్చు. కానీ ప్రముఖుల్లో ఉంటే దాన్ని ఏమనాలి? ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో ఒక డిజిపి రాష్ట్ర పోలీసులకు ఆదేశాలు జారీ చేశాడు. హిందూ పంచాంగాన్ని అనుసరించి విధులు నిర్వహించాలన్న ఆదేశాలతో పాటు రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లకు పంచాంగాలు పంపిణీ చేశాడు. పోలీసులు పంచాంగాలు చూసుకుంటారు సరే. మరి దొంగలు, నేరగాళ్లు పంచాంగాల ప్రకారం నేరాలు చేయరు కదా? చంద్రయాన్-3 విజయవంతం కాగానే చంద్రుణ్ణి 'హిందూదేశ్'గా ప్రకటించాలని చక్రపాణి అనే స్వామి ప్రకటించాడు. లోగడ చంద్రయాన్-2 కూలిపోయిన చోటుకు 'తిరంగా పాయింట్' అనీ, చంద్రయాన్-3 ల్యాండర్ విజయవంతంగా దిగిన చోటును 'శివశక్తి' అని మోడీ ప్రభుత్వం పేర్లు పెట్టింది. తొలిసారి చంద్రుడి మీదికి మతాన్ని చేర్చగలిగామని చంకలు గుద్దుకుంది. అలా ఇష్టం వచ్చిన పేర్లు పెట్టడానికి వీలుండదు. దానికి అంతర్జాతీయ ప్లానిటరీ బాడీ విధించిన నియమాలు, నిబంధనలూ కొన్ని ఉంటాయి. మూర్ఖత్వం వదులుకున్న వారికి మాత్రమే కదా విషయాలు అర్థమయ్యేదీ? చంద్రయాన్-3లో వెళ్లిన యాత్రికులకు సెల్యూట్ చేస్తున్నానని ప్రకటించాడొక బిజెపి మంత్రి. ఆస్ట్రనాట్స్ ఎవరూ వెళ్లలేదన్న విషయం కూడా ఆ మహాపురుషుడికి తెలియదన్నమాట!

కాంగ్రెస్ పాలనలో చైనా మన దేశపు 43,000 కి.మీ. భూమిని ఆక్రమించింది అని అన్నాడు బిజెపి అధ్యక్షుడు జె.పి.నడ్డా. భూమి చుట్టు కొలతే 40,075 కి.మీ. అయితే, అంత కన్నా ఎక్కువ భారత భూభాగాన్ని చైనా ఎలా ఆక్రమించిందీ? మన దేశపు మొత్తం భూ భాగం ఉన్నదే 32,87,263 చ.కి.మీ.లు చుట్టు కొలత కిలో మీటర్లలో చెపుతాం. విస్తీర్ణం చదరపు కిలో మీటర్లలో చెపుతాం. బిజెపి మేధావులు మెదళ్లుమూసుకుని, తమ కళ్లు తెరిచే ఉన్నాయని అనుకుంటారు. మహిళలు బట్టల్లేకపోయినా అందంగానే ఉంటారంటూ పతంజలి బాబా రామ్‌దేవ్ వ్యాఖ్యానించాడు. మహారాష్ట్ర మాజీ సిఎం ఫడ్నవీస్ భార్య పైన కూడా కామెంట్ చేశాడు. ఆమెకు వందేళ్ల వరకు ముసలితనం రాదని సర్టిఫికేట్ ఇచ్చాడు.

చంద్రయాన్-3ని కూడా కొందరు మోసగాళ్లు తమ స్వార్థానికి వాడుకుంటున్నారు. ఆ ప్రాజెక్ట్ విజయవంతం కావడానికి 'రైస్ పుల్లింగ్' కారణమనీ, అందుకు ఉపయోగించిన పాత్ర తమ వద్ద ఉందంటూ కొందరు ఓ హైదరాబాదు రియల్ ఎస్టేట్ వ్యాపారి నుంచి ఇరవై కోట్ల రూపాయలు కొట్టేశారు. అతను లబోదిబోమని మొత్తుకుని... పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేసి, నలుగురు నిందితుల్ని పట్టుకున్నారు. అణ్వాయుధాల్లోను,శాటిలైట్లలోనూ ఉపయోగించే రాగి చెంబు తమ వద్ద ఉందంటూ వారు జనాన్ని మోసం చేస్తున్నారని పోలీసులు స్కామ్ బయట పెట్టారు. మోసగాళ్లు చెప్పారు సరే మరి... అంత ధనవంతుడైన ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారికి మెదడెందుకు పనిచేయలేదు?

భార్య, భర్తకు కాళ్లు ఎందుకు నొక్కాలి? అనే విషయం మీద ఓ ప్రబుద్ధుడు ఇలా వివరణ ఇచ్చాడు. సంప్రదాయబద్ధమైన ఆ వివరణ విని దైవభక్తులంతా ముచ్చట పడ్డారు. "పురుషులకు కాలి వేళ్ల నుండి మోకాళ్ల వరకు ఉన్న భాగం శనిది. స్త్రీల చేతి వేళ్ల కొసల నుండి అరచేయి వరకు ఉన్నభాగం శుక్రుడిది. భార్య, భర్త కాళ్లు పట్టడం ద్వారా శనిపై శుక్రుడి ప్రభావం పడి ఆ ఇంట ధన ప్రాప్తి కలుగుతుంది!" చాలా పకడ్బందీగా సమాధానం కూర్చుకున్నారు గానీ, శనినీ, శుక్రుణ్ణీ నమ్మేదెవరు? అందుకే ఎవరో సరిగ్గానే చెప్పారు. "పురుషులు పురుషులకోసం ఏర్పరచుకున్నవే ఈ మతాలన్నీ" అని! ఈ మధ్య మహిళా ప్రవచనకారిణులు కూడా పెరిగిపోయారు. అలాంటావిడ ఇలా చెప్పింది. భర్త, భార్యను 'ఒసేయ్' అని పిలవడంలో ఎంతో గౌరవ ముందట! ఒసేయ్ అంటే.. ఇంటి యజమానురాలా అని అర్థమట. అలాగైతే.. ఆ వీధిలో పోయేవాళ్లంతా ఈ విషయం చెప్పిన వారిని ఒసేయ్ ...అని పిలుచుకుంటూ పోతే సరి! ఆమెకు బోలెడంత గౌరవం దక్కుతుంది కదా?

న్యూయార్క్ స్టేట్‌లో జరిగిన ఒక సంఘటన ఇలా ఉంది. 1820లో ఉత్తర న్యూయార్క్ స్టేట్‌లోని ఒక సరస్సు పక్కన ఒక మత బోధకురాలు ఉండేది. ఆమెకు అసంఖ్యాకంగా అనుచరగణం ఉండేది. ఆమె మీద వారికి ఎంతో విశ్వాసం. ఒకసారి ఆమె నీటి మీద నడుస్తానని ప్రకటించింది. నడవబోయే రోజూ, సమయం కూడా ప్రకటించింది. అంతే! ఆరోజుకు, ఆ సమయానికి లెక్కలేనంతమంది ఆ సరస్సు చుట్టూ చేరారు. ప్రకటించిన సమయానికి ఆ మత ప్రచారకురాలు అక్కడికి వచ్చింది. అనుచరుల్ని సంతృప్తిగా చూసుకుంది. నవ్వుతూ నాలుగు వైపులా చెయ్యి ఊపింది. అనుచర గణం ఉత్సాహంగా కేకలేసింది.మత ప్రచారకురాలు అక్కడి జనాన్ని ఉద్దేశించి బిగ్గరగా ఇలా అడిగింది. "నేను ఈ సరస్సులోని నీటి మీద నడుస్తానని మీరు నమ్ముతున్నారా?" అని అంది. అనుచరులంతా ఏకకంఠంతో 'అవునూ, అవునూ' అని అరిచారు. ఉత్సాహంగా చప్పట్లు చరిచారు. "అయితే సరే - మీకు ఆ నమ్మకం ఉండడమే ముఖ్యం! మీకు అంత నమ్మకం ఉన్నప్పుడు ఇక నేను నడవకపోయినా ఫరవాలేదు" అని మత ప్రచారకురాలు వెనక్కి తిరిగి వెళ్లిపోయింది! అనుచరులు కూడా నిరుత్సాహంగా వెళ్లిపోయారు. ఈ సంఘటన వల్ల మనకేం తెలుస్తోంది? విశ్వాసాన్ని బలపరుచుకోవడానికే మత ప్రచారకులు ప్రాధాన్యమిస్తారు తప్పించి, చెప్పింది చేసి చూపలేరు. ఇక నిజనిర్ధారణకు నిలదీయనివారే మత విశ్వాసకులవుతారు! పైగా తమకు తాము భక్తులమని మురిసిపోతుంటారు. మెదడు గుడ్డిదయినప్పుడు...ఇక అంతే!!

-సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త
(మెల్బోర్న్ నుంచి)

కవిత్వం

మమకారం!

మట్టి పైన మమకారంతో
వ్యవసాయం మీద గట్టి వ్యామోహంతో
అవనికి ఆకలిని తీర్చేందుకు
అందరికీ పట్టెడన్నం పెట్టేందుకు
నాగలి పట్టిన బలరాముడు మన రైతన్న ..!

మేలైన విత్తనాలు వెదజల్లి
దేశవాళీ ఎరువులు విసిరి .
ఒంటి నిండా చెమటలు పట్టించి
గుల్ల పంపుతో గుండె బోదులోని నీటిని
పొలంలోకి గలగల పారించి
పసిడి పంటలను పండించిన
సస్య పాలన నేత మన అన్న దాత..!

ఖరీఫ్‌లో అప్పులు కుప్పలైనా
రబీలో బాధలు బస్తాలు మోసినా
ఆశల కళ్లంలో దిగుబడి పంటలు కంట తడి పెట్టించినా
దిగులు చెందక పొలం బడికి పోయి
కొత్త వంగడాలు పాఠాలతో సాగుబడిని
ఉత్సాహంగా చేసేవాడు మన సేద్యగాడు ..!

...జి.సూర్యనారాయణ, 6281725659.

జనవాక్యం

మూఢ నమ్మకాల నిర్మూలనా చట్టం చేయాలి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మూఢ నమ్మకాల నిర్మూలనా చట్టం కోసం హేతువాద, నాస్తిక సంఘాలు, ఇతర అభ్యుదయ సంఘాలు కలసి ఎన్నో పోరాటాలు చేశాయి. తెలంగాణా ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణస్వీకారం చేసిన రేవంత్‌రెడ్డి...కర్నాటకను ఆదర్శంగా తీసుకుని మూఢ నమ్మకాల నిర్మూలనా చట్టం చేయాలి. కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గతంలో ఇలాంటి చట్టాన్ని ఆ రాష్ట్రంలో తీసుకొచ్చారు. తెలంగాణా తరువాత ...ఆంధ్రాలోనూ ఈ చట్టాన్ని ఈ సారి వచ్చే ప్రభుత్వమైనా తీసుకురావడానికి కృషి చేస్తుందని ఆశిద్దాం.

నార్నెవెంకటసుబ్బయ్య, అధ్యక్షుడు
ఆంధ్రప్రదేశ్ హేతువాదసంఘం

ప్రభుత్వ పాఠశాలలో అన్నీ అరకొరే

ప్రజాశక్తి-బొమ్మనహాళ్

అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండల పరిధిలోని సింగేపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 200 మంది విద్యార్థులు విద్యాభ్యాసం సాగిస్తున్నారు. అయితే ప్రతి రోజూ 50మంది వరకూ విద్యార్థులు గైర్హాజరవుతున్నా ఉపాధ్యాయులు కానీ విద్యాశాఖ అధికారులు కానీ పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఉపాధ్యాయులు ఏడుగురు ఉండగా ఫేస్ హాజరు, అటెండెన్స్ హాజరు వేసిన తర్వాత ఇద్దరు మాత్రమే పాఠశాలలో ఉంటారని, మిగిలిన వారు అందుబాటులో ఉండడంలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇక మధ్యాహ్న భోజనానికి సంబంధించి వంట ఏజెన్సీ సిబ్బంది నలుగురు ఉండగా ఇద్దరు ఒక రోజు మరో ఇద్దరు ఒక రోజు విడతల వారీగా పని పంచుకున్నట్లు సమాచారం. దీంతో పిల్లలకు భోజనం వడ్డించడం, కోడిగుడ్లు పంపడం, పాఠశాల శుభ్రం చేయడం, తదితర పనులన్నీ విద్యార్థులే చేయాల్సి వస్తోంది. నాడు-నేడు నిధులన్నీ ఖర్చు చేసినా విద్యార్థులకు పూర్తిస్థాయిలో మరుగుదొడ్లు లేక ఆరుబయటకు వెళ్తుండగా, తాగునీటి కోసం పబ్లిక్ కుళాయిని ఆశ్రయిస్తున్నారు. మెనూ సైతం సక్రమంగా అమలు చేయకుండా విద్యార్థులకు అరకొరగానే భోజనం అందిస్తున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ పాఠశాల మండల కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున మండల విద్యాధికారుల పర్యవేక్షణ కరువైందని స్థానికులు మండిపడుతున్నారు. ఆయా విషయాలపై ఎంఇఒ మల్లికార్జునను వివరణ కోరగా అలాంటిది ఏమీ లేదు. తాగునీటి కొళాయిలు వేయిస్తాం, మరమ్మతులు చేయిస్తాం, ఉపాధ్యాయులు అందరూ హాజరవుతున్నారంటూ దాటవేశారు.

జగనన్న గృహ ప్రవేశాలకు కసరత్తు

- ఫిబ్రవరి నాటికి 24 వేల ఇళ్లు
- 60 రోజులు.. 22 వేల ఇళ్లు!
- డిసెంబర్ నుంచి మెగా డ్రైవ్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప జిల్లాలో 529 హౌసింగ్ లేఅవుట్లు ఉన్నాయి. 1.00128 లక్షల గృహాలను నిర్మించడమే ధ్యేయంగా గృహనిర్మాణశాఖ కసరత్తు చేపట్టింది. 94 వేల ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేసింది. 2022, 23 సంవత్సరాల్లో వరదలు, నిధుల లేమి కారణంగా పనుల్లో పురోగతి మందగించింది. 2024 సార్వత్రిక ఎన్నికలు తరుముకొస్తున్న నేపథ్యంలో జగనన్న ఇళ్ల ప్రవేశాలు చేపట్టాలని భావించింది. నిర్దేశిత లక్ష్యాలు దిశగా దృష్టి సారించింది. 2024 ఫిబ్రవరి నాటికి 24 వేల ఇళ్లను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిపై హౌసింగ్ యంత్రాంగం మల్లగుల్లాలు పడుతు ఉండడం గమనార్హం.

డిసెంబర్ నుంచి మెగా డ్రైవ్

ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి 24 వేల ఇళ్లను ప్రారంభోత్సవం హౌసింగ్ లక్ష్యాన్ని పెట్టుకుంది. కలెక్టర్ పర్యవేక్షణలో కసరత్తు చేపట్టింది. అధికారులతో రెండు వేల ఇళ్లను మాత్రమే పూర్తి చేసింది. 10 వేల ఇళ్లలోపు నిర్మాణ పనులు చేపట్టింది. ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో జిల్లాలోని 36 మండలాల వారీ పకడ్బందీగా లక్ష్యాలను నిర్దేశించుకుంది. ఈ ఏడాది డిసెంబర్ ఒకటి నుంచి 2024 ఫిబ్రవరి వరకు మెగాడ్రైవ్ నిర్వహిస్తోంది. మండలాల వారీగా నిర్దేశిత లక్ష్యాలకు

నిర్దేశించింది. మండల స్థాయి అధికారులకు అవసరమైన సహాయ, సహకారాలను అంది ంచాలని నిర్ణయించింది. బిల్లుల చెల్లింపు ఇసుక, ఇటుకలు, సిమెంట్ వంటి ఇతర మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించింది.

60 రోజులు...22 వేలు

రెండు నెలల వ్యవధిలో 22 వేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడమేమెంటనే సందేహం కలుగుతోంది. ఇప్పటివరకు 10 వేల ఇళ్ల నిర్మాణ పనుల్లో పురోగతిని సాధించిన అనుభవాల నేపథ్యంలో సందేహం కలగడం గమనార్హం. మిగిలిన గృహ లబ్ధిదారుల నిర్మాణ వ్యయం పెరిగిన నేపథ్యంలో గృహ నిర్మాణ పనులకు ముందుకు రాకపోవడం, కొన్ని ప్రాంతాల్లో కోర్టు కేసుల సమస్యలు వంటి కారణాలతో పురోగతి మందగించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి నియోజకవర్గ పరిధిలోని సింహాద్రిపురం, లింగాల, తొండూరు మండలాల్లో ఇళ్ల నిర్మాణ పనుల్లో ఆశించిన పురోగతి కనిపించడం లేదనే వాదన వినిపిస్తోంది.

బద్వేల్, మైదుకూరుల్లో ఆశాజనకం

జిల్లాలో బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని 45 శాతం మేరకు పనుల్లో పురోగతి కనిపిస్తోంది. 11,395 ఇళ్ల నిర్మాణాలకు గాను 4,890 ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావడం ఊరట కలిగిస్తోంది. పోరుమామిళ్ల, రంగసముద్రం, అక్కలరెడ్డిపల్లి వంటి ప్రాంతాల్లో పలు సమస్యలు పురోగతి వేగాన్ని కుంగదీసింది. మైదుకూరు నియోజకవర్గంలోని 50 శాతం పనులతో ముందుకు కదలడం ఉపశమనం కలిగించింది. 7,782 ఇళ్ల నిర్మాణ పనుల్లో 4,053 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడం మినహా మిగిలిన నియోజకవర్గాల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండడం గమనార్హం. కలెక్టర్ ప్రత్యేక అధికారులతో కూడిన జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. ఐయినప్పటికీ జగనన్న ఇళ్ల కాలనీల్లో గృహ నిర్మాణాల్లో ఆశించిన పురోగతి కనిపించకపోవడం గమనార్హం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యాటక్షణలు పూర్తిగా ఉపేక్షించలేని నిర్మించి ఇస్తామని చెప్పడం, అనంతరం ఇంటి నిర్మాణ పనులకు తక్కువ మొత్తాలను కేటాయించడం వంటి పరిస్థితుల నేపథ్యంలో జిల్లా హౌసింగ్ యంత్రాంగం నిర్దేశించుకున్న లక్ష్యాలను అందుకోవడంపై సందేహాలు నెలకొన్నాయని చెప్పుకోవచ్చు.

రాజంపేటలో సినీనటి అనసూయ సందడి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

చెన్నై వారి ఎంజిఆర్ నూతన వస్త్రాలయ ప్రారంభోత్సవం గురువారం పాత బస్టాండ్ సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీనటి అనసూయతో పాటు స్థానిక ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్పి చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి, టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్ మోహనరాజు, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయులు పాల్గొని వస్త్రాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనసూయ మాట్లాడుతూ ఎంజిఆర్ వస్త్రాలయం దేశంలోని ప్రముఖ నగరాలలో పాటు నేడు రాజంపేటకు రావడం ఈ ప్రాంత ప్రజలకు సదవకాశమని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ధరలతో పాటు నాణ్యమైన వస్త్రాలు అందించడం ఎంజిఆర్ ప్రత్యేకతన్నారు. పండుగలు, వివాహాది శుభకార్యాలకు ప్రత్యేక ఆఫర్లతో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో అందుబాటులో ఉంటాయని వివరించారు. అనసూయను చూసేందుకు రాజంపేట వాసులు పెద్ద ఎత్తున ఎగబడ్డారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

సుమారు రూ.80.00 లక్షల విలువ గల 1 పని ఎం.బి.బి.ఎస్.ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్, నల్లపాడు, గుంటూరు జిల్లా నందు మరమ్మతులు/30(R అంచనా) సంబంధించి నోటీ నెం.ఎస్ఇ/ఆర్ అండ్ బి/జిఎన్టి/54/2023-24, తేది : 30.11.2023 ద్వారా టెండర్లు కోరడమైనది. వివరాలకు www.tender.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్ల దాఖలు చేయుటకు చివరి తేది : 22.12.2023, సా.3.30 గం. వరకు.

DIPR No.11944/CL/ADVT/1/1/2021-22

సం/- పర్యవేక్షక ఇంజనీరు,
(ర.భ) వలయము, గుంటూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జలవనరుల శాఖ

నం.05/2023-24, **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు** తేది : 02.12.2023

పని పేరు : కృష్ణాజిల్లా, కోడూరు మండలం, నరసింహపురం గ్రామములో లింగంకోడు మీడియం డ్రైన్ కి.మీ.4,600 వద్ద ఎస్ఎల్ఆర్‌బి వంతెన నిర్మించుటకు, సుమారు విలువ : రూ.43.40 లక్షలు. టెండర్లను తేది : 11.12.2023, సా.5గం. నుండి 26.12.2023 సా.4.గం. వరకు డౌన్లోడ్ చేసుకొనగలరు. తదుపరి వివరాలు : www.apeprocurement.gov.in లో పొందగరు. ఫోన్ : 0866-2575276.

సం/- పర్యవేక్షక ఇంజనీరు,
ఇరిగేషన్ సర్కిల్, విజయవాడ.

DIPR No.11947/CL/ADVT/1/1/2021-22

ఆర్‌బికెల్లో తడిసిన ధాన్యం కొనుగోలు

డిప్యూటీ సిఎం బూడి ముత్యాల నాయుడు

ప్రజాశక్తి-చీడికాడ (అల్లూరి సీతారామరాజు జిల్లా)

తుఫాన్ కారణంగా వరి, చెరుకు, ఇతర పంటల నష్టాన్ని అంచనా వేయించి తగిన నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇచ్చి రైతులను ఆదుకుంటుందని డిప్యూటీ సిఎం, మంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. తడిసిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రం ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆయన గురువారం మండల నాయకులతో స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తుఫాన్ కారణంగా రైతులు కష్టించి పండించిన వరి పంటలు నీటిపాలు కావడం బాధ అని పించిందన్నారు.తుఫాన్‌కి ముందుగా అధికారులను, రైతులను అప్రమత్తం చేయడంతో నష్టం కొంత మేర తగ్గిందన్నారు. నీటిలో మునిగిన పంటలను అధికారులతో అంచనా వేయించి నివేదికలను నష్ట పరిహారం అందేలా చూస్తామన్నారు. వారం రోజుల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు సిబ్బందిని సిద్ధం చేసి చేపడతామని మంత్రి అన్నారు. తుఫాన్ కారణంగా పెంకిటిల్లులు పడిపోయిన, పాడైనా పది వేలు అందజేయాలని అధికారులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు జి.రాజబాబు, జిల్లా రైతు అధ్యక్షులు ఎర్ర అప్పారావు, నాయకులు కురచా నారాయణమూర్తి, పాల సంఘం అధ్యక్షులు కొండబాబు, యువజన అధ్యక్షులు స్వామి నాయుడు, పడాల అప్పలనాయుడు, శ్రీను సలాది శేషు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శివరామిరెడ్డికి సతీవియోగం

ఉరవకొండ : ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డికి సతీవియోగం కలిగింది. వజ్రకరూరు మండలం కొనకొండ్లకు చెందిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సతీమణి ఉమాదేవి గురువారం మృతిచెందారు. ఈమె అనారోగ్యం కారణంగా కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈనేపథ్యంలో గురువారం ఆరోగ్యం విషమించి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతి పట్ల పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలిపారు.

నత్తనడకన మాతృవందన యోజన

- వేధిస్తున్న సాంకేతిక సమస్యలు
- నగదు కోసం అర్హుల ఎదురు చూపులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

మాతృవందన యోజన కార్యక్రమం తూర్పుగోదావరి జిల్లాలో నత్తనడకన సాగుతోంది. మాతాశిశు మరణాలు తగ్గించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రధానమంత్రి మాతృవందన యోజన (పిఎంఎంవివై) పథకాన్ని అమలు చేస్తున్నాయి. గర్భిణులు, బాలింతలు, బిడ్డలకు పౌష్టికాహారం, టీకాలు, మందులకు అవసరమైన నగదు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయాలి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ, రాజమహేంద్రవరం జిజిహెచ్‌లతో పాటూ, ఏడు ఏరియా ఆస్పత్రులు, 27 సిహెచ్‌సిలు, 128 పిహెచ్‌సిలు ఉన్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో ప్రతినెలా 800 నుంచి 900 వరకు గర్భిణులు నమోదు అవుతున్నారు. కాన్పులు కూడా అదే స్థాయిలో జరుగుతుంటాయి. మాత వందన యోజన పథకానికి 2023 ఏప్రిల్ ఒకటి నుంచి నవంబర్ 30 వరకు 5,900 మంది దరఖాస్తు చేసుకోగా 5,028 మంది రిజిస్ట్రేషన్ పూర్తయింది. వీరిలో 2442 మందికి ఆ పథకం ఫలాలు లభించాయి. రెండవ కాన్పులో ఆడపిల్ల పుట్టిన వారికే ఈ పథకం వర్తిస్తుంది. ఆ విధంగా 4182 మంది దరఖాస్తు చేసుకోగా 2674 మంది రిజిస్ట్రేషన్ పూర్తయింది వీరిలో 1379 మందికి మాత్రమే పథకం ఫలాలు లభించాయి.

వేధిస్తున్న సాంకేతిక సమస్యలు

మహిళలకు వివాహమయ్యే వరకు పుట్టింటి పేరే ఉంటుంది. వివాహ అనంతరం పేరు మారుతుంది. అయితే ఆధార్ కార్డులోనూ పాత పేరే ఉండటంతో సమస్య ఎదురవుతోంది. కొందరు మనుగడలో లేని బ్యాంకు ఖాతా నంబర్లు ఇస్తున్నారు. ఆధార్, ఫోన్ నెంబర్ అనుసంధానం కాకపోవడం, ఇకెవైసి లేకపోవడం వంటి వాటివల్ల పూర్తిస్థాయిలో అమలు కావట్లేదు. ప్రసవానికి మహిళలు పుట్టింటికి వెళ్లడం ఆనవాయితీ. ఈ సమయంలో వివరాలు నమోదు కావడం లేదు. ఎఎన్‌ఎంలకు సమాచారం ఇవ్వకపోవడం, ఇచ్చిన వివరాలు అసంపూర్తిగా ఉండటంతో సాయానికి దూరమవుతున్నారు. సుమారు 20 శాతం మందికి అసలు ఈ పథకం ఉన్నట్లే సమాచారం కూడా లేదు.

పథకం అమలు ఇలా

ప్రధానమంత్రి మాతృ వందన యోజన 2017 జనవరి 1 నుంచి ప్రారంభమైంది. ఈ పథకం కింద గ్రామీణ గర్భిణులకు మొదటి కాన్పునకు రూ.6 వేలు, నగర వాసులకు రూ.5,600 ఇవ్వాలి. ఇప్పటి వరకు జిల్లాలో 1.10 లక్షల మందికి ఈ పథక ఫలాలు అందించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గడిచిన ఆరు నెలలుగా గర్భిణుల విరాలు పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు. నమోదు అయినా చాలా మందికి డబ్బులు జమకాలేదు.

విడతల వారీగా సాయం అందించాలి ఇలా

గర్భం దాల్చిన 12 వారాల్లోగా పేరు నమోదు చేసుకుంటే రూ.1000 ఇస్తారు. అనంతరం 7 నెలల్లోగా టీటీ రెండు డోసులు, 200 ఐరన్ మాత్రలు వేసుకోవడం పూర్తయితే రూ.2 వేలు అందిస్తారు. పట్టణ ప్రాంతాల్లో మహిళలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవిస్తే రూ.600, గ్రామీణ మహిళలకు రూ.1,000 చొప్పున ఇస్తారు. అనంతరం పుట్టిన బిడ్డ జీరో డోసుతో మొదలుకొని నెలవారీ టీకాలు పెంటావాలెంట్ 3 డోసులు పూర్తయితే వారి ఖాతాలో రూ.2 వేలు జమ చేస్తారు. ప్రభుత్వం సాయాన్ని నాలుగు విడతలుగా చెల్లిస్తుంది. మొదటి, రెండు, నాలుగు విడతల బాధ్యత ఎఎన్‌ఎంలు చూస్తారు. మూడో విడత బాధ్యత ఆస్పత్రి అధికారులు పరిధిలో ఉంటుంది ఏ విడత రిజిస్ట్రేషన్ పూర్తయితే ఆ మేరకే డబ్బులు జమవుతాయి.

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదు కార్యాలయం చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గనపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013
శాఖ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డో.నం: 54-15-4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లేరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీసు రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ భవనం, విజయవాడ-520008

స్థిరాస్తి అమ్మకం కొరకు నోటీసు

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) క్రింద)

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) నిబంధనలను చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం నోటీసు

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)కి తనఖాగా ఉంచబడిన స్థిరాస్తిని క్రింద వివరించిన స్థిరాస్తిని గురించి సాధారణ ప్రజలుకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత లేదా వారి చట్టపరమైన వారుసులు/ప్రతినిధులు (రుణగ్రహీతలు)లకు దీని ద్వారా నోటీసు ఇవ్వడింది. టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క ఆధీకృత అధికారి తీసుకున్న స్వాధీనం చేసుకున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు బకాయిలను రికవరీ చేయడానికి **27.12.2023న "ఎక్కడ ఉందో అలాగే ఉంది" మరియు "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది"** ఆధారంగా విక్రయించబడతాయి. రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ దిగువన పేర్కొనబడ్డాయి. ఏదైనా వాయిదా/విక్రయాలు నిలిపివేయబడినప్పుడు, పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్/ఆస్తి దీని ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. **ఇ -వేలం 27.12.2023న మ. 2గం.లకు** ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి యొక్క డిమాండ్ డ్రాఫ్ట్‌ను కలిగి ఉన్న సీల్డ్ ఎన్వలప్‌ను టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ ఆధీకృత అధికారికి బ్రాంచ్ **అడ్రసు: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్, డోర్ నెం. 54.15.4సి/1, 5వ అంతస్తు, ఆర్.కె. గల్లేరియా శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్డు, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద 26.12.2023, సా.5గం.ల** లోపు సమర్పించాలి.

క్రింద వివరించిన క్లుప్త వివరాల ప్రకారం సురక్షి ఆస్తి/ స్థిరాస్తి విక్రయం "పరిస్థితి ఉన్న చోటనే" ఉంటుంది.

క్ర. సం	లోన్ ఎకౌంట్ నెం. మరియు శాఖ	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) చట్టపరమైన వారసులు/ న్యాయ ప్రతినిధి/ తనఖాదారు(లు) పేర్లు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ మొత్తం	బయానా మొత్తం	స్వాధీనతా విధానాలు
2.	9115344 & 9675408	శ్రీ. మహమ్మద్ రియాజ్ బాష, శ్రీమతి. కరీమున్నిసా మహమ్మద్	లోన్ ఎకౌంట్ నం.9115344 క్రింద చెల్లించవలసిన మరియు బకాయి రూ.11,08,883/- లోన్ ఎకౌంట్ నం.9675408 క్రింద రూ.6,46,338/- మీ ద్వారా అనగా.. మొత్తం రూ.17,55,221/- మరియు 07.05.2021	రూ.11,40,000/- (పదకొండు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే)	రూ.1,14,000/- (ఒక లక్షా పద్నాలుగు వేల రూపాయలు మాత్రమే)	భౌతికం
స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్-ఎ : కృష్ణాజిల్లా, విజయవాడ తూర్పు జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామ పంచాయతీ ఆర్.ఎస్.నం.126/2ఎ, పాత మూల్యాంకనం నం.2627, కొత్త మూల్యాంకనం నం.571, సైట్ కొలిచే 407 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : కె.సాంబశివరావు మరియు ఇతరుల ఆస్తి 50-9' అ.లు., దక్షిణం: 16-6 అ.లు. వెడల్పు పంచాయతీ రోడ్డు 72-0' అ.లు., పడమర : ఎన్.మంగయ్య నాయుడు ఆస్తి 53-0' అ.లు., ఉత్తరం : యు.సత్యవాణి ఆస్తి 69-3' అ.లు. ఈ సరిహద్దుల మధ్య పేర్కొనబడని ఉమ్మడి వాటా పరిధిలో 25.43 చ.గ.లు. లేదా 21.26 చ.మీ.లు. మొత్తం నుండి బయట పరిధిలో కొలిచే 407 చ.గ.లు. లేదా 340.304 చ.మీ.లు. షెడ్యూల్-బి : పైన పేర్కొన్న మొత్తం ఎ షెడ్యూల్ ఆస్తి "పవనపుత్ర ఎన్‌క్లేవ్" పేరు మరియు శైలిలో నిర్మించబడిన అపార్ట్‌మెంట్లలోని మూడవ అంతస్తులో ఆ ఫ్లాట్ నం.టిఎఫ్-4, ఉన్న హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం: టిఎఫ్-2 మరియు టిఎఫ్-4 మధ్య ఉమ్మడి గోడ, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై. పై సరిహద్దుల మధ్య ఫ్లాట్ నం.టిఎఫ్-4 కొలిచే 760 చ.అ.లు. ఫ్లింత్ ఏరియా, 20 చ.అ.లు. కామన్ ఏరియా, 20 చ.అ.లు. టూ వీలర్ పార్కింగ్, తో అన్నీ సౌకర్యాలు, ఫిక్చర్లు, ఫిట్టింగులతో కలిపి సాధారణ సౌకర్యాలలో ఉమ్మడి హక్కులు అనగా.. మెట్లకేస్, లిఫ్ట్, డ్రైనేజి, వాటర్ తో కలిపి దానికి సంబంధించిన అన్నీ సౌలభ్య హక్కులు.						
3.	10514991 & 10687761	శ్రీ.పడాల గోపి, శ్రీమతి. పడాల అనురాధ, పర్థన్ కిరాణ.	ఒప్పందం నం.10687761 క్రింద మీ ద్వారా చెల్లించవలసిన మరియు బకాయి రూ.2,06,518/- (రెండు లక్షల ఆరు వేల ఐదు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే) మరియు ఒప్పందం నం.10514991 క్రింద మీ ద్వారా చెల్లించవలసిన మరియు బకాయి రూ.13,95,487/- (పదమూడు లక్షల తొంభై ఐదు వేల నాలుగు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) మొత్తం రూ.16,02,005/- (పదహారు లక్షల రెండు వేల ఐదు రూపాయలు మాత్రమే) మరియు 31.01.2022	రూ.11,11,000/- (పదకొండు లక్షల పదకొండు వేల రూపాయలు మాత్రమే)	రూ.1,11,000/- (ఒక లక్షా పదకొండు వేల రూపాయలు మాత్రమే)	భౌతికం
స్థిరాస్తి వివరణ : మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ అంశం-1 : కృష్ణాజిల్లా, నున్న సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామ పంచాయతీ మరియు గ్రామం ఆర్.ఎస్.నం.758/2, సైట్ కొలిచే 2200 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : బి.భాస్కర్ రెడ్డి ఆస్తి మరియు రోడ్డు, దక్షిణం: జెట్టి సాయిబాబ ఆస్తి, పడమర : సిహెచ్. వెంకటేశ్వరరావు ఆస్తి, ఉత్తరం : వై.వెంకట రెడ్డి మరియు ఇతరుల ఆస్తి. ఈ సరిహద్దులు మధ్య రెసిడెన్షియల్ సైట్ పరిధిలో 2200 చ.గ.లు. లేదా 1839.48 చ.మీ.లు. అందులో బ్లాక్ నం.1 నిర్మాణంలో 1200 చ.గ.లు. లేదా 1003.32 చ.మీ.లు. బయట ఆ పేర్కొనబడని వాటా ఉమ్మడి సైట్ పరిధిలో 25 చ.గ.లు. లేదా 20.90 చ.మీ.లు. అంశం-2 : పైన పేర్కొన్న అంశం నం.1 ఆస్తిలో "మహేశ్వరి టవర్స్" పేరు మరియు శైలిలో నిర్మించబడిన అపార్ట్‌మెంట్లలోని బాక్ నం.1, 3వ అంతస్తు, ఫ్లాట్ నం.టిఎఫ్-జి, బేరింగ్ మూల్యాంకనం నం.3327, డో.నం.14-175/4జి, ఉన్న హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, మెట్లకేస్ మరియు కామన్ కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : ఫ్లాట్ నం.టిఎఫ్-హెచ్, ఉత్తరం : కామన్ కారిడార్. 3వ అంతస్తులోని పై సరిహద్దుల మధ్య ఫ్లాట్ నం.టిఎఫ్-జి కొలిచే 680 చ.అ.లు. ఫ్లింత్ ఏరియా, 20 చ.అ.లు. కామన్ ఏరియా, 100 చ.అ.లు. కార్ పార్కింగ్‌తో అన్నీ సౌకర్యాలు, ఫిక్చర్లు, ఫిట్టింగులతో కలిపి సాధారణ ఏరియాలలో ఉమ్మడి హక్కులు మరియు సౌకర్యాలతో దానికి సంబంధించిన అన్నీ సౌలభ్య హక్కులు.						
4.	10056428	శ్రీ.బల్లి వికాస్ (రుణగ్రహీత), శ్రీ.బల్లి నాగేశ్వరరావు (సహ రుణగ్రహీత)	రూ.23,28,905/- (ఇరవై మూడు లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల ఐదు రూపాయలు మాత్రమే) మరియు 27.04.2021	రూ.13,50,000/- (పదమూడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)	రూ.1,35,000/- (ఒక లక్షా ముప్పై ఐదు వేల రూపాయలు మాత్రమే)	భౌతికం
స్థిరాస్తి వివరణ : షెడ్యూల్ : ఎపి., కృష్ణాజిల్లా, ఎస్ఆర్‌ఓ మైలవరం-521230, రెడ్డిగూడెం మండలం, పటనగులూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఎస్‌సి వీధి, ఆర్.ఎస్.నం.125/2, సబ్ డివిజన్ తర్వాత ఆర్.ఎస్.నం.125/2సి, డో.నం.1-153/ఎ విస్తీర్ణం ఎసి. 0.14 సెంట్లు. బయట ఎసి. 0.33 సెంట్లు. తో అన్నీ సౌలభ్య హక్కులతో కలిపి ఆర్‌సిసి రూఫ్డ్ భవనం తో గ్రౌండ్ మరియు ఒకటవ అంతస్తులు ఉన్న హద్దులు : అంశం నం.1 : విస్తీర్ణం 150 చ.గ.లు. హద్దులు : తూర్పు : డ్రైనేజి కాలువ, దక్షిణం: బల్లి ఫ్రాన్సిస్ మరియు ఇతరుల ఆస్తి, పడమర : బస్ షెల్టర్, ఉత్తరం : పిఎన్‌జిఎస్‌వై రోడ్డు. అంశం నం.2 : విస్తీర్ణం 150 చ.గ.లు. హద్దులు : తూర్పు : ఆరేతమ్మ కాలువ, దక్షిణం: పిఎన్‌జిఎస్‌వై రోడ్డు, పడమర : కొలుసు కోన్నమ్మ స్థలం, ఉత్తరం : మిక్కిలి జాన్ స్థలం. అంశం నం.1 మరియు 2 మొత్తం 300 చ.గ.లు. సైట్ తో అందులో ప్రతిపాదిత నిర్మాణం.						
6.	10556840	శ్రీ.బండి శ్రీనివాస్, శ్రీమతి. బండి సాయిలక్ష్మి	రూ.9,41,379/- (తొమ్మిది లక్షల నలభై ఒక వేల మూడు వందల డెభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు 12.12.2022	రూ.4,85,000/- (నాలుగు లక్షల ఎనభై ఐదు వేల రూపాయలు మాత్రమే)	రూ.48,500/- (నలభై ఎనిమిది వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)	భౌతికం
స్థిరాస్తి వివరణ : నందిగామ ఎస్ఆర్‌ఓ, చందర్లపాడు మండలం, ముప్పల గ్రామ పంచాయతీ ఏరియా, ముప్పల గ్రామంలో శ్రీ.బండి శ్రీనివాస్ పేరు మీద ఉన్న వైడ్ రిజిస్ట్రార్ సేల్ డీడ్ నం.1991/2019 మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఫ్లాట్ నం.27 విస్తీర్ణం 150 చ.గ.లు., ఆర్‌సి నం.225/4, 225/5, ఎపిసిఆర్‌డిఎ ఎల్.పి.నం.28/2016, మరియు క్రింది విధమైన హద్దులు : సరిహద్దులు : తూర్పు : 40-00 అ.లు. వెడల్పు రోడ్డు 30-0 అ.లు., దక్షిణం : ఫ్లాట్ నం.26 సరిహద్దు 45-0 అ.లు., పడమర : ఇతరుల స్థలం 30-0 అ.లు., ఉత్తరం : ఫ్లాట్ నం.28 సరిహద్దు 45-0 అ.లు. ఈ సరిహద్దుల మధ్య ఓపెన్ స్థలం పరిధిలో 150-0 చ.గ.లు. లేదా 125-419 చ.మీ.లు. తో అన్నీ సౌలభ్య హక్కులు.						
7.	TCHHL08 03000100 087395	శ్రీ. దుర్గా ప్రసాద్ అంబటి, శ్రీమతి. శివమాధురి అంబటి	రూ.9,53,318/- (తొమ్మిది లక్షల యాభై మూడు వేల మూడు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే) మరియు 15.11.2022	రూ.5,60,000/- (ఐదు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే)	రూ.56,000/- (యాభై ఆరు వేల రూపాయలు మాత్రమే)	భౌతికం
స్థిరాస్తి వివరణ : అమరావతి ఎస్ఆర్‌ఓ, పెద్దకురపాడు మండలం, బలుసుపాడు గ్రామంలో శ్రీ.అంబటి దుర్గాప్రసాద్ పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.3411/2018 మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఆర్.ఎస్.నం.144బి/2(పి), ఎల్‌పి నం.23/2018/జిఎన్‌టి, సిఆర్‌డిఎ-12027(35)/12/2018, ఫ్లాట్ నం.18 విస్తీర్ణం 173-33 చ.గ.లు. మరియు క్రింది విధమైన హద్దులు : సరిహద్దులు : తూర్పు : 40 అ.లు. వెడల్పు రోడ్డు 30 అ.లు., దక్షిణం: 40 అ.లు. వెడల్పు రోడ్డు 52 అ.లు., పడమర : ఫ్లాట్ నం.09 స్థలం 30 అ.లు., ఉత్తరం : ఫ్లాట్ నం.17 స్థలం 52-1 అ.లు. ఈ సరిహద్దుల ఖాళీ స్థలం పరిధిలో 173-33 చ.గ.లు. లేదా 144-90288 చ.మీ.లు.						
8.	10147431	శ్రీ.ఏవూరి నాగరాజు (రుణగ్రహీత), శ్రీమతి. ఏవూరి ఇంద్రజ (సహ రుణగ్రహీత)	Rs.39,44,870/- & 23.09.2021	రూ.14,60,000/- (పద్నాలుగు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే)	రూ.1,46,000/- (ఒక లక్షా నలభై ఆరు వేల రూపాయలు మాత్రమే)	భౌతికం
స్థిరాస్తి వివరణ : కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రార్, సుబ్బాయిగూడెం గ్రామ పంచాయతీ మరియు గ్రామం లో ఉన్న ఆర్.ఎస్.నం.35/2ఎ1ఎ, 35/2ఎ1బి, 35/2సి1, ఎపిసిఆర్‌డిఎ విజయవాడ వైడ్ ఎల్.పి.నం.53/2016 ద్వారా ఆమోదించబడిన లే అవుట్, ఫ్లాట్ నం.203 లే అవుట్ ప్లాన్ కొలిచే 200 చ.గ.లు. ఫ్లాట్ నం.204 కొలిచే 150 చ.గ.లు., ఫ్లాట్ నం.211 కొలిచే 150 చ.గ.లు., ఫ్లాట్ నం.212 కొలిచే 200 చ.గ.లు. మొత్తం 04 ఓపెన్ ఫ్లాట్లు కొలిచే 700 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : 40-0 అ.లు. వెడల్పు రోడ్డు 70-0" అ.లు., దక్షిణం : 40-0 అ.లు. వెడల్పు రోడ్డు 90-0' అ.లు., పడమర : 40-0 అ.లు. వెడల్పు రోడ్డు 70-0" అ.లు., ఉత్తరం : ఫ్లాట్ నం.205 మరియు 210 90-0' అ.లు. పేర్కొన్న సరిహద్దుల ఖాళీ సైట్ పరిధిలో 700 చ.గ.లు. లేదా 585.29 చ.మీ.లు. తో పాటు దానికి అనుబంధమైన అన్నీ సౌలభ్య హక్కులు.						
9.	10229198	శ్రీ.కొలగాని ఏడుకొండలు (రుణగ్రహీత), శ్రీమతి. కొలగాని వీరరాగమ్మ (సహ రుణగ్రహీత)	Rs.12,70,441/- & 16.11.2021	రూ.5,75,000/- (ఐదు లక్షల డెభై ఐదు వేల రూపాయలు మాత్రమే)	రూ.57,500/- (యాభై ఏడు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)	భౌతికం
స్థిరాస్తి వివరణ : కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రార్, సుబ్బాయిగూడెం గ్రామ పంచాయతీ మరియు గ్రామంలో ఉన్న ఆర్.ఎస్.నం.35/2ఎ1ఎ, 35/2ఎ1బి, 35/2సి1, ఎపిసిఆర్‌డిఎ విజయవాడ వైడ్ ఎల్.పి.నం.53/2016 ద్వారా ఆమోదించబడిన లే అవుట్, ఫ్లాట్ నం.207 లే అవుట్ ప్లాన్ కొలిచే 248.75 చ.గ.లు. ఉన్న హద్దులు: తూర్పు : ఫ్లాట్ నం.208, దక్షిణం: ఫ్లాట్ నం.206, పడమర : 40-0 అ.లు. వెడల్పు రోడ్డు, ఉత్తరం : ఇతరుల ఆస్తి. పేర్కొన్న సరిహద్దుల ఖాళీ సైట్ పరిధిలో 248.75 చ.గ.లు. లేదా 207.97 చ.మీ.లు తో పాటు దానికి అనుబంధమైన అన్నీ సౌలభ్య హక్కులు.						
10	10124413	శ్రీ.ఎస్. కోటేశ్వరరావు, శ్రీమతి. ఎస్.పుష్పలత	రూ.20,72,293/- (ఇరవై లక్షల డెభై రెండు వేల రెండు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే) మరియు 12.10.2022	రూ.17,90,000/- (పదిహేడు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే)	రూ.1,79,000/- (ఒక లక్షా డెభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)	భౌతికం
స్థిరాస్తి వివరణ : కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట ఎస్ఆర్‌ఓ పరిధిలోని వాస్తవాయి మండలం, భీమవరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ లో శ్రీ.శంకబత్తుల కోటేశ్వరరావు పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.12939/2017 మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఆర్.ఎస్.నం.లు. 327/1బి, 2,3, 328/1(పి), 2ఎ1, 2ఎ2, 2బి మరియు 330/2ఎ(పి) మరియు 327/2 లో ఫ్లాట్ నం.115 విస్తీర్ణం ఎసి. 2.00 సెంట్లు., డి.టి.సి.పి. లేఅవుట్ నం.3217/138/2015/ఆర్3 ఆమోదం ప్రకారం తేది : 02.04.2015న రిఫరెన్స్ ఆర్.సి.నం.సిఎఫ్‌జి5-10/2013 క్రింద టిఎల్‌పి నం.141/2015/ఆర్, హద్దులు : తూర్పు : 33-0 అ.లు. వెడల్పు రోడ్డు 99-0 అ.లు., పడమర : ఫ్లాట్ నం.లు. 138,137,136 లో ఆస్తి 99-0 అ.లు., ఉత్తరం : ఫ్లాట్ నం.128లో ఆస్తి 47-0 అ.లు., దక్షిణం : ఫ్లాట్ నం.124 లో ఆస్తి 47-0 అ.లు.						
11.	10134363	శ్రీమతి. నల్లని చక్రవర్తుల సౌజన్య, శ్రీ.రాజమణికంఠ కె.	రూ.25,99,363/- (ఇరవై ఐదు లక్షల తొంభై తొమ్మిది వేల మూడు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే) మరియు 14.04.2022	రూ.18,00,000/- (పద్దెనిమిది లక్షల రూపాయలు మాత్రమే)	రూ.1,80,000/- (ఒక లక్షా ఎనభై వేల రూపాయలు మాత్రమే)	భౌతికం
స్థిరాస్తి వివరణ : షెడ్యూల్-ఎ : కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం ఉపజిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి గ్రామ పంచాయతీ ఆర్.ఎస్.నం.119/2, ఫ్లాట్ నం.4 సైట్ కొలిచే 246.8 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : 33' అ.లు. వెడల్పు రోడ్డు 40.4 అ.లు., దక్షిణం : రామకృష్ణ నగర్ 55.0 అ.లు., పడమర : ఎమ్.వి.రమణ కు చెందిన ఫ్లాట్ నం.3-40.4 అ.లు., ఉత్తరం : జిఆర్ సుబ్రమణ్యం కు చెందిన ఫ్లాట్ నం.5-55.0 అ.లు. ఈ సరిహద్దుల మధ్య పేర్కొనబడని ఉమ్మడి వాటా పరిధిలో 49.2 చ.గ.లు. లేదా 41.1 చ.మీ.లు. మొత్తం నుండి బయట కొలిచే పరిధిలో 246.8 చ.గ.లు. లేదా 206.35 చ.మీ.లు. షెడ్యూల్-బి : పైన పేర్కొన్న మొత్తం షెడ్యూల్- ఆస్తి "బాలాజీ టవర్స్" పేరు మరియు శైలిలో నిర్మించబడిన అపార్టుమెంట్లలోని రెండవ అంతస్తులో ఆ ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-1, ఉన్న హద్దులు : తూర్పు : ఈ ఫ్లాట్ మరియు ఎస్ఎఫ్-2 మధ్య ఉమ్మడి గోడ, దక్షిణం : ఓపెన్ టు స్కై మరియు కామన్ కారిడార్, పడమర : బాల్కానీ, ఓపెన్ టు స్కై, ఉత్తరం : కామన్ కారిడార్, మెట్లు. పై సరిహద్దుల మధ్య ఎస్ఎఫ్-1 కొలిచే 875 చ.అ.లు. ఫ్లింత్ ఏరియా, 150 చ.అ.లు. కామన్ ఏరియాలు, 20 చ.అ.లు. పార్కింగ్ తో అన్నీ సౌకర్యాలు, ఫిక్చర్లు, ఫిట్టింగులతో కలిపి సాధారణ సౌకర్యాలలో ఉమ్మడి హక్కులు అనగా మెట్లకేస్ తో పాటు దానికి సంబంధించిన అన్నీ సౌలభ్య హక్కులు.						
12.	TCHHL04 54000100 071861	శ్రీ.ప్రసాద్ కొట్టపల్లి, శ్రీమతి. ధనలక్ష్మి కొట్టపల్లి	రూ.30,33,305/- (ముప్పై లక్షల ముప్పై మూడు వేల మూడు వందల ఐదు రూపాయలు మాత్రమే) మరియు 11.05.2022	రూ.17,90,000/- (పదిహేడు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే)	రూ.1,79,000/- (ఒక లక్షా డెభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)	భౌతికం
స్థిరాస్తి వివరణ : మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ షెడ్యూల్-ఎ : కృష్ణాజిల్లా, విజయవాడ తూర్పు రిజిస్ట్రార్ జిల్లా, గుణదల ఎస్ఆర్‌ఓ, విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామం ఆర్.ఎస్.నం.149/7 సైట్ కొలిచే 484 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : కె.గాంధీ ఆస్తి, దక్షిణం : బి.సాంబశివరావు ఆస్తి, పడమర : ఎన్.సాంబశివరావు ఆస్తి, ఉత్తరం : గ్రామ పంచాయతీ రోడ్డు. ఈ సరిహద్దుల మధ్య పేర్కొనబడని వాటా పరిధిలో 36.00 చ.గ.లు. లేదా 30.10 చ.మీ.లు. మొత్తం నుండి బయట కొలిచే పరిధిలో 484 చ.గ.లు. లేదా 404.66 చ.మీ.లు. షెడ్యూల్-బి : పైన పేర్కొన్న మొత్తం ఎ షెడ్యూల్ ఆస్తి "సాయి కృష్ణ రెసిడెన్సీ" పేరు మరియు శైలిలో నిర్మించబడిన అపార్ట్‌మెంట్లతో గ్రౌండ్, ఒకటవ, రెండవ మరియు మూడవ అంతస్తులలోని రెండవ అంతస్తులో ఆ ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-1, ఉన్న హద్దులు : తూర్పు : బాల్కానీ మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర: ఎస్ఎఫ్-1 మరియు ఎస్ఎఫ్-2 మధ్య ఉమ్మడి గోడ, ఉత్తరం : ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-4 మరియు కామన్ కారిడార్. పై సరిహద్దుల మధ్య 2వ అంతస్తు, ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-1 కొలిచే 750 చ.అ.ల ఫ్లింత్ ఏరియా, 100 చ.అ.లు. బాల్కానీ ఏరియా, 120 చ.అ.లు. కామన్ ఏరియా, 80 చ.అ.లు. కార్ పార్కింగ్ తో అన్నీ సౌకర్యాలు, ఫిక్చర్లు, ఫిట్టింగులతో కలిపి సాధారణ సౌకర్యాలలో ఉమ్మడి హక్కులు అనగా మెట్లకేస్, కామాన్ కారిడార్, లిఫ్ట్, డ్రైనేజి, నీటితో కలిపి దానికి సంబంధించిన అన్నీ సౌలభ్య హక్కులు.						
13.	9717213	శ్రీ. రఘునాథగుప్తా అరవపల్లి, శ్రీమతి. భారతి అరవపల్లి	రూ.20,97,385/- (ఇరవై లక్షల తొంభై ఏడు వేల మూడు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు 18.07.2022	రూ.14,50,000/- (పద్నాలుగు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)	రూ.1,45,000/- (ఒక లక్షా నలభై ఐదు వేల రూపాయలు మాత్రమే)	భౌతికం
స్థిరాస్తి వివరణ : గుంటూరు జిల్లా, గుంటూరు ఎస్ఆర్‌ఓ, బోగరాలబీడు, స్టాటిపేట, 2వ లైన్, పాత వార్డు నం.3, కొత్త వార్డు నం.5, బ్లాక్ నం.12, రీ సర్వే నం. టిఎస్ నం.722/4, గుంటూరు టిఎస్.నం.722/3 లో మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఆస్తి బేరింగ్ సైట్ పరిధిలో 110 చ.గ.లు. (91.97 చ.మీ.లు.) మింజువాలె ఎసి. 6.26518 సెంట్లు. హద్దులు : తూర్పు : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు 19.6 అ.లు., పడమర : దవల మరియమ్మ టైల్డ్ ఇల్లు 21.0 అ.లు., ఉత్తరం : పులి పద్మజ ఇల్లు 21.0 అ.లు., దక్షిణం : ప్రతిపాటి తేరోజమ్మ ఇల్లు 49.6 అ.లు.						
14.	10421835	శ్రీ.వరద కోటేశ్వరరావు, శ్రీమతి. వరద లోక కళ్యాణి	రూ.9,83,782/- (తొమ్మిది లక్షల ఎనభై మూడు వేల ఏడు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) మరియు 15.11.2022	రూ.7,20,000/- (ఏడు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే)	రూ.72,000/- (డెభై రెండు వేల రూపాయలు మాత్రమే)	భౌతికం
స్థిరాస్తి వివరణ : కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట ఎస్ఆర్‌ఓ, జగ్గయ్యపేట మండలం, షేర్ ఎమడి పేట, రవికంపాడు శివారు లో ఫ్లాట్ నం.31, ఎల్.పి.నం.49/2016/విజిఎ "సిద్దార్థ టౌన్షిప్" సర్వే నం.56 లో శ్రీ.వరద కోటేశ్వరరావు పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.5689/2018 మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ సైట్ పరిధిలో ఎసి. 11.50 సెంట్లు. మరియు క్రింది విధమైన హద్దులు : సరిహద్దులు : తూర్పు : 40 అ.లు. వెడల్పు రోడ్డు-36 అ.లు., దక్షిణం : ఫ్లాట్ నం.30 లో స్థలం 50 అ.లు., పడమర : ఫ్లాట్ నం.55 లో స్థలం 36 అ.లు., ఉత్తరం : ఫ్లాట్ నం.32 లో స్థలం 50 అ.లు. ఈ సరిహద్దుల ఓపెన్ ఫ్లాట్ పరిధిలో 200 చ.గ.లు.						

వేలం వద్ద, సాధారణ ప్రజలు వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలు చేయుటకు అహ్వానించడమైనది

రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) ఈ నోటీసు ప్రచురించిన 15 రోజులలోపు మొత్తం బకాయిలను తదుపరి వడ్డీతో చెల్లించడానికి ఇక్కడ చివరి అవకాశం ఇవ్వబడింది. లేని పక్షంలో స్థిరాస్తి షెడ్యూల్ ప్రకారం విక్రయించబడుతుంది. పైన పేర్కొన్న విధంగా చెల్లించాల్సిన మొత్తం, వడ్డీ మరియు ఖర్చులు (అమ్మకపు ఖర్చుతో సహా) పైన పేర్కొన్న మొత్తాన్ని 'అధీకృత ఆఫీసర్‌కు టెండర్ చేస్తే ఇ వేలం నిలిపివేయబడుతుంది లేదా అటువంటి సురక్షితమైన రుణం, వడ్డీ మరియు ఖర్చులు చెల్లించినట్లు ఇ-వేలం తేదీకి ముందే అతని సంతృప్తికి రుజువు ఇచ్చినట్లయితే.

ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ అమ్మకానికి సంబంధించి ఏ విధమైన విధిని కలిగి ఉన్నా, అయితే, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వేలం వేయాలి, అమ్మిన ప్రవచనంలో ఆసక్తిని సంపాదించడానికి కొనుగోలుదారుడు ప్రయత్నిస్తాడు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో సూచించిన షరతులకు లోబడి ఉండవలెను మరియు తదుపరి షరతులు అనుసరించవలెను:

గమనిక : ఇ-వేలం 27.12.2023న మ.2.00గం.ల నుండి 3.00గం.ల మధ్యన ప్రతి 10 నిమిషాల పొడగింపుతో పోర్టల్ https://bankauctions.in/ ద్వారా జరుగుతుంది.

నియమాలు మరియు నిబంధనలు:

1) దిగువ షెడ్యూల్‌లో ప్రత్యేకంగా పేర్కొన్నట్లుగా క్రింది సంతకందారునికి ఉన్నంత సమాచారం మేరకు సరైనవి, కాని క్రింది సంతకందారుడు ఈ ప్రొక్లేమేషన్‌లో ఏదేని పొరపాటు, మిస్‌స్టేట్‌మెంట్ లేదా లోపానికి సమాధానం ఇవ్వరు. మొత్తం బిడ్ లేదా బిడ్డరుదారుకు ఏదేని వివాదాలు తలెత్తితే, ఆ లాట్ మళ్లీ ఒకసారి వేలం కొరకు ఉంచబడును.

2) ఆస్తిని రిజర్వు ధర కంటే తక్కువ ధరకు విక్రయించబడదు.

3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేల రూపాయాలు)

4) ఆస్తి కొనుగోలు కోసం సమర్పించిన అన్ని బిడ్‌లు పైన పేర్కొన్న విధంగా ఎర్నెస్ట్ మనీతో పాటు **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** కి అనుకూలంగా ఉండే డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అందించబడతాయి. చెల్లించవలసిన శాఖ చిరునామా: ఎన్ఆఎఫ్‌టి/ ఆర్‌టిజిఎస్/ ఐఎమ్‌పిఎస్ ద్వారా ఇఎమ్‌డి కోసం, దయచేసి ఆధీకృత అధికారిని సంప్రదించండి. వేలం సఫలీకృతంకాని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగిఇవ్వబడును.

5) ఆధికృతగల బిడ్డరుదారు బిడ్‌కు చట్టపరంగా అర్హతపొందినగా అన్నివిధాలా కల్పించిన ఏదేని లాట్ కొనుగోలుదారుగా ప్రకటించబడతారు మరియు తదుపరిగా అతని ద్వారా బిడ్ మొత్తం రిజర్వు ధర కంటే తక్కువగా ఉండరాదు. ఆఫర్‌చేసిన ధర సరిగాలేనట్లుగా స్పష్టంగా కనిపిస్తే అత్యధిక బిడ్ యొక్క క్షిణత అనుమతించుట అధీకృత అధికారి యొక్క విచక్షణ మేరకు ఉంటుంది.

6) రికార్డు అయిన కారణాల కొరకు అమ్మకంను వాయిదా వేయుట/నిలుపివేయుట అనునది 'అధీకృత అధికారి' యొక్క విచక్షణ మేరకు ఉంటుంది.

7) ఆస్తి యొక్క తనిఖీ 15.12.2023న ఉ.11 గం.ల నుండి సా.5.00గం.ల మధ్యలో చేపట్టవచ్చును.

8) కొనుగోలుదారుగా ప్రకటించబడు వ్యక్తి, సదరు డిక్లేరేషన్ తరువాత వెంటనే, కొనుగోలుచేసిన మొత్తం/బిడ్‌లో ఇరవై ఐదు శాతంను 24 గం.లలోపు **'అధీకృత అధికారి'**కి డిపాజిట్ చేయవలెను మరియు సదరు డిపాజిట్ విషయంలో విఫలమైన యెడల, ఆస్తి వెంటనే ప్రైవేట్ ట్రీటి ద్వారా తాజా వేలం/అమ్మకానికి ఉంచబడుతుంది.

9) పై విధంగా చేసిన ప్రారంభ డిపాజిట్ విషయంలో, కొనుగోలు యొక్క మిగిలిన మొత్తంను అస్తి అమ్మకం నిర్ధారణ తేది నుండి 15వ రోజున లేదా ఆలోగా అధీకృత అధికారి కొనుగోలుదారు చెల్లించవలెను, లేదా ఒకవేళ 15వ రోజు ఆదివారం లేదా ఇతర సెలవు రోజువస్తే, 15వ రోజు తరువాత మొదటి రోజున చెల్లించవలెను.

10) పైన పేర్కొన్న సమయంలో ఏదైన విఫలం చెందితే, ప్రైవేట్ ట్రీటి ద్వారా ఆస్థిని తాజాగా వేలం/విక్రయం జరుపబడును. డిపాజిట్ టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఇఎండి సహా వదులుకోవాల్సి ఉంటుంది మరియు విఫలమైన కొనుగోలుదారుడు ఆస్థి దావాలు కోల్పోవలసి ఉంటుంది.

11) ఆస్తికి సంబంధించిన **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి తెలిసినంత వరకు ఏదేని రుణాభారాలు వివరాలు: నిల్. ఆస్తికి పెట్టబడిన క్లైయింలు ఏవేని ఉన్నట్లయితే మరియు దీని స్వభావం మరియు విలువపై కలిగియున్న ఏదేని ఇతర తెలిసిన వివరాలు : లేవు. పైవి కాక ఇతరములు ఏవీలేవు.

12) ఏదైనా ఇతర వివరాల కోసం లేదా ఇ-వేలం పై ఆన్ లైన్ శిక్షణ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెసెర్స్.4 క్లోజర్, బ్లాక్ నం.605 ఎ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్-500038 దీని క్వార్డినేటర్స్- శ్రీ. అర్జిత్ కుమార్ దాస్, 8142000725, 8142000066, 8142000062 ఇ మెయిల్ : arijit@bankauctions.in మరియు **ఇ మెయిల్ ఐడి: info@bankauctions.in లేదా మనీష్ బన్సాల్, ఇ మెయిల్ ఐడి : Manish.Bansal@tatacapital.com ని సంప్రదించవచ్చు.** ఆధీకృత అధికారి ఫోన్ నెం. 8588983696, దయచేసి మీ ప్రశ్నను వాట్సప్ నెం. 9999078669 లో పంపండి.

13) 1% టిడిఎస్ వర్తింబడును మరియు గరిష్టంగా ప్రకటించిన బిడ్ మొత్తం మీద అత్యధిక బిడ్డర్ ద్వారా చెల్లించబడుతుంది. యజమాని/రుణగ్రహీత(లు) యొక్క పాన్‌లో అత్యధిక బిడ్డర్ ద్వారా పేమెంట్ చెల్లించాల్సిన అవసరం ఉంటుంది మరియు ఒక చలాన్ కాపీ మా కంపెనీకి దాఖలు చేయాల్సి ఉంటుంది.

14) పై **వివరాలకు సెక్యూర్డ్ క్రెడిటార్'స్ వెబ్‌సైట్ http://surl.li/nxgbf లో పొందుపరిచిన క్రింది లింక్‌ను చూడవచ్చు.**

15. దయచేసి **https://www.tatacapital.com/property-disposal.html** లింక్‌ని కూడా సందర్శించండి.

దయచేసి గమనించండి : టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ ఈ ఆస్తి అమ్మకం/ వేలం కోసం పేర్కొన్న వేలం భాగస్వామితో పాటు ఏ బ్రోకర్/ఏజెంట్‌ను నిమగ్నం చేయలేదు. ఆసక్తి ఉన్న పార్టీలు ఈ విషయంలో అన్ని సందేహాలు మరియు విచారణల కోసం దిగువ సంతకం చేసిన ఆధీకృత అధికారిని మాత్రమే సంప్రదించాలి.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తేది: 08.12.2023

సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

అన్నదాతకు విత్తన కష్టం

- దిష్టిబొమ్మల్లా రైతు భరోసా కేంద్రాలు
- పంట దెబ్బతిన్న వారికే రాయితీ విత్తనాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తూర్పు మండలాల్లో అన్నదాతకు విత్తన కష్టం వచ్చింది. విత్తనాలు, ఎరువులు అందించాల్సిన రైతు భరోసా కేంద్రాలు దిష్టి బొమ్మల్లా మారాయి. ఫలితంగా అన్నదాతలు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా వారు విత్తనం ధర పెంచేసి రైతులను దోచుకుంటున్నారు. అవసరం ఉన్నపుడు విత్తనం సరఫరా చేయక పోవడంతో ప్రభుత్వంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాలు ధాన్యాగారంగా ప్రసిద్ధి చెందాయి. ముఖ్యంగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, బుచ్చినాయుడుకండ్రిగ, కేవీబీపురం, సత్యవేడు, వరదయ్యపాళెం, పిచ్చాటూరు, నాగలాపురం, నారాయణ వనం తదితర మండలాల్లో రబీ సీజనులో వేలాది ఎకరాల్లో వరి పంట సాగు చేస్తారు. ఇందులో చాలా మంది తెలుగు గంగ కాలువపై ఆధారపడి సాగు చేస్తారు. అయితే ఈ ఏడాది రబీ సీజను ఆరంభంలో ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో వర్షం తక్కువగా కురిసింది. ఖరీఫ్ లో కూడా లోటు వర్షపాతం నమోదైంది. వందేళ్ల చరిత్రలో ఈ ఖరీఫ్ లో అతి తక్కువ వర్షపాతం నమోదైంది. ఈ కారణంగా కండలేరు జలాశయంలో కూడా నీటిమట్టం తగ్గి పోయింది. వర్షాభావంతో కండలేరు నీటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని... తెలుగుగంగ ఆయకట్టు రైతులు సాగు పంటలు సాగు చేయొద్దని ఆ శాఖ అధికారులు సూచించారు. ఈ నేపథ్యంలో రబీ సీజను ఆరంభమైనా తెలుగుగంగ ఆయకట్టు రైతులు వరి సాగు చేయడానికి సాహసించలేదు. ఇదే అదనుగా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. రబీ సీజను ఆరంభమైనా రైతుల అవసరాలకు తగిన విధంగా ప్రభుత్వం విత్తనాలను అందుబాటులో ఉంచలేదు. రైతు భరోసా కేంద్రాల్లో నామమాత్రంగా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచారు. రైతుల అవసరమైన విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో లేకపోవడంతో మొదట్లో కూడా రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వచ్చింది.

శ్రీకాళహస్తిలో విత్తనాల కోసం రైతులతో కిక్కిరిసిన ప్రైవేట్ అంగడి

తుపాను రాకతో....

బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ప్రభావంతో తూర్పు మండలాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఈ వర్షంతో శ్రీకాళహస్తి నీటిపారుదల శాఖ పరిధిలో 11మండలాల్లో గల 905 చెరువులు పొంగి పొర్లుతున్నాయి. ఇక కాళంగి, అరణియార్ జలాశయాలు కూడా నిండి పోయాయి. ఈ నేపథ్యంలో అన్నదాతలు సాగుకు సిద్ధమయ్యారు. అయితే వారికి అందుబాటులో విత్తనం లేదు. ఈ కారణంగా రైతులు విత్తనం కోసం ప్రైవేటు వ్యాపారుల వద్దకు క్యూ కడుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో గల ఓ వ్యాపారి గురువారం ఒక లారీ వరి విత్తనం తెప్పించారు. ఇది నాణ్యతగా ఉండటంతో విత్తనం కోసం రైతులు ఎగబడ్డారు. ఈ వ్యాపారి వద్దకు శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, కేవీబీపురం, బుచ్చినాయుడుకండ్రిగ తదితర మండలాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు తరలివచ్చారు. విత్తనం తక్కువగా ఉండటం... రైతులు పెద్ద సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. విత్తన వ్యాపారి కూడా వీరిని నియంత్రించడానికి సాధ్యం కాలేదు. విత్తనం వేయడం ఇప్పటికే ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

పంట దెబ్బతిన్న వారికే రాయితీ విత్తనాలు

విత్తనం కోసం రైతులు ఇబ్బంది పడుతున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది. మిచౌంగ్ తుఫానుతో పంట దెబ్బతిన్న వారికి మాత్రమే రాయితీ విత్తనాలు ఇవ్వడానికి వ్యవసాయశాఖ సన్నాహాలు చేస్తోంది. తుఫానుతో పంట నష్టపోయిన వారికి కేఎన్ఎం, నెల్లూరు క్రాస్ విత్తనాలు మాత్రమే రాయితీపై ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఈ రకం విత్తనాలపై రైతులు ఆసక్తి చూపడం లేదు. అయినా ఇవే ఇస్తామని ప్రభుత్వం మొండిగా చెబుతోంది. ఈ కారణంగా అన్నదాతలు విత్తనం కోసం ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి అన్నదాతలకు రాయితీపై నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రాల ద్వారా సరఫరా చేయాల్సి ఉంది.

మద్యం మత్తులో కొడుకును చంపిన తండ్రి

- రంగారెడ్డి జిల్లాలో సంఘటన

ప్రజాశక్తి - మంత్రాలయం (కర్నూలు జిల్లా)

మద్యం మత్తులో ఒక వలస కార్మికుడు సొంత కొడుకును చంపిన సంఘటన తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం బూదూరు గ్రామానికి చెందిన లతమ్మకు జిల్లాలోని సి.బెళగల్ మండలం రంగాపురం గ్రామానికి చెందిన శివతో వివాహం జరిగింది. వీరికి ముగ్గురు సంతానం. ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడ బిడ్డ ఉన్నారు. బతుకుదెరువు కోసం తెలంగాణాకు వెళ్లారు. రంగారెడ్డి జిల్లాలోని అమీర్‌పేటలో నివసిస్తున్నారు. బుధవారం రాత్రి చిన్న కుమారుడు సంజు (3)ను తండ్రి శివ తాగిన మైకంలో కొట్టి చంపినట్లు బంధువులు తెలిపారు. వలస వెళ్లిన శివ వివాహేతర సంబంధం పెట్టుకొని భార్య, పిల్లలను వేధింపులకు గురి చేస్తూ తన కుమారుని చంపాడని పేర్కొన్నారు. మహేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

మల్లన్న సన్నిధిలో దేవదాయ శాఖ మంత్రి

ప్రజాశక్తి - శ్రీశైలం

కార్తీక మాసం సందర్భంగా శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. ముందుగా వీరు దేవస్థానం అతిథి గృహం వద్దకు చేరుకోగానే రెవెన్యూ అధికారులు, పోలీసులు, దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. ఆ తర్వాత స్వామి అమ్మ వార్ల దర్శనార్థమై ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్నారు. మంత్రికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు, వేద పండితులు సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు.

మనస్తాపంతో కౌలు రైతు మృతి

ప్రజాశక్తి-మండవల్లి (ఏలూరు జిల్లా)

ఆరు కాలాలు శ్రమించి పండించిన పంట తుపాన్ ప్రభావంతో నీట మునిగిందని మనస్తాపంతో కౌలు రైతు మృతి చెందిన సంఘటన గురువారం పెరికగూడెంలో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం పెరికేగూడెం గ్రామానికి చెందిన బోయిన జయరాజు(44) సుమారు రెండున్నర ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. అతనికి ఇరువురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటను పండించాడు. అయితే తుపాను ప్రభావంతో కురిసిన వర్షానికి పనలపై ఉన్న రెండున్నర ఎకరాల పంట పూర్తిగా నీట మునిగింది. దీంతో మనస్తాపానికి గురై పొలం గట్టు మీదే పడి మనస్తాపంతో మృతిచెందాడు. తోటి రైతులు హుటాహుటిన జయరాజు వద్దకు వైద్యశాలకు తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

15న పలాసలో సిఎం పర్యటన

ప్రజాశక్తి - పలాస (శ్రీకాకుళం జిల్లా)

ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 15వ తేదీన శ్రీకాకుళం జిల్లాలో పలాసలో పర్యటించనున్నట్లు రాష్ట్ర పశు సంవర్థకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు వెల్లడించారు. పలాసలోని 200 పడకల ఆస్పత్రి, కిడ్నీ పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించనున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే బహిరంగ సభలో సిఎం ప్రసంగిస్తారని తెలిపారు. సిఎం పర్యటన నేపథ్యంలో హెలీప్యాడ్ స్థలం, బహిరంగ సభ ప్రాంతాలను కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, ఎస్పి జి.ఆర్ రాధికతో కలిసి గురువారం పరిశీలించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. బహిరంగ సభ ప్రాంగణంలో వాహనాల పార్కింగ్, విఐపి గ్యాలరీ ఏర్పాటు చేయాలని చెప్పారు. హెలీప్యాడ్‌ను సిద్ధం చేస్తున్న లేఅవుట్‌లో విద్యుత్ స్తంభాలను తొలగించి, సిఎం పర్యటన అనంతరం తిరిగి ఏర్పాటు చేయాలని కలెక్టర్ విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి నుంచి బహిరంగ సభ నిర్వహించే కాశీబుగ్గ రైల్వే మైదానం వరకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పలాస ఆర్‌డిఒ భరత్ నాయక్, కాశీబుగ్గ డిఎస్‌పి నాగేశ్వర్‌రెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఇ జాన్ సుధాకర్, ఇఇ సత్యనారాయణ, ఇపిడి సిఎల్ ఎస్ఇ ఎన్.కృష్ణమూర్తి, డిపిఒ రవికుమార్ పాల్గొన్నారు.

9 నుంచి నన్నయలో వెయిట్ లిఫ్టింగ్ క్రీడా పోటీలు

- 11 రాష్ట్రాల నుంచి రానున్న వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు
- నన్నయ యూనివర్సిటీ విసి ఆచార్య కె. పద్మరాజు వెల్లడి

ప్రజాశక్తి - రాజగనగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో డిసెంబర్ 9 నుంచి 12వ తేదీ వరకూ సౌత్ అండ్ వెస్ట్ జోన్స్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్ షిప్ 2023 - 24 నిర్వహిస్తున్నామని విసి ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. గురువారం యూనివర్సిటీలో వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ కు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ప్రతిష్టాత్మకంగా ఈపోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎపి, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, గోవా వంటి ప్రాంతాలలోని సుమారు 90 యూనివర్సిటీల నుంచి మెన్ టీమ్స్, 80 యూనివర్సిటీల నుంచి ఉమెన్ టీమ్స్ పాల్గొంటాయని చెప్పారు. నన్నయ విశ్వవిద్యాలయంలో తొలిసారిగా నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయ స్థాయి జాతీయ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలన్నారు. 9న యూనివర్సిటీ మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యే ఈ పోటీల్లో మంత్రులు ఆర్‌కె.రోజా, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, తానేటి వనిత, ఎంపి మార్గాని భరత్ రామ్, ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా, ఎపి స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఎపి వైస్ ఛైర్మన్, ఎండి పి.ధ్యానచంద్ర, సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్.రాజు, జెఎన్‌టియుకె విసి ప్రొఫెసర్ జివిఆర్.ప్రసాదరాజు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా గవర్నింగ్ బాడీ మెంబర్, అర్జున అవార్డీ నీలంశెట్టి లక్ష్మి, వెయిట్ లిఫ్టింగ్ ఒలింపియన్ ఎంవి.మాణిక్యాలు, తదితరులు పాల్గొంటారని తెలిపారు.

తుపానులోనూ వర్షం కరువే..!

- అనంతను తాకని మిచౌంగ్ తుఫాన్
- రాష్ట్రమంతటా వర్షాలు
- ఉమ్మడి అనంతపురం జిల్లాలో పడని వాన

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

మిచౌంగ్ తుఫాను రాష్ట్రం మొత్తాన్ని వణికించింది. తుఫాన్ దెబ్బకు గత మూడు రోజులుగా అంతటా అపారమైన నష్టం సంభవించింది. కాని ఉమ్మడి అనంతపురం జిల్లాపై మాత్రం దీని ప్రభావం లేదు. మేఘాలు కమ్ముకుని రావడం అంతలోనే గాలి వేగానికి కొట్టుకుపోవడం కనిపించింది. అప్పుడప్పుడు, అక్కడక్కడ కొద్దిపాటి చిరుజల్లులు మాత్రమే పడ్డాయి. తుఫాన్‌లో సైతం వర్షం కరువు అవడంపై రైతులు తీవ్ర నిర్వేదాన్ని వ్యక్తం చేస్తున్నారు.

డిసెంబర్ 1వ తేదీ నుంచి తుఫాన్ నేపథ్యంలో రాష్ట్రం అంతటా వర్షాలు అన్ని చోట్లా వర్షాలు పడుతున్నాయి. వానల ఉధృతికి పలు నగరాలు జలమయం అయ్యాయి. పంటలు చాలా వరకు నష్టం వాటిల్లాయి. మూడు రోజుల పాటు వర్షం జనజీవనాన్ని స్తంభింపజేసింది. అక్కడ పరిస్థితి అలా ఉంటే అనంతపురం, సత్యసాయి జిల్లాలో చినుకు జాడలేదు. ఒక్క ఎన్‌పికుంట మండలంలో మాత్రమే ఒక మోస్తరు వర్షపాతం తుపాను ప్రభావం కారణంగా పడిందని చెప్పవచ్చు.

పడని వాన

ఈ ఏడాది సీజన్ ప్రారంభం నుంచే వర్షాభావం జిల్లాలో నెలకొంది. ఖరీఫ్, రబీ రెండు సీజన్లలోనూ వర్షాభావం వెంటాడుతుండటంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ తరుణంలో మిచౌంగ్ తుఫాను ప్రభావంతోనైనా వర్షాలొస్తాయని రైతులు భావించారు. రాష్ట్రమంతటా వర్షం పడినప్పటికీ ఉమ్మడి అనంతపురం జిల్లాలో వాన పడలేదు. డిసెంబరు ఒకటి నుంచి ఇప్పటి వరకు చూస్తే అనంతపురం జిల్లాలో సగటున 1.1 మిల్లీమీటర్లు మాత్రమే వర్షపాతం నమోదయ్యింది. అది కూడా ఆత్మకూరు మండలం పరిధిలో 8.6 మిల్లీమీటర్లు, తాడిపత్రి పరిధిలో 6.5 మిల్లీమీటర్లు, పెద్దపప్పూరు మండలంలో 6.5 మిల్లీమీటర్లు, యల్లనూరు మండలంలో 4.9 మిల్లీమీటర్లు మాత్రమే నమోదయింది. తక్కిన చోట్ల చినుకుజాడలేదు. సత్యసాయి జిల్లాలో సగటున 4.7 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది. అందులో గరిష్టంగా నంబులపూలకుంట మండలంలోనే వర్షపాతం నమోదయింది. 5వ తేదీన 47.8 మిల్లీమీటర్లు నమోదవగా 6వ తేదీన 0.5 మిల్లీమీటర్లు నమోదయింది. మొత్తంగా ఈ మండలం పరిధిలోనే ఈ ఐదు రోజుల్లో పడిన వర్షపాతం 51.5 మిల్లీమీటర్లు. ఆ తరువాత తలుపులలో 18.7 మిల్లీమీటర్లు, గాండ్లపెంటలో 18.1 మిల్లీమీటర్లు పడింది. ఈ మూడు మండలాల్లోనే తుఫాను ప్రభావం కొంత కనిపించింది. తక్కిన మండలాలు వర్షపాతం నమోదవలేదు.

ఏడాది మొత్తంగా 30 శాతానికిపైగా లోటు

అనంతపురం జిల్లాలో జూన్ నుంచి ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం 453 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా, 288.7 మిల్లీమీటర్లు మాత్రమే నమోదయింది. సాధారణం కంటే 36.2 శాతం ఈ ఏడాది వర్షపాతం లోటుంది. 31 మండలాలు అనంతపురం జిల్లా పరిధిలో ఉంటే 24 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. సత్యసాయి జిల్లాలో సాధారణ వర్షపాతం 521.5 మిల్లీమీటర్లు అయితే ఇప్పటి వరకు నమోదయిన వర్షపాతం 360.7 మిల్లీమీటర్లు. అంటే సాధారణం కంటే 30 శాతం వర్షపాతం లోటుంది. 32 మండలాలకుగానూ 25 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. రెండు ప్రాంతాల్లోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ప్రభుత్వం ఇప్పటికే కరువు మండలాలను ప్రకటించింది. రబీలోనూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో కరువు పరిస్థితులే నెలకొన్నాయి. ప్రభుత్వం కరువు మండలాలను అయితే ప్రకటించిది గానీ ఇంత వరకు ఎలాంటి సహాయక చర్యలూ చేపట్టలేదు. దీనిపై రైతుల నుంచి తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం అవుతోంది. కరువు మండలాల ప్రకటనతో ప్రభుత్వం మిన్నకుండిపోకుండా సహాయక చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని సిపిఎం, రైతుసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థులు ఆధునికత వైపు దృష్టి సారించాలి

- జాతీయ సదస్సులో పలువురు వక్తలు

ప్రజాశక్తి-మదనపల్లి (అన్నమయ్య జిల్లా)

ఇంజినీరింగ్ విద్యార్థులు ఆధునికత వైపు దష్టి సారించి భవిష్యత్తుకు బాటలు వేసుకుని విద్య నభ్యసించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ ఫర్ లెర్నింగ్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వనతో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, అతిథులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ముందుగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఇఇఇ వారి సహకారంతో మా కళాశాలలో ఈ అంతర్జాతీయ సదుస్సును నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి తైవాన్ లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, అకాడెమియా సినికా, ప్రొఫెసర్ డాక్టర్ వెన్-లియాంగ్ హ్వాంగ్, జర్మనీలోని ఈస్ట్‌బవేరియన్ టెక్నికల్ యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అంబర్గ్‌వైడెన్, ఎలక్ట్రికల్ విభాగం ఇంజినీరింగ్, మీడియా, కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ టట్యానా ఇవనోవ్నా, జపాన్‌లోని గకుషుయిన్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ యుకారి శిరోటా, క్యాంపస్ హాగెన్‌బర్గ్‌లోని యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అప్పర్ ఆస్ట్రియా ప్రొఫెసర్ డాక్టర్ పీటర్ బర్గ్‌స్టాలర్, స్విట్జర్లాండ్ లోని విశ్వవిద్యాలయం అప్లైడ్ సైన్సెస్ ప్రొఫెసర్ డాక్టర్ సెడ్రిక్ బోర్నాండ్ యుఎస్‌లోని యూనివర్శిటీ ఆఫ్ మెంఫిస్ గణితశాస్త్ర ప్రొఫెసర్ ప్రొఫెసర్ డాక్టర్ రాబర్ట్ కోజ్మా, ప్రొఫెసర్ సంఘమిత్ర బంద్యోపాధ్యాయ, మెషిన్ ఇంటెలిజెన్స్ యూనిట్ డైరెక్టర్, ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్, కోల్‌కతా ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారని పేర్కొన్నారు. మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్‌లో పనిచేస్తున్న అకాడెమియా, పరిశ్రమలకు చెందిన పరిశోధకులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలను వారి అప్లికేషన్‌లను ఒకచోట చేర్చడానికి ఒక ప్రధాన అంతర్జాతీయ సమావేశంకు నాందిగా ఈ కార్యక్రమంను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తాజా రచనలు, పరిశోధన ఫలితాలను ప్రదర్శించడానికి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సాఫ్ట్-కంప్యూటింగ్, ఇంటెలిజెంట్ సిస్టమ్స్, పర్సెప్షన్, కాగ్నిటివ్ సైన్స్, సైకాలజీ, డేటా అనాలిసిస్, ఐఒటికి సంబంధించిన వివిధ సబ్జెక్టులపై ప్రత్యేక సెషన్‌లు ఈ కాన్ఫరెన్స్‌లో ఉంటాయని తెలిపారు. ప్రొఫెసర్ డాక్టర్ వెన్-లియాంగ్ హ్వాంగ్, జర్మనీ మాట్లాడుతూ ఇలాంటి అంతర్జాతీయ సదస్సులు ప్రపంచంలో జరుగుతున్న నూతన పరిశోధనలను అందరికి పరిచయం చేయడానికి ఉపయోగపడుతాయన్నారు. సాంకేతిక రంగంలో ఉండే అనేక మంది పరిశోధకులు ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలు చేస్తున్నారని, మెషిన్ లెర్నింగ్‌తో మొదలుకొని, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలలో దిన దినాభివద్ధి జరుగుతున్నాయని చెప్పారు. టెక్నాలజీ పరంగా ఎంతో ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. పరిశోధన పత్రాలు ప్రఖ్యాతి పొందిన ఐఇఇఇలో ప్రచురణ చేయడం వారి కెరీర్‌కు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సమావేశంలో పాల్గొన్న ఎంతో మంది పరిశోదలకులు వారి పరిశోధన పత్రాలు ఇక్కడ ప్రదర్శించడం, వారి ఆలోచనలను అందరితో పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ డాక్టర్ నిధ్యా, డీన్ డాక్టర్ గౌతమ్ చక్రవర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)
గాంధీ చౌక్ బ్రాంచ్, తెనాలి, గుంటూరు జిల్లా

బంగారు నగల వేలం ప్రకటన

దిగువ పేర్కొనబడిన ఖాతాదారులకు నోటీసులు పంపినప్పటికీ ఖాతరు చేయని కారణంగా బకాయి వసూలు నిమిత్తం బ్యాంక్ నిబంధనలు ప్రకారం **ది.16-12-2023, శనివారం, సా॥ 04.00 గం॥లకు** ఖాతాదారు ఋణం పొందిన **బ్యాంక్ శాఖ ఆవరణములో వేలం వేసి మా బాకీని** చెల్లించు కొందుమని ఈప్రకటన ద్వారా తెలియ పరచడమైనది. వేలంలో పాల్గొనదలచిన వారు **తేది.15-12-2023, సాయంత్రం గం.04-00 లలోపు ధరావత్తు** చెల్లించవలెను.

వ.సం	ఖాతా నెం.	లోన్ తేది	ఖాతాదారుల పేర్లు	తేది.02-12-2023 నాటికి బకాయి	స్థూల బరువు గ్రా॥
1.	75710600001968	19-08-2020	దుర్గా ప్రసాద్ వాశిమల్ల	1,27,993/-	31.00
2.	75710500001149	24-09-2020		58,031/-	15.80

షరతులు & నిబంధనలు : 1) హెచ్చుపాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొంద వలెను. 2) ఏవిధమైన కారణం చూపకనే షరతులు మార్చుకొనుటకు గాని, వాయిదా వేయుటకు గాని, వేలం ఆపుటకు గాని, రద్దు చేయుటకు గాని బ్యాంక్ వారికి పూర్తి అధికారంకలదు. 3) అడ్రస్సు నిర్ధారించు ఆధార్ కార్డుకాపీని గాని, పాన్‌కార్డు కాపీని గాని జతపరచవలెను. 4) ఈ ఖాతాదారు మరణించిన యెడలవారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియపరిచినట్లుగా భావించవలెను. 5) అప్పు నోటీసులు అందని వారు & తిరస్కరించిన వారు ఈ ప్రకటనను తుది నోటీసుగా భావించి వేలం తేదిలోగా సొమ్ము చెల్లించవలెను. 6) ఈ ప్రకటన ఖర్చు ఇందులో కనబరచిన వారే భరించవలెను.

తేది : 07-12-2023 సం/-అధీకృత అధికారి

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
గవర్నర్‌పేట-1 బ్రాంచి-34640
డి.నెం.33-21-23, మంజు టవర్స్, ఐకాన్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, సీతారామ్‌పురం, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1)}

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట UBI-1 బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1) శ్రీ మైలవరపు రవికిషోర్ (అప్లికెంట్), తండ్రి: కృష్ణమూర్తి,** ఫ్లాట్ నెం.204, కాకతీయ టవర్స్, ఆర్.యస్.నెం.657/3, సమీప డోర్ నెం.6-123, రైతుపేట, నందిగామ, కృష్ణా జిల్లా-521185. **2) శ్రీమతి మైలవరపు నాగ తులసి (కో-అప్లికెంట్),** ఫ్లాట్ నెం.204, కాకతీయ టవర్స్, ఆర్.యస్.నెం.657/3, సమీప డోర్ నెం.6-123, రైతుపేట, నందిగామ, కృష్ణా జిల్లా-521185. వారు చెల్లించవలిసిన బకాయిమొత్తం **రూ.20,04,302/- (అక్షరాల ఇరవై లక్షల నాలుగు వేల మూడు వందల రెండు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ సదరు నోటీసు తేదీనుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.30.08.2023 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**
ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8 ప్రకారము **02-12-2023 తేదీన** దిగువ పేర్కొన్న **ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ముఖ్యంగా ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ లావాదేవీలైనా **బకాయిమొత్తం రూ.20,04,302/- (అక్షరాల ఇరవై లక్షల నాలుగు వేల మూడు వందల రెండు రూపాయలు మాత్రమే)** మరియు భవిష్య వడ్డీ & ఇతర ఆకస్మిక చార్జీలు మొ॥ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట UBI-1 బ్రాంచి** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.

స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, నందిగామ సబ్ రిజిష్ట్రార్ యొక్క లిమిట్స్, కృష్ణా జిల్లా, నందిగామ నగర పంచాయతీ, కృషి కాలేజీ రోడ్డు, సమీప డోర్ నెం.6-123, ఆర్.యస్.నెం.657/3 నందు 484.00 చ॥గ॥ మొత్తం విస్తీర్ణములో నిర్మించిన "కాకతీయ టవర్స్" రెండవ అంతస్తులో 980.0 చ॥అ॥ ప్లింత్ & బాల్కనీ ఏరియా, కామన్ ఏరియా మరియు 60 చ॥అ॥ కార్ పార్కింగ్ ఏరియా కలిగిన రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.204 మరియు అవిభాజ్యపు మరియు అనిర్ధిష్టపు భాగమైన 22.0 చ॥గ॥ల స్థలముతో సహా యావదాస్తి. **అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు:** మువ్వా శేషగిరి రావు యొక్క ఇల్లు మరియు స్థలము; **దక్షిణం:** నల్లని సత్యనారాయణ యొక్క ఇల్లు మరియు స్థలము; **పడమర:** బజారు; **ఉత్తరం:** రావూరి అరుణ యొక్క స్థలము. **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు:** శూన్యాకాశము; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** ఉమ్మడి వరండా; **ఉత్తరం:** శూన్యాకాశము.

తేది : 02-12-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశము : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
గవర్నర్‌పేట-1 బ్రాంచి-34640
డి.నెం.33-21-23, మంజు టవర్స్, ఐకాన్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, సీతారామ్‌పురం, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1)}

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట UBI-1 బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1) శ్రీ కుంటముక్కల కృష్ణయ్య (అప్లికెంట్), తండ్రి: లక్ష్మయ్య,** ఆర్.యస్.నెం.657/3, డి.నెం.6-123, ఫ్లాట్ నెం.101, ఫస్ట్ ఫ్లోర్, కాకతీయ టవర్స్-2, రైతుపేట, నందిగామ, కృష్ణా జిల్లా-521185. **2) శ్రీమతి కుంటముక్కల అనూరాధ (కో-అప్లికెంట్), భర్త: కుంటముక్కల కృష్ణయ్య,** ఆర్.యస్.నెం.657/3, డి.నెం.6-123, ఫ్లాట్ నెం.101, ఫస్ట్ ఫ్లోర్, కాకతీయ టవర్స్-2, రైతుపేట, నందిగామ, కృష్ణా జిల్లా-521185 వారు చెల్లించవలిసిన బకాయిమొత్తం **రూ.24,15,015.57/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల పదిహేను వేల పదిహేను రూపాయలు మరియు యాభై ఏడు పైసలు మాత్రమే)** మరియు వడ్డీ సదరు నోటీసు తేదీనుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.31.08.2023 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**
ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8 ప్రకారము **02-12-2023 తేదీన** దిగువ పేర్కొన్న **ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమాలముగా తెలియజేయడమైనది.
ముఖ్యంగా ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ లావాదేవీలైనా **బకాయిమొత్తం రూ.24,15,015.57/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల పదిహేను వేల పదిహేను రూపాయలు మరియు యాభై ఏడు పైసలు మాత్రమే)** మరియు భవిష్య వడ్డీ & ఇతర ఆకస్మిక చార్జీలు మొ॥ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట UBI-1 బ్రాంచి** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.

స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, నందిగామ సబ్ రిజిష్ట్రార్ యొక్క లిమిట్స్, కృష్ణా జిల్లా, నందిగామ నగర పంచాయతీ, కృషి కాలేజీ రోడ్డు, సమీప డోర్ నెం.6-123, ఆర్.యస్.నెం.657/3 నందు 484.00 చ॥గ॥ మొత్తం విస్తీర్ణములో నిర్మించిన "కాకతీయ టవర్స్" మొదటి అంతస్తులో 980.0 చ॥అ॥ ప్లింత్ & బాల్కనీ ఏరియా, కామన్ ఏరియా మరియు 60 చ॥అ॥ కార్ పార్కింగ్ ఏరియా కలిగిన రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.101 మరియు అవిభాజ్యపు మరియు అనిర్ధిష్టపు భాగమైన 22.0 చ॥గ॥ల స్థలముతో సహా యావదాస్తి. **అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు:** మువ్వా శేషగిరి రావు యొక్క ఇల్లు మరియు స్థలము; **దక్షిణం:** నల్లని సత్యనారాయణ యొక్క ఇల్లు మరియు స్థలము; **పడమర:** బజారు; **ఉత్తరం:** రావూరి అరుణ యొక్క స్థలము. **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** శూన్యాకాశము; **ఉత్తరం:** శూన్యాకాశము.

తేది : 02-12-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశము : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ADITYA BIRLA CAPITAL — ప్రొటెక్టింగ్ ఇన్వెస్టింగ్ ఫైనాన్స్ అడ్వైసింగ్
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: ఇండియన్ రేయాన్ కాంపౌండు, వెరవల్, గుజరాత్-362266.
బ్రాంచి ఆఫీసు: ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్, 39-10-10, 1వ అంతస్తు, దత్తా సాయి వేమూరి టవర్స్, ఎం.జి.రోడ్డు, లబ్బీపేట్, విజయవాడ-520010

అనుబంధం 4
స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) చూడండి)

ఏదైతే, క్రింది సంతకందారు **దిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, చెల్లింపు/ రియలైజేషన్ తేది నాటికి డిమాండ్ నోటీసు తేది నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతోకలిపి సదరు నోటీసు స్వీకరణ 60 రోజుల్లోగా నోటీసుపేర్కొన్న మొత్తం **18.09.2023** నాటికి **రూ.60,62,354.88 (రూపాయలు అరవైలక్షల అరవైరెండువేల మూడువందల యాభైనాలుగు&** ఎనభైఎనిమిది పైసలు మాత్రమే)లను చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ తాకట్టుదారులుగా మెసర్స్ కెఎస్ ఎంటర్‌ప్రైజెస్, **శ్రీ.కళాకోటి బోయజు, శ్రీమతి మంచాల సమధానం, శ్రీమతి కళాకోటి స్వరూప రాణి, శ్రీమతి సారాగ్రేస్ కళాకోటి, శ్రీ.మంచాల శ్రీను** వారిని కోరుతూ **తేది.27.09.2023**నాటి **డిమాండ్ నోటీసును** జారీచేశారు.
రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు సదరు నోటీసు పంపినప్పటికిను తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతోసహా పూర్తి నోటీసు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13 యొక్కఉప-సెక్షన్ (4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని వివరించిన ఆస్తిని **7 డిసెంబర్, 2023**న **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఏదేని లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెల్లింపు/ రియలైజేషన్ తేది నాటికి డిమాండ్ నోటీసు తేది నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతోకలిపి **రూ.60,62,354.88 (రూపాయలు అరవైలక్షల అరవైరెండువేల మూడువందల యాభైనాలుగు & ఎనభైఎనిమిది పైసలు మాత్రమే)**లను చెల్లించుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులోఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్(8) నియమాల ప్రకారం రుణగ్రహీతల శ్రద్ధను కోరుతున్నారు.

తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ

మంగళగిరి, మంగళగిరి సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా వద్దగల అసెస్‌మెంట్ నెం.1023015073, డోర్ నెం.5-589, డిమర్కేషన్ నెం.209/బి3 గల తరువాత నిర్మించిన అందులోని ఆర్‌సిసి బిల్డింగ్‌తోసహా సైట్ యొక్క 96.8చ.గ.లు లేదా 81.312చ.మీ.ల విస్తీర్ణపు ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు:** దారి, **దక్షిణం:** గడ్డం ప్రసాద్ ఆస్తి, **పడమర:** రావూరి దేవదాస్ ఆస్తి, **ఉత్తరం:** పెరిపోగు అంకమ్మ, రఘు, దాసు, యాకుబ్ యొక్క మిగిలిన ఆస్తి.

తేది: 07-12-2023, **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్** తరపున
ప్రదేశం: గుంటూరు **అధీకృత అధికారి**
LAN: ABFLVJWLAP0000070813, ABFLVJWLAP0000095873 & ABVJWLAP000000535653 **9686701466**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జిల్లా కలక్టరు వారి కార్యాలయము, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
ఫారం నెం. VI (ఎ)
(2013వ సంవత్సరం 30వ చట్టం భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్(1) ననుసరించి)

ప్రాధమిక ప్రకటన

రి.క. నెం. 504/2023/LA-Land Matters **తేది.30-11-2023**

ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనముకై అనగా **నవరత్నాలు - పేదలందరికీ ఇల్లు** పథకము ద్వారా కేటాయించిన ఇండ్ల స్థలములలోకి రోడ్డు మార్గము ఏర్పాటు చేయుట కొరకు భూమి కావలసియున్నదని శ్రీయుత కలెక్టరు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం వారు భావించినందున 2013వ సంవత్సరం 30వ చట్టం భూసేకరణ పునరావాసం, పున:స్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలను అనుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలంగా నోటీసు జారీ చేయబడినది.
2018 భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టం (2018 లోని 22వ చట్టం) ద్వారా సవరించబడిన విధంగా 2013 భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టం (2013 లో 30వ చట్టం) సెక్షన్ 10ఎ ప్రకారం సామాజిక ప్రభావ అంచనా ప్రకటనకు మినహాయింపు ఇవ్వడమైనది.
ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియు లేవు.
కలెక్టరు పశ్చిమగోదావరి జిల్లా వారు పైన పేర్కొన్న చట్టంలో సెక్షన్ 12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి శ్రీ సబ్ కలెక్టర్, నరసాపురం వారికి, వారి సిబ్బందికి మరియు వారి పనివారలకు ఈ భూముల భూసేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.
చట్టంలోని 11(4) విభాగం క్రింద కలెక్టరు పూర్వ ఆమోదం లేకుండా అట్టి ప్రకటనను ప్రచురించిన తేదీ నుండి ఏదేని లావాదేవీ లేదా ఏదేని భూమి యొక్క లావాదేవీలు కారణం అంటే అమ్మకం / కొనుగోలు మున్నగునవి లేదా అట్టి భూమిపై ఏవేని తాకట్టులను సృష్టించడం ఏ వ్యక్తి చేయరాదు.
పై చట్టం సెక్షన్ 15 ను అనుసరించి భూసేకరణపై ఏవిధమైన అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధిత వ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా శ్రీ జిల్లా కలెక్టరు, పశ్చిమగోదావరి, భీమవరం / శ్రీ సబ్ కలెక్టర్, నరసాపురం వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూల్

మండలం: ఆచంట **గ్రామము: వల్లూరు**

క్రమ సంఖ్య	సర్వే నెం.	మొత్తం విస్తీర్ణం య.సెం.లలో	భూసేకరణ చేయు విస్తీర్ణం య.సెం.లలో	సంబంధిత ఆసామీ పేరు మరియు చిరునామా	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు, కట్టడములు మరియు ఇతరముల వివరములు
1	118/1B	0.23	0.04	శ్రీమతి నేలపూడి శ్రీలక్ష్మి భర్త: దామోదరరావు	119	118/5	118/11	26	లేవు
2	118/4A	0.075	0.01		119	118/3A, 3B	118/3B	118/11	
3	118/11B	0.065	0.01		119	118/9	118/4A	118/1	
	మొత్తము:		0.06						

సం/- **శ్రీమతి పి.ప్రశాంతి,** జిల్లా కలెక్టర్, పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం

324 హైకోర్టు జడ్జీ పోస్టులు ఖాళీ

- సత్వరమే భర్తీ చేయండి: బ్రిట్టాస్

న్యూఢిల్లీ: దేశంలో 324 హైకోర్టు న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాజ్యసభలో సిపిఐ(ఎం) సభ్యులు జాన్ బ్రిట్టాస్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి ఈ విషయం తెలియజేశారు. దేశంలోని వివిధ మొత్తం మంజూరైన న్యాయమూర్తుల పోస్టులు 1114 కాగా, ప్రస్తుతం 790 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నట్లు కేంద్రం అందించిన గణాంకాలు చెబుతున్నాయి. పైగా, 324 ఖాళీ పోస్టుల్లో 198 ఖాళీల భర్తీకి వివిధ హైకోర్టు కొలీజియంలు ఇంకా సిఫారసులు చేయలేదు.దాదాపు 30 శాతం న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల న్యాయవ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతోంది. దేశంలో లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నప్పుడు చాలా ఖాళీలు ఉన్నాయి. అందువల్ల ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టుల భర్తీకి తక్షణమే చర్యలు తీసుకోవాలని జాన్ బ్రిట్టాస్ కోరారు

జాతీయ విద్యా సంస్థల్లో 13.6 వేల డ్రాపౌట్స్

- అందరూ ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి విద్యార్థులే

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గత ఐదేళ్లలో దేశంలోని వివిధ సెంట్రల్ యూనివర్శిటీలు, ఐఐటీలు, ఐఐఎంల నుంచి 13,626 మంది డ్రాపౌట్ అయ్యారని కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి సుభాష్ సర్కార్ తెలిపారు. వీరంతా ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి విద్యార్థులు అని వెల్లడించారు. బిఎస్‌పి ఎంపి రితేష్ పాండే అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి ఈ మేరకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన 13,626 మందికి పైగా విద్యార్థులు గత ఐదేళ్లలో సెంట్రల్ యూనివర్శిటీలు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీలు), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎంలు)లో చదువుతున్న కోర్సుల నుంచి డ్రాపౌట్ అయ్యారు. డ్రాపౌట్ అయిన వారిలో ఒబిసిలు 6,825, ఎస్‌సిలు 3,680, ఎస్‌టిలు 3,121 మంది విద్యార్థులు ఉన్నారు.

కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో గత ఐదేళ్లలో 4,596 మంది ఓబీసీ విద్యార్థులు, 2,424 మంది ఎస్సీ విద్యార్థులు, 2,622 మంది ఎస్టీ విద్యార్థులు చదువు మానేసినట్లు

ప్రభుత్వం అందించిన డేటా వెల్లడించింది. ఐఐటీలకు సంబంధించి డ్రాపౌట్‌ల సంఖ్య 2,066 ఓబీసీ విద్యార్థులు, 1,068 ఎస్సీ విద్యార్థులు, 408 ఎస్టీ విద్యార్థులు. అదేవిధంగా, ఐఐఎంలలో గత ఐదేళ్లలో వరుసగా 163 మంది ఒబిసి, 188 మంది ఎస్‌సి, 91 మంది ఎస్‌టి విద్యార్థులు డ్రాప్ అవుట్ అయ్యారు. ఎంపి రితేష్ పాండే నేషనల్ లా యూనివర్శిటీలలో డ్రాపౌట్‌ల డేటాను కూడా కోరగా, కేంద్ర ప్రభుత్వం ఎన్‌ఎల్‌యులు రాష్ట్ర విశ్వవిద్యాలయాలు అని, అందువల్ల ఆ విషయంపై ఎటువంటి డేటా లేదని పేర్కొంది.

2023లో ముంబాయి, ఢిల్లీ, మద్రాస్‌లోని ఐఐటిలలో విద్యార్థుల వరుస ఆత్మహత్యల తరువాత కుల ఆధారిత వివక్ష గురించి ఈ విశ్వవిద్యాలయాల్లోని వందలాది మంది ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి విద్యార్థులు బయటపడుతున్న నేపథ్యంలో ఇది జరిగింది. వీరిలో అట్టడుగు నేపథ్యాల నుండి వచ్చినవారే ఉన్నారు. "ఉన్నత విద్యా రంగంలో, విద్యార్థులు బహుళ ఎంపికలను కలిగి ఉంటారు. వారు ఒకే సంస్థలోని ఒక కోర్సు, ప్రోగ్రామ్ నుండి మరొక కోర్సుకు మారడాన్ని ఎంచుకుంటారు. అలాగే ఒక సంస్థ నుంచి వేరొక సంస్థకు మారడం ఉంటుంది. ప్రధానంగా విద్యార్థులు తమకు నచ్చిన ఇతర డిపార్ట్‌మెంట్లు, సంస్థల్లో సీటు పొందడం వల్ల జరుగుతుంది అని తెలిపారు.

ట్యూషన్ సబ్సిడీలు, ఫీజు మినహాయింపులు, స్కాలర్‌షిప్‌లు, కోచింగ్ స్కీమ్‌లు మొదలైన అట్టడుగు నేపథ్యాల విద్యార్థులకు ఈ ఇన్‌స్టిట్యూట్‌లలో చోటు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం సమాధానంలో పేర్కొంది. గ్రాంట్స్ కమీషన్, ఇన్‌స్టిట్యూట్‌లలో ఎస్‌సి, ఎస్‌టి సెల్‌లు, ఫిర్యాదుల పరిష్కార విధానాలు, కౌన్సెలింగ్ మొదలైనవి కూడా ఉన్నాయి. ఏదేమైనప్పటికీ, కేవలం ఐఐటిలను పరిశీలిస్తే, వాటిలో అన్నిఎస్‌సి, ఎస్‌టి సెల్‌లు లేవని, ఐఐటి ఢిల్లీ 2023లో మాత్రమే సొంతంగా ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించింది. ఐఐటి ముంబాయిలో సెల్ ఉనికిలో ఉన్నప్పటికీ, యుజిసి ఊహించినంత ప్రభావవంతంగా పనిచేసే అధికారం లేదా భౌతిక స్థలం దానికి లేదని విద్యార్థులు ఫిర్యాదు చేశారు.

పోలవరం నిర్వాసిత కుటుంబాలు 1,06,006

- అందులో 56,504 గిరిజన కుటుంబాలు
- ఒక్కో గిరిజన కుటుంబానికి రూ.6.86 లక్షలు
- 2013 భూసేకరణ చట్టం ప్రకారమే పరిహారం, పునరావాసం
- కేంద్ర జలశక్తి సహాయ మంత్రి భీశ్వేశ్వర తుడ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు (పిఐపి) నిర్మాణం కారణంగా 1,06,006 కుటుంబాలు నిర్వాసితులయ్యే అవకాశం ఉందని అంచనా వేసినట్లు కేంద్ర జలశక్తి సహాయ మంత్రి భీశ్వేశ్వర తుడ తెలిపారు. లోక్‌సభలో టిడిపి ఎంపి కె.రామ్మోహన్ నాయుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మొత్తం 1,06,006 పోలవరం నిర్వాసిత కుటుంబాలు ఉండగా, అందులో 56,504 కుటుంబాలు షెడ్యూల్డ్ తెగలకు చెందినవి అని తెలిపారు. అల్లూరి సీతా రామరాజు జిల్లాలో 43,689 ఎస్‌టి కుటుంబాలు ఉండగా, ఏలూరు జిల్లాలో 12,815 ఎస్‌టి కుటుంబాలు ఉన్నాయని పేర్కొన్నారు. 2005 ఏప్రిల్ 8 నాటి ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం 2013 డిసెంబర్ వరకు ఈ కుటుంబాలకు పునరావాసం, పరిహారం (ఆర్ అండ్ ఆర్) అందించామని, ఆ తరువాత న్యాయమైన పరిహారం, పునరావాసం, పారదర్శకత భూసేకరణ హక్కు చట్టం 2013 ప్రకారం ఇచ్చామని తెలిపారు. 2013 చట్టం ప్రకారం సగటున ఒక్కో గిరిజన నిర్వాసిత కుటుంబానికి రూ.6.86 లక్షలు, ప్రాజెక్టు కోసం తమ భూమిని కోల్పోయే గిరిజన నిర్వాసిత కుటుంబాలకు ఇందిరా ఆవాస్ యోజన ప్రకారం ఇళ్లతో పాటు సేకరించిన భూమికి సమానమైన భూమి, లేదా రూ.2.5 ఎకరాలు భూమి (ఇందులో ఏది తక్కువైతే అది) అందజేస్తున్నట్లు తెలిపారు. గిరిజన కుటుంబాలు తమ జాతి, భాషా, సాంస్కృతిక గుర్తింపును నిలుపుకునేలా చూడడానికి వీరికి వీలైనంత వరకు గిరిజన ప్రాంతాల్లోనే పునరావాసం ఇస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు (పిఐపి) జాతీయ ప్రాజెక్ట్‌గా ప్రకటించామని, 2016 సెప్టెంబర్ 30న ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల ప్రకారం, 2014 ఏప్రిల్ 1 నుండి కేంద్ర ప్రభుత్వం నీటిపారుదల ఖర్చులతో సహా 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం, పునరావాసం భాగం కూడా ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తోందని అన్నారు. అయితే, పరిహారం, పునరావాసంతో సహా ప్రాజెక్ట్ అమలును కేంద్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రభుత్వమే చేస్తుందని తెలిపారు.

తెలంగాణ గిరిజన యూనివర్శిటీ బిల్లుకు ఆమోదం

- మూజువాణి ఓటుతో బిల్లు ఓకే అన్ని పార్టీలు మద్దతు
- వరంగల్ జిల్లా ములుగులో యూనివర్శిటీ
- విద్యతో రాజకీయాలు చేయొద్దని కేంద్రానికి ప్రతిపక్షాలు హితవు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలోని సమ్మక్క సారక్క సెంట్రల్ గిరిజన యూనివర్శిటీ ఏర్పాటుకు సంబంధించిన సెంట్రల్ యూనివర్శిటీ సవరణ బిల్లును గురువారం లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి. వివిధ పార్టీల ఎంపిలు రెండు రోజుల పాటు ఈ బిల్లుపై జరిగిన చర్చల్లో పాల్గొన్నారు. బిల్లుకు 40 మంది ఎంపిలు సవరణలు సూచించారు. అనంతరం బిల్లు మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. చర్చల అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ సవరణలు సూచించిన ఎంపిలందరికీ ధన్యవాదాలు తెలిపారు. గిరిజన డ్రాపౌట్స్, వివక్ష వంటి ప్రతిపక్ష ఎంపిలు చేసిన విమర్శలపై కేంద్ర మంత్రి సమాధానమిస్తూ కుటుంబ పరిమితులు చాలా మంది విద్యార్థులను విద్యను విడిచిపెట్టేలా చేశాయని అన్నారు. "ఈ బిల్లును ఆమోదించడానికి మాకు తొమ్మిదేళ్లు పట్టింది. మీరు చాలా కాలం అధికారంలో ఉండి గిరిజనులకు చేసిందేమీ లేదు. ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం వల్ల ప్రయోజనం లేదు" అని అన్నారు. యూనివర్శిటీ నిర్మాణానికి భూములు సేకరించడంలో కెసిఆర్ ప్రభుత్వమే జాప్యం చేసిందని విమర్శించారు. ఈ యూనివర్శిటీ ఏర్పాటు రాబోయే కాలంలో ప్రాంతీయ ఆకాంక్షలను తీర్చగలదని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఉన్నత విద్య, పరిశోధన సౌకర్యాలను సులభతరం చేస్తుందని, ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. దేశంలోని గిరిజన జనాభాకు గిరిజన కళలు, సంస్కృతి, ఆచారాలు, సాంకేతికతలో పురోగతిలో బోధన, పరిశోధన సౌకర్యాలను అందించడంతో అధునాతన జ్ఞానాన్ని కూడా ప్రోత్సహిస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు వరంగల్ జిల్లా ములుగులో ఈ సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీని ఏర్పాటు చేయనున్నారు. ఏడేళ్లలో రెండు దశల్లో రూ.889.07 కోట్లతో నిర్మించనున్నారు.

విద్యతో రాజకీయాలు వద్దు : కేంద్రానికి ప్రతిపక్షాలు హితవు

విద్యతో రాజకీయాలు చేయొద్దని కేంద్ర ద్రానికి ప్రతిపక్ష ఎంపిలు హితవు పలికారు. ఆర్‌ఎస్‌పి ఎంపి ఎన్‌కె ప్రేమచంద్రన్ మాట్లాడుతూ.. "ప్రధాని బొమ్మతో విద్యార్థులు ఫోటోలు దిగేందుకు వీలుగా కళాశాలల్లో సెల్ఫీ పాయింట్లు ఉంచితే, దాన్ని రాష్ట్రాలు కూడా అనుసరిస్తాయి. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో సెల్ఫీ పాయింట్లు ఉంచాలని ముఖ్యమంత్రులు నోటీసులు జారీ చేస్తారు. ఇలాంటి రాజకీయాలే దేశ విశ్వవిద్యాలయాల ప్రతిష్టను దిగజార్చడానికి కారణం అవుతాయి" అని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి చర్చను ముగిస్తూ 'సెల్ఫీ-అవగాహన' గల ప్రధానిని 'విద్యా అవగాహన' కలిగి ఉండాలని ఎద్దేవా చేశారు. అలీఘర్ ముస్లిం యూనివర్శిటీ (ఎఎంయు), జామియా మిలియా ఇస్లామియా యూనివర్శిటీ (జెఎంయు) వంటి ముస్లిం యూనివర్శిటీలకు బడ్జెట్‌ను ఎందుకు తగ్గించారని కాంగ్రెస్ ఎంపీ సీనియర్ మహ్మద్ జావేద్ కేంద్రాన్ని ప్రశ్నించారు. తన నియోజకవర్గం కిషన్‌గంజ్ విశ్వవిద్యాలయం తీవ్రమైన సిబ్బంది కొరత, నిధుల కొరతను ఎదుర్కొంటోందని ఆయన పేర్కొన్నారు. "కొత్త విశ్వవిద్యాలయాలను మాత్రమే ఎందుకు ప్రారంభిస్తున్నారు? ఇప్పటికే ఉన్న విశ్వవిద్యాలయాలను ఎందుకు బలోపేతం చేయరు?"అని ప్రశ్నించారు. బిఎస్‌పి ఎంపి రితేష్ పాండే మాట్లాడుతూ అటువంటి కేంద్రీయ విశ్వవిద్యాలయాలు తెరవకముందే దేశం అంతటా గిరిజనులకు అందించే ఏకలవ్య పాఠశాలలను బలోపేతం చేయాలని పునరుద్ఘాటించారు.

గిరిజన, మైనారిటీ విద్యార్థులపై వివక్ష

సమాజ్‌వాదీ పార్టీ ఎంపి ఎస్‌టీ హసన్ మాట్లాడుతూ యూనివర్శిటీల్లో గిరిజన, మైనారిటీ విద్యార్థులు ఎదుర్కొంటున్న వివక్షను ఎత్తిచూపారు. విద్యపై కేంద్రం ఎక్కువ ఖర్చు చేయాలని కోరుతూ, ఈ విశ్వవిద్యాలయాలు అందించే పాఠాలు ప్రాచీన భారతీయ విలువలను ప్రతిబింబించేలా చూడాలని ప్రభుత్వానికి సూచించారు. బిజెపి ఎంపి సత్యపాల్ సింగ్ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లోనూ కేంద్రీయ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. శివసేన ఎంపీ అరవింద్ సావంత్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులను ప్రధాన స్రవంతి ఉన్నత విద్యలోకి తీసుకురావడానికి ఇటువంటి విశ్వవిద్యాలయాలలో సిలబస్‌లో సమానత్వం తీసుకురావాలని కోరారు.

ఎనిమిది మంది భారతీయుల్ని కలిసిన రాయబారి

న్యూఢిల్లీ : గూఢచర్యం ఆరోపణలతో ఖతార్ కోర్టు మరణశిక్ష విధించిన భారత్‌కు చెందిన ఎనిమిది మంది నౌకాదళ మాజీ అధికారులను దేశ రాయబారి కలిసారు. ఈ విషయాన్ని విదేశాంగ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి గురువారం మీడియాకు వెల్లడించారు. ఈ నెల 3న ఖతార్‌లోని భారత రాయబారి కలిసినట్లు తెలిపారు. ఖతార్ కోర్టు విధించిన మరణశిక్ష తీర్పును సవాలు చేస్తూ ఖతార్ కోర్టులో భారత ప్రభుత్వం అప్పీల్ చేసుకున్న సంగతి తెలిసిందే. 'ఈ కేసులో ఇప్పటివరకు రెండుసార్లు విచారణ జరిగింది. మేం ఈ అంశాన్ని నిశితంగా గమనిస్తున్నాం. ఇది చాలా సున్నితమైన అంశం. వారికి న్యాయపరమైన, దౌత్యపరమైన సహకారం కొనసాగుతుంది. డిసెంబర్ మూడున మన రాయబారి వారిని కలిశారు' అని బాగ్చి వెల్లడించారు. అలాగే, డిసెంబర్ 13లోగా భారత పార్లమెంట్‌పై దాడి చేస్తామని సిఖ్స్ ఫర్ జస్టిస్' నాయకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూ చేసిన బెదిరింపులను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. 'ఆ బెదిరింపులను భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ వ్యవహారాన్ని అమెరికా, కెనడా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. తీవ్రవాదులు, ఉగ్రవాదులు మీడియా కవరేజీని కోరుకుంటారు. అలాంటి బెదిరింపులను తీవ్రంగా ఖండిస్తున్నాం. వీటిపై భారత దర్యాప్తు సంస్థలు తగిన చర్యలు తీసుకుంటాయి' అని బాగ్చి అన్నారు.

అమిత్ షా విమర్శలకు కాంగ్రెస్ ఖండన

న్యూఢిల్లీ : పాక్ ఆక్రమిత్ కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తూ జవహర్‌లాల్ నెహ్రూపై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన విమర్శలపై కాంగ్రెస్ మండిపడింది. కాశ్మీర్ దుస్థితికి నెహ్రూ చేసిన రెండు తప్పిదాలే కారణమంటూ షా వ్యాఖ్యానించడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబట్టింది. ఈ విషయంపై కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి స్పందిస్తూ పిఒకె అంశంపై ఒక రోజంతా కచ్చితంగా చర్చ జరపాలి. అమిత్ షా చెబుతునట్లు నెహ్రూ తప్పు చేశారనే అనుకుందాం. అయితే, 2019లో పిఒకెను వెనక్కి తీసుకువస్తామని కేంద్రంలో బిజెపి హామీ ఇచ్చింది. మరి.. పీఓకేను తీసుకోకుండా మిమల్ని అడ్డుకున్నదెవరు?" అంటూ ప్రశ్నించారు. అలాగే, పిఒకే మీదుగా సీపెక్ (చైనా-పాకిస్థాన్ ఎకానమిక్ కారిడార్) ప్రాజెక్ట్ నిర్మాణం కొనసాగుతోంది. ఇంత జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నించారు. 2024 ఎన్నికల లోగా పీఓకేను వెనక్కి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే, పీవోకేను వెనక్కి తీసుకురావడం అటుంచి కనీసం ముందైతే ఒక యాపిల్‌ను తీసుకురండి అంటూ సవాల్ విసిరారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతారు కానీ.. చేతల్లో మాత్రం వాటిని నిరూపించుకోలేరు అంటూ ఎద్దేవా చేశారు.

అక్రమ వలసదారుల వివరాలివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రత్యేక నిబంధన తీసుకొచ్చారని పిటీషనదారులు ఆరోపించారు. భారత దేశం నిరంకుశ దేశం కాదని, అక్రమ వలసదారుల్ని పట్టుకుని బహిష్కరించలేమని ప్రధాన న్యాయమూర్తి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అదే సమయంలో అక్రమ వలసదారులను అపరిమిత సంఖ్యలో దేశంలోకి అనుమతించలేమని అన్నారు. వీటిపై అఫిడవిట్ దాఖలు చేయడానికి సోమవారం వరకూ సుప్రీంకోర్టు గడువు ఇచ్చింది.

సెక్షన్ 6 ఎ ప్రకారం బంగ్లాదేశ్ నుండి భారతదేశానికి వలసలను మూడు టైమ్ జోన్లుగా విభజించింది. 1966 జనవరి 1 కన్నా ముందు భారతదేశంలోకి ప్రవేశించిన వారు ఎలాంటి షరతులు లేకుండా భారతీయ పౌరులుగా పరిగణించబడతారు. 1966 జనవరి 1 నుంచి 1971 మార్చి 25 వరకూ మధ్య వచ్చిన వారు కొన్ని షరతులకు లోబడి భారతీయులుగా పరిగణించబడతారు.

ఆరిఫ్ ఖాన్ బాటలోనే... పంజాబ్ గవర్నర్

చండీగఢ్ : కేరళ గవర్నర్ అరీఫ్ ఖాన్ వ్యవహరించినట్లుగానే పంజాబ్ గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్ కూడా వ్యవహరించారు. బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. పంజాబ్ అసెంబ్లీ ఆమోదించిన మూడు బిల్లులను రాష్ట్రపతి పరిశీలన కోసం పంపినట్లు గవర్నర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్లు నిరవధికంగా నిలిపివేయడం సరికాదని ఇటీవల సుప్రీంకోర్టు నిలదీయడంతో.. కేరళ గవర్నర్ ఏడు బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిన సంగతి తెలిసిందే.

వీసా లేకుండానే ఇండోనేషియాకు ..!

జకర్తా : మలేషియా, శ్రీలంక, థాయ్‌లాండ్ దేశాల జాబితాలో ఇండోనేషియా కూడా చేరనుంది. వీసా లేకుండానే ఇండోనేషియాను భారతీయులు సందర్శించే వీలు కలగనుంది. భారత్, చైనా, అమెరికా, జర్మనీ, దక్షిణ కొరియా, జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్ సహా 20 దేశాలకు వీసా లేకుండా తమ దేశంలో ప్రయాణించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఇండోనేషియా పర్యాటక మంత్రి గురువారం తెలిపారు. నిబంధనల్లో చేర్చిన దేశాల జాబితాను త్వరలో ప్రభుత్వం ఖరారు చేస్తుందని పేర్కొన్నారు.

మానవతా సంక్షోభాన్ని ఆపండి

- భద్రతా మండలిని కోరిన గుటెరస్
- యుఎన్ చార్టర్‌లనో ఆర్టికల్ 99ని ప్రయోగించిన ఐరాస చీఫ్

న్యూయార్క్: ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ తన పదవీకాలంలో మొదటిసారిగా యుఎన్ చార్టర్‌లోని ఆర్టికల్ 99ని ప్రయోగించారు. గాజాలో మానవతా సంక్షోభం మరింత తీవ్ర రూపం దాల్చకముందే దీనిని ఆపాలని భద్రతామండలిని ఆయన కోరారు. ఐరాస, ఇతర సహాయక బందాలు మానవతా సంక్షోభం తీవ్రత గురించి ఇప్పటికే హెచ్చరించాయి, నిజానికి పౌరులకు సురక్షితమైన ప్రదేశాలు లేవు , వైద్య సదుపాయాలు లేవు. ఆహార కొరత వెంటాడుతోంది. ఈ స్థితిలో గుటెరస్ ఆర్టికల్ 99ని ప్రయోగించారు. "అంతర్జాతీయ శాంతి నిర్వహణకు ముప్పు కలిగించే ఏ అంశాన్నైనా భద్రతా మండలి దష్టికి తీసుకురావడానికి ఈ ఆర్టికల్ వీలు కల్పిస్తుంది. గాజాలో పరిస్థితిని ఐరాస దష్టికి తీసుకురావడానికి గుటెరస్ భద్రతా మండలి అధ్యక్షుడు జోస్ జేవియర్ డి లా గాస్కా లోపెజ్ డొమింగ్యూజ్‌కు ఒక లేఖను పంపారు. వైమానిక దాడుల నుండి గాజాలో పౌరులకు ఎలాంటి రక్షణ లేదని, 19 లక్షల మందికి పైగా ప్రజలు ఇళ్లు వీడి వలసబాట పట్టారని, గాజాలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ కుప్పకూలిపోతోందని ఆయన తెలిపారు . ఇజ్రాయెల్ రక్షణ దళాల నిరంతర బాంబు దాడులతో గాజా అతలాకుతలమవుతోంది. ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

అంటువ్యాధి వ్యాధులు ప్రబలే అవకాశముంది. పరిస్థితి మరింత దిగజారకుండా చూడాలని అంతర్జాతీయ సమాజానికి గుటెరస్ అత్యవసర విజ్ఞప్తి చేశారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో, ఇజ్రాయెల్ ఆక్రమణ దళాలు రాత్రిపూట దాడులు ఉధృతం చేస్తూ, పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్నాయి. గురువారం తెల్లవారుజామున జెనిన్, నాబ్లస్ నగరాల వెలుపల పెద్దయెత్తున దాడులకు దిగింది. రెండు మాసాలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న ఈ దాడుల్లో ఇంతవరకు మొత్తం 17,177 మంది పాలస్తీనీయులు చనిపోయారు.గడచిన 24 గంటల్లో ఈ దాడుల్లో 350 మంది చనిపోయారు.

పాలకులం కాదు.. మీ సేవకులం!

(మొదటి పేజీ తరువాయి)

కూడా ప్రజలు రావచ్చన్నారు.

డిప్యూటి సిఎంగా భట్టి

సిఎంగా రేవంత్ రెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం గవర్నర్ తమిళసై డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చేత , పది మంది మంత్రుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తరువాత మంత్రులకు శాఖలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు రెవెన్యూశాఖను కేటాయించారు.

హోం శాఖను ఉత్తమ్ కుమార్‌రెడ్డికి, మున్సిపల్ శాఖ మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆర్థికశాఖ మంత్రిగా డి.శ్రీధర్‌బాబు, నీటి పారుదలశాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మహిళా సంక్షేమశాఖ మంత్రిగా కొండా సురేఖ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా దామోదర రాజనర్సింహ, పౌర సరఫరాలశాఖ మంత్రిగా జూపల్లి కృష్ణారావు, బిసి సంక్షేమశాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్, గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా సీతక్క, రోడ్లు,భవనాల శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు నియమితులైనారు.

సచివాలయంలో కేబినెట్ సమావేశం

సుదీర్ఘ విరామం తరువాత మంత్రిమండలి సమావేశం సచివాలయంలో జరిగింది. గత ప్రభుత్వ హయంలో ప్రగతి భవన్‌లోనే మంత్రిమండలి సమావేశాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రిహోదాలో సాయంత్రం ఐదు గంటలకు రేవంత్‌రెడ్డి తొలిసారి సచివాలయానికి వచ్చారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. సిఎం కార్యాయలం ప్రధాన ద్వారం వద్ద వేద పండితుల మంత్రోచ్చరణ నడుమ ఆయన లోపలికి వెళ్లారు. అనంతరం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి రవి వర్మ , పలువురు సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్‌లు సిఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఆరు గ్యారంటీలపై ప్రధానంగా చర్చ జరిపారు. ఆర్‌టిసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని సోనియాగాంధీ జన్మదినమైన తొమ్మిదవ తేది నుండి అమలులోకి తీసుకురావాలని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల రూపాయలను పెంచాలన్న నిర్ణయాన్ని కూడా ఆ రోజు నుండే అమలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. 9వ తేది నుండి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు.

ప్రగతి భవన్ ముందు బారికేడ్ల తొలగింపు

సిఎం క్యాంపు కార్యాలయం ప్రగతి భవన్ ముందున్న బారికేడ్లను అధికారులు తొలగించారు. దీంతో పాటు అక్కడ పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన గ్రిల్స్‌ను, సెక్యూరిటీ సిబ్బందికోసం నిర్మించిన షెడ్‌నుకూడా తీసివేశారు. గ్యాస్ కట్టర్ల సాయంతో వీటిని తొలగించారు. భద్రతా కారణాల రీత్యా గత ప్రభుత్వంలో వీటిని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి ముందే అధికారులు ఈ తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రేవంత్‌రెడ్డి చేసిన తొలి ప్రసంగంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. 'ప్రగతి భవన్ వద్ద అడ్డంకులు కూలిపోతున్నాయి..' అని ఆయన అన్నారు.

మార్చిలో రష్యా అధ్యక్ష ఎన్నికలు

మాస్కో: వచ్చే ఏడాది మార్చిలో రష్యా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల తేదీని అక్కడి చట్టసభ సభ్యులు నిర్ణయించారు. 2024 మార్చి 17న అధ్యక్ష ఎన్నికలు జరపాలనే నిర్ణయానికి ఆమోదం తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించి రష్యా కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం సమావేశం కానుంది. రష్యా అధ్యక్షుడిగా వ్లాదిమిర్ పుతిన్ రెండు దశాబ్దాలకుపైగా కొనసాగుతున్నారు. స్టాలిన్ కన్నా ఎక్కువకాలం పాటు పదవిలో కొనసాగారు. పుతిన్ ప్రస్తుత ఆరేళ్ల పదవీకాలం 2024లో ముగుస్తుంది. ఎన్నికల ప్రక్రియకు చట్టసభ ఆమోదం తెలిపినప్పటికీ.. 2024 ఎన్నికల్లో పుతిన్ పోటీ చేయడంపై ఇంకా తన నిర్ణయాన్ని ప్రకటించలేదు. అయితే మరికొన్ని రోజుల్లోనే దీనిపై ప్రకటన చేసి భారీ స్థాయిలో ప్రచారం చేస్తారని సమాచారం.

మాస్కో చేరుకున్న ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ

మాస్కో: ద్వైపాక్షిక సంబంధాలు, ఇతర అంశాలపై చర్చించేందుకు ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ, ఆయన నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం గురువారం మాస్కోకు చేరుకుంది. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిస్థితితో బాటు అనేక కీలక అంశాలపై రైసీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చించనున్నారని రష్యన్ అధ్యక్ష భవనం (క్రెమ్లిన్) తెలిపింది.

క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ, చర్చలు ముగిసిన తర్వాత ఇద్దరు అధ్యక్షులు మీడియాకు ఎలాంటి ప్రకటన చేసే యోచనేదీ లేదని చెప్పారు. ఇరుపక్షాలు ద్వైపాక్షిక సహకారంతో పాటు రవాణా, ఇంధనం, రష్యా - ఇరాన్ మధ్య వాణిజ్య, ఆర్థిక రంగాలలో ఉమ్మడి ప్రాజెక్టులపై ఉభయులు చర్చిస్తారని పెస్కోవ్ తెలిపారు.

పశ్చిమాసియాలో పరిస్థితి, ముఖ్యంగా ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య కొనసాగుతున్న వివాదం గాజాలో మానవ హక్కుల ఉల్లంఘన వంటి అంశాలపై ఇద్దరు నాయకులు చర్చించడానికి సిద్ధంగా ఉన్నారని ఇరాన్ వార్తా సంస్థ తస్నిమ్ పేర్కొంది పుతిన్ .సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నాయకులతో చర్చలు జరిపిన తర్వాత ఇప్పుడు రైసీతో సమావేశం అవుతున్నారు. పశ్చిమాసియాపై అమెరికన్ సామ్రాజ్యవాదం ఆధిపత్యాన్ని రష్యా, చైనా సవాల్ చేస్తున్న నేపథ్యంలో ఇరాన్ నేత మాస్కో పర్యటనకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

అమెరికాలో మరోసారి కాల్పులు

- ముగ్గురి మృతి

వాషింగ్టన్: అమెరికాలో తుపాకీ సంస్కృతి కొనసాగుతూనే ఉంది. తాజాగా లాస్ వేగాస్‌లో ఒక విశ్వ విద్యాలయంలో గుర్తు తెలియని వ్యక్తి కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. కాల్పుల నుంచి తమ ప్రాణాలు కాపాడుకునేందుకు విద్యార్థులు పరుగులు తీసి సమీప గదుల్లో దాక్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వేగంగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విద్యార్థులను సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు పోలీసులు చర్యలు తీసుకున్నారు. అయితే కేవలం యూనివర్సిటీలో మాత్రమే కాకుండా నగరంలో మరో చోట కూడా కాల్పులు జరిగినట్లు సమాచారం. దీంతో విశ్వవిద్యాలయంతో పాటు సమీపంలోని అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా తాత్కాలికంగా మూసి వేశారు. గత కొన్నేళ్లుగా అమెరికాలోని వివిధ ప్రాంతాల్లో కాల్పుల ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల మైనేలోని లెవిస్టన్ ప్రాంతంలో ఓ వ్యక్తి జరిపిన కాల్పుల్లో ఏకంగా 22 మంది మరణించిన విషయం తెలిసిందే.

కోవిడ్‌ను ఎదుర్కోవడంలో వైఫల్యానికి బోరిస్ జాన్సన్ క్షమాపణలు

లండన్: కోవిడ్ సంక్షోభాన్ని పరిష్కరించడంలో తమ ప్రభుత్వం విఫలమైందని బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ అంగీకరించారు. పార్లమెంటు నియమించిన విచారణ కమిటీ ముందు ఆయన సాక్ష్యం చెబుతూ అంటువ్యాధి వల్ల కలిగే నొప్పి, నష్టం , బాధలకు క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. వైరస్‌పై సరైన అవగాహన లేకుండా హడావుడిగా నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చింది. కోవిడ్ కారణంగా దేశంలో 2,30,000 మంది మరణించారని బారిస్టర్ హ్యూగో కీత్ బోరిస్‌కు గుర్తు చేశారు. 'చనిపోయినవారు మీ క్షమాపణ వినలేరు' అని పోస్టర్ పట్టుకుని నిరసన తెలిపారు. కోవిడ్ సమయంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న రిషి సునాక్ కూడా విచారణ కమిటీ ముందుకు హాజరు కావాల్సి ఉంటుంది.

సమ్మెతో నిర్మానుష్యంగా మారిన జర్మనీలో ఒక రైల్వే స్టేషన్

జర్మనీలో స్థంభించిన రైల్వే సర్వీసులు

జర్మనీలో లోకోమోటివ్ డైవర్స్ ఇచ్చిన పిలుపు మేరకు జరిగిన 24 గంటల సమ్మెతో రైళ్లు స్థంభించాయి. గురువారం 80 శాతం రైళ్లను రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు. పని భారం తగ్గించాలని, నెలకు కనీసం 555 యూరోల జీతం పెంచాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

మీకోసం

వామును దోరగా వేయించి, పొడిచేసి ప్రతిరోజూ భోజనంలో వేడి అన్నంతో కలిపి మొదటి రెండు ముద్దలు తింటే కడుపుబ్బరం తగ్గుతుంది.

జీవన సౌరభం

చదువు పాఠం నేర్పి పరీక్ష పెడుతుంది.. జీవితం పరీక్ష పెట్టి పాఠం నేర్పుతుంది.

వార్తాపత్రిక



తెల్లా తెలవారింది
వార్తాపత్రిక వచ్చింది
నాన్నకు తెచ్చి ఇచ్చాను
అమ్మ కాఫీ ఇచ్చింది!

నాన్నకు పెన్సిలు ఇచ్చాను
నన్ను చూసి నవ్వాడు
నా భావం గ్రహియించాడు
చిన్నగ నా బుగ్గ చిదిమాడు!

జాతీయ, రాష్ట్ర వార్తలు
ప్రాంతీయ వార్తలు
ముఖ్యమైన వార్తలు
టిక్కులు పెట్టి ఇచ్చాడు!

నాన్న పేపరు చదివాకా
నేటివార్తల పుస్తకం తీసాను
తేదీ వేసి అన్నింటిని
వరుసలో రాసుకున్నాను!

పాఠశాలకు వచ్చాను
టీచర్ గారికి చూపించాను
మేడం తప్పులు దిద్దారు
ఎలా చదవాలో చెప్పారు!

ప్రార్థన సమయం వచ్చింది
టీచర్ నన్ను పిలిచారు
రాసిన వార్తలు చదివాను
రోజూ రాసుకురమ్మన్నారు!

టీచర్ ఎస్.పి.ఎల్ ని పిలిచారు
బోర్డు మీద రాయించారు
ప్రార్థనకు రాలేని పిల్లలు
ఇంటర్వెల్‌లో చదివారు!

ఇంట్లో నాన్నకు చెప్పాను
మంచిపని అని మెచ్చాడు
ఏ ఉద్యోగం చేస్తావన్నారు?
న్యూస్ రీడర్ అవుతానన్నాను!

రిపబ్లిక్ డే వచ్చింది
క్విజ్ పోటీలు పెట్టారు
మొదటి బహుమతి వచ్చింది
అందరూ అభినందించారు!

- కొత్తపల్లి ఉదయబాబు,
94418 60161



ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని కూరగాయ బొమ్మలు ఇచ్చాం. కింద ఇచ్చిన గళ్లల్లో క్లూ ఆధారంగా వాటి పేర్లు రాయండి. ఎరుపు రంగు గళ్లల్లో వచ్చిన అక్షరాలతో ఏ కూరగాయ వస్తుందో ఆలస్యం చేయకుండా చివర్లో ఇచ్చిన బాక్సులో రాసేయండి.

నేను గీసిన బొమ్మ

అఖిలేష్, 7వ తరగతి, బాలవికాస్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు, కడప జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

పాకశాస్త్ర ప్రవీణ నంబీ

నంబీ జెస్సికా మరాక్ ...

ఈశాన్య రాష్ట్రంలో ఏమూలనో ఉన్న గిరిజన ప్రాంతంలో పుట్టి పెరిగారు. కొంతవరకూ అక్కడే చదువుకొని తరువాత ఉన్నత విద్య కోసం చెన్నై వచ్చారు. అక్కడి ఆహారం అలవాటు లేక, రోజూ అదే తినలేక - ఇంటి తిండిని గుర్తు చేసుకొని, తన కోసం తాను అలా వండుకోవడం ప్రారంభించారు. తోటి విద్యార్థులు ఇదేదో వెరైటీగా ఉందే... అని ఉత్సాహం చూపుతుంటే- తమ ప్రాంతపు సాంప్రదాయ వంటలు మరిన్ని వండి, మిత్రులకు రుచి చూపడమే కాదు; సొంతంగా ఓ యూట్యూబ్ ఛానెల్లో పెట్టి - ఆ విధంగా ప్రాచుర్యం పొందారు. ఇప్పుడు ఏకంగా భారత ఉత్తమ పాకశాస్త్ర ప్రవీణురాలిగా గుర్తింపు సాధించారు.

మేఘాలయ రాష్ట్రం పశ్చిమ ఖాసీ హిల్స్‌లోని మావ్షిన్‌రూట్ సబ్ డివిజన్‌లోని ఎగువ రంగ్సా గ్రామంలో నంబీ జెస్సికా మారక్ పుట్టారు. ప్రాథమిక విద్య అనంతరం షిల్లాంగ్‌లో కళాశాల విద్యను పూర్తి చేశారు. ఆ తర్వాత ఉన్నత విద్య కోసం చెన్నై వెళ్లారు. అయితే, హోం సైన్సు అభ్యసించే నంబీకి చెన్నై తిండి సరిగ్గా సయించలేదు. తన ఇంటివంట వైపు మనసు పోతూ ఉండేది. పైగా తన చదువులో భాగంగా ఆమె అనేక వంటలను అధ్యయనం చేసేది. వివిధ దినుసులు కలిపిన ఆహారం తయారు చేసేది. అందులో భాగంగానే తాను తినటానికి, కాలేజీలో పరిచయం చేయటానికి తమ గ్రామంలో తినే ఆహారాన్ని తయారు చేయడం మొదలు పెట్టింది. ఈశాన్య రాష్ట్ర గిరిజన సాంప్రదాయ వంటకాలు తోటి విద్యార్థులకు ఆసక్తికరంగా మారడంతో– మరిన్ని వంటకాలను ఆమె పరిచయం చేయడం ఆరంభించింది. తరువాత "ఈట్ యువర్ కప్పా" పేరుతో యూట్యూబ్ ఛానెల్‌ని ప్రారంభించి, ఈశాన్య రాష్ట్రాల స్థానిక వంటకాలను పరిచయం చేయడం మొదలు పెట్టింది. కొద్దికాలంలోనే ఆ ప్రయత్నానికి మంచి ఆదరణ, ప్రశంసలూ లభించాయి. కొందరు ఇవేం వంటకాలు అంటూ వెటకారం చేసిన సందర్భాలూ ఉన్నాయి. కానీ, అలాంటి నిరుత్సాహ మాటలను నంబీ లెక్క చేయకుండా ముందుకు వెళ్లింది.

యూట్యూబ్ ఛానెల్ ద్వారా ...

కాలేజీ సెలవుల్లో ఇంటికి వెళ్లినప్పుడు తమ ప్రాంతాల్లో పర్యటించి, స్థానిక వంటకాలను, వండే పద్ధతులను వీడియో రికార్డింగ్ చేసేది. ఏఏ పదార్థాలను ఆ అడవుల్లో, పరిసరాల్లో సేకరిస్తారో, వాటిని వంటకు ఎలా సిద్ధం చేస్తారో, ఆ ఆహారంలో ఏయే పోషకాలు ఉంటాయో వివరంగా పరిచయం చేసేది. తరువాత చెన్నై వచ్చాక వీడియో ఎడిటింగ్ చేసి, తన ఛానెల్‌లో అప్‌లోడ్ చేసేది. ఆ వంటకాలను ఎంతోమంది వీక్షించటం మొదలు పెట్టారు. ప్రశంసించే వాఖ్యలతో పాటు మరిన్ని రకాల కోసం అభ్యర్థనలూ పెట్టేవారు. వీక్షకుల స్పందన నంబీని మరిన్ని వీడియోలు చేసేలా ఉత్సాహపరిచేది.

ఈశాన్య ప్రాంతంలో చాలా వంటకాల్లో ఫెడిల్‌హెడ్ ఫెర్న్ అనే ఆకుకూరను ఉపయోగిస్తారు. ఇది అక్కడ విరివిగా దొరుకుతుంది. దానిలో విటమిన్ సి, యాంటీ యాక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఏ కూరలో కలిపి వండినా అద్భుతమైన రుచిని ఇస్తుంది. దీనిని కలిపి తయారు చేసే చికెన్ సూప్ గొప్ప రుచికరం, పోషకాలమయం కూడా! ఇంకా స్థానికంగా దొరికే ఇలాంటి ప్రత్యేక పదార్థాలతో ఈశాన్య ప్రాంత గిరిజనులు 'కప్పా' తయారు చేసుకుంటారు. ఇది నంబీ ఛానెల్‌లో గొప్ప ఆదరణ పొందింది. 2015 నుంచి ఆమె తయారు చేసిన వంటల సంబంధిత వీడియోలు, ఈశాన్య ప్రాంత గిరిజన జీవన డాక్యుమెంటరీలూ ఎంతో ప్రాచుర్యం పొందాయి. ఈ ప్రచారం ఆమెను ఒక జాతీయ ఛానెల్ నిర్వహించిన ఇండియా మాస్టర్ చెఫ్ కార్యక్రమంలో పాల్గొనేలా చేసింది. ఆమె వివిధ సాంప్రదాయక వంటకాలు, వివిధ సంస్కృతుల సమ్మిశ్రిత వంటకాలు చేసి, న్యాయనిర్ణేతల ప్రశంసలు పొందింది. ఆఖరి దశకు వచ్చేదాకా పోటీలో నిలిచి, ఈ ఏడాది విజేతగా, భారతదేశపు అత్యుత్తమ పాకశాస్త్ర ప్రవీణగా విజయం సాధించింది.

పాఠశాల దత్తత

నంబీది వంటల్లో ఆరితేరిన చెయ్యి మాత్రమే కాదు; మానవత్వం ఉన్న హృదయం కూడా! ఆమె పుట్టి పెరిగిన రంగ్సా ప్రాంతంలో ఒక స్కూలును దత్తత తీసుకొని, ఆ స్కూలు బాగోగులు, విద్యార్థుల మంచిచెడ్డలూ ఆమె చూస్తోంది. ఒకసారి తాను ఆ స్కూలిని సందర్శించినప్పుడు అది నిధుల కొరత కారణంగా మూసివేతకు దగ్గరగా ఉందని తెలిసింది. నిజంగా మూసివేస్తే అక్కడ చదివే పిల్లల భవితవ్యం అగమ్యగోచరమవుతుంది. దగ్గరలో పాఠశాలలు లేవు. పక్కనున్న అసోం రాష్ట్రంలోని పాఠశాలలకు వెళ్లాల్సి ఉంటుంది. ఆచరణలో అది సాధ్యంకాక అనేకమంది పిల్లలు, ముఖ్యంగా ఆడపిల్లలు చదువుని మానేయాల్సి ఉంటుంది. అందుకనే ఆ స్కూలు నిర్వహణకు తాను నిధులు సమకూరుస్తానని, విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు అందిస్తానని నంబీ ముందుకు వచ్చారు. ఇప్పుడు ఆ స్కూలు ఆమె సహాయ సహకారాలతో నడుస్తోంది.

భిన్న రుచుల మేళవింపు!

చెన్నైలో ఎమ్మెస్సీ హోంసైన్స్ చదివిన నంబీ అక్కడే ఒక కళాశాలలో అసిస్టెంటు ప్రొఫెసరుగా ఉద్యోగంలో చేరారు. తోటి అధ్యాపకుడు సన్నీని వివాహం చేసుకున్నారు. సన్నీ తమిళనాడులో పుట్టి పెరిగారు. ఇప్పుడు నంబీ ఈశాన్య – దక్షిణ భారతాల పాకశాస్త్ర ప్రతినిధిగా మారారు. ఒకపక్క తను పుట్టి పెరిగిన రాష్ట్రానికి సంబంధించిన వంటలు చేస్తూనే, తమిళ సాంప్రదాయ వంటల్లోనూ రాణిస్తున్నారు. కొన్నిసార్లు మేఘాలయ– తమిళనాడు వంటల ప్రత్యేకతలను మేళవించి, భిన్నత్వంలోని ఏకత్వాన్ని చవి చూపిస్తున్నారు. వైవిధ్య రుచుల గుబాళింపులో ఆమె మరింతగా రాణించాలని ఆశిద్దాం.

సిఎం రేవంత్‌కు చిరంజీవి అభినందనలు

తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి సినీ హీరో చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. 'మీ నాయకత్వంలో తెలంగాణ మరింత అభివద్ధి చెందాలి' అంటూ ఆకాంక్షించారు. రేవంత్‌రెడ్డితోపాటుగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు మంత్రులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు.

29న డెవిల్ విడుదల

నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా అభిషేక్ నామా దర్శక నిర్మాతగా అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌లో రూపుదిద్దుకున్న సినిమా డెవిల్. 'ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్' ట్యాగ్ లైన్. హీరోయిన్ సంయుక్తా మీనన్. ఈనెల 29న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు. శ్రీకాంత్ విస్సా మాటలు, స్క్రీన్ ప్లే, కథను అందించారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత సారథ్యం వహిస్తుండగా సౌందర్ రాజన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేశారు. గాంధీ నడికుడికర్ డిజైనర్‌గాను, తమ్మిరాజు ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.

దగ్గుబాటి ఇంట పెళ్లి వేడుక

ప్రముఖ నిర్మాత డి.సురేష్‌బాబు రెండో కుమారుడు అభిరామ్ వివాహం గురువారం జరిగింది. దగ్గుబాటి కుటుంబానికి అత్యంత దగ్గర బంధువుల అమ్మాయి ప్రత్యూషను అభిరామ్ వివాహమాడారు. మూడు రోజులపాటు జరిగిన ఈ వివాహ వేడుకకు శ్రీలంకలోని ఓ రిసార్ట్ వేదికైంది. చాలా తక్కువ మంది కుటుంబ సభ్యుల మధ్య ఈ వివాహం నిర్వహించారు. శ్రీలంక నుంచి మరో రెండు రోజుల్లో హైద్రాబాద్‌కి రానున్నారు. వచ్చాక ఇక్కడ రిసెప్షన్ ఏర్పాటు చేస్తారని తెలుస్తోంది.

భయపెడుతున్న 'పిండం

'పిండం' సినిమాకు 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈనెల 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. గురువారంనాడు ఈ సినిమా ట్రైలర్‌ను నిర్మాతలు విడుదల చేశారు. పూర్తి హారర్ చిత్రంగా ఉంటుందని పేర్కొన్నారు.

సాయం చేయండి

'మిగ్‌జాం తుపాను కారణంగా ఎంతో మంది పిల్లలు, మహిళలు, వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారు. తాగునీరు, ఆహారం వంటి కనీస వసతులు లేక వేలాది మంది నానాఅవస్థలు పడుతున్నారు. వరదల్లో ఎంతోమంది చిక్కుకున్నారు. తమను రక్షించాలని కోరుతూ సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారు. వారి ఆర్తనాదాలు ఇంకా వినిపిస్తూనే ఉన్నాయి. ఈ సమయంలో బాధిత ప్రాంతాల ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యల్లో నా అభిమానులంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరుతున్నా' అని విజయ్ తన ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేశారు. ఇప్పటికే తుపాను బాధితుల సహాయార్థం సూర్య, కార్తీ రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. అలాగే యువ హీరో హరీశ్ కల్యాణ్ తనవంతుగా రూ.లక్ష సాయం చేస్తున్నట్లు ప్రకటించారు.

డంకీ ప్రమోషన్‌లో షారూక్

బాలీవుడ్ హీరో షారూక్‌ఖాన్ నటించిన డంకీ సినిమా ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. రాజ్ కుమార్ హిరానీ దర్శకత్వం వహించారు. సినిమా ప్రచార కార్యక్రమంలో భాగంగా ట్విటర్‌లో ముచ్చటించారు షారుక్. 'మీ పీఆర్ టీమ్ బాగా పని చేయడం వల్లే పఠాన్, జవాన్ సినిమాలు సక్సెస్ అయ్యాయి కదా సార్. అలాగే డంకీ సినిమాకు కూడా అలాగే బ్లాక్ బస్టర్ అవుతుందంటారా? అని ఓ నెటిజన్ ప్రశ్నించాడు. అయితే దీనికి షారుక్ ఖాన్ కాస్తా వ్యంగ్యంగా సమాధానమిచ్చాడు. 'సాధారణంగా మీలాంటి తెలివైన వారికి నేను సమాధానం చెప్పను. కానీ మీ విషయంలో మాత్రం మినహాయింపు ఇస్తున్నా. ఎందుకంటే మీరు మలబద్ధకం కోసం చికిత్స తీసుకోవాల్సి ఉందని నేను భావిస్తున్నా. నా పీఆర్ బృందానికి కొన్ని మంచి మందులు నీకు పంపమని చెబుతా...మీరు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నా' అంటూ షారూక్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు.

కథ నాదే కానీ, ఆ సినిమా చూడలేదు

'ఏజెంట్' సినిమా కథ తనదే అయినప్పటికీ ఆ సినిమాను తానింతవరకూ చూడలేదని సినీ రచయిత వక్కంతం వంశీ అన్నారు. నితిన్ హీరోగా తన దర్శకత్వంలో వస్తున్న ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్ చిత్రం శుక్రవారం విడుదల కానున్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. "ఏజెంట్' చిత్రానికి మూలకథ నాదే! దర్శకుడు సురేందర్ రెడ్డికి ఇచ్చాను. ఆయన ఏఏ మార్పులు చేసి తెరకెక్కించారో ఇంతవరకూ చూడలేదు. నితిన్ సినిమాలో బిజీ అయ్యి, ఇంకే సినిమా చూడలేకపోయాను." అని అన్నారు. "ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్ ఫుల్‌లెంగ్త్ కామెడీతో తెరకెక్కించాం. కుటుంబ సమేతంగా చూసి, ఆనందించవచ్చు." అని అన్నారు.

'ప్లేయర్ ఆఫ్ ది మంత్'

అవార్డు రేసులో మహ్మద్ షమీ

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డు రేసులో భారత పేసర్ మహ్మద్ షమీ నిలిచాడు. నవంబర్ నెలకు గానూ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయిన ఆటగాళ్ల జాబితాను ఐసిసి గురువారం ప్రకటించింది. పురుషుల విభాగంలో ఈ అవార్డు కోసం ముగ్గురు ఆటగాళ్లను ఐసిసి ఎంపిక చేసింది. ఈ జాబితాలో వన్డే ప్రపంచకప్‌లో బౌలింగ్‌లో రాణించిన టీమిండియా పేసర్ మహ్మద్ షమీ, ఆసీస్ స్టార్ ఓపెనర్ ట్రావిస్ హెడ్, ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ నిలిచారు.

మహ్మద్ షమీ..

వన్డే ప్రపంచకప్ టోర్నీ లీడింగ్ వికెట్ టేకర్‌గా షమీ నిలిచాడు. ఈ మెగా టోర్నీలో కేవలం 7 మ్యాచ్‌లు మాత్రమే ఆడిన షమీ.. 24 వికెట్లు పడ గొట్టి సత్తాచాటాడు. ఈ క్రమంలోనే అతడిని ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు ఐసిసి నామినేట్ చేసింది.

ట్రావిస్ హెడ్..

ఆస్ట్రేలియాజట్టు ఆరోసారి వన్డే ప్రపంచకప్‌ను చేజిక్కించుకోవడంలో కీలకపాత్ర పోషించిన ట్రావిస్ హెడ్ ఫైనల్లో సెంచరీతో కదం తొక్కాడు. భారత్‌తో జరిగిన ఫైనల్లో హెడ్ 137 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. ఈ టోర్నీలో కేవలం 5 మ్యాచ్‌లు మాత్రమే ఆడిన హెడ్.. 44 సగటుతో 220 పరుగులు చేశాడు.

గ్లెన్ మాక్స్‌వెల్..

వన్డే వరల్డ్‌కప్‌తో పాటు టీమిండియాతో జరిగిన టి20 సిరీస్‌లో మాక్స్‌వెల్ దుమ్మురేపాడు. ప్రపంచకప్ టోర్నీలో అఫ్గానిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర డబుల్ సెంచరీతో మాక్సీ చెలరేగాడు. ఓడిపోవాల్సిన మ్యాచ్‌ను ఒంటి చేత్తో మాక్సీ గెలిపించాడు. అదే విధంగా గౌహతి వేదికగా భారత్‌తో జరిగిన మూడో టీ20లో కూడా మెరుపు శతకంతో విరుచుకుపడ్డాడు.

టి20 ప్రపంచకప్ లోగో విడుదల

2024 జూన్‌లో వెస్టిండీస్, అమెరికా వేదికలుగా జరగనున్న పురుషుల టి20 ప్రపంచకప్ లోగోను అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) గురువారం విడుదల చేసింది. లోగోపై క్రికెట్ బ్యాట్, బాల్‌తో పాటు ఈ ఫార్మాట్‌కు సరిపోయే విధంగా ఆ లోగోను ఐసిసి రూపొందించింది. ఈసారి టి20 ప్రపంచకప్ కప్ చేజిక్కించుకొనేందుకు 20జట్లు పోటీపడనున్నాయి. ఆఫ్రికా రీజియన్‌నుంచి చివరి రెండు బెర్తులు పూర్తి కావడంతో మొత్తం 20జట్లు రేసులో నిలిచాయి. ఐసిసి 2007లో టి20 ప్రపంచకప్ టోర్నీలను నిర్వహిస్తోంది.

జట్లు: భారత్, ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, పాకిస్తాన్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, వెస్టిండీస్, కెనడా, ఐర్లాండ్, నమీబియా, నేపాల్, నెదర్లాండ్స్, ఒమన్, పపువా న్యూగినియా, స్కాట్లాండ్, ఉగాండా, అమెరికా.

ఇంగ్లండ్ గెలుపు

వెస్టిండీస్‌తో రెండో వన్డే

కర్రన్ (3/33)

ఆంటిగ్వా: తొలి వన్డేలో వెస్టిండీస్ చేతిలో ఓడిన ఇంగ్లండ్.. రెండో వన్డేలో సత్తాచాటింది. బుధవారం రాత్రి జరిగిన రెండో వన్డేలో ఇంగ్లండ్ జట్టు 6వికెట్ల తేడాతో వెస్టిండీస్‌పై ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ జట్టు 39.4ఓవర్లలో 202పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ హోప్(68), రూథర్‌ఫోర్డ్(63) అర్ధసెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లు శామ్ కర్రన్, లివింగ్‌స్టోన్‌కు మూడేసి, అట్కిన్సన్, రెహాన్ అహ్మద్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఇంగ్లండ్ జట్టు 32.5ఓవర్లలో 4వికెట్లు కోల్పోయి 206పరుగులు చేసి గెలిచింది. విల్ జాక్(73), జాస్ బట్లర్(58) అర్ధసెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లు మోటీకి రెండు, షెఫర్డ్, రూథర్డ్‌ఫర్డ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సామ్ కర్రన్‌కు లభించగా.. మూడో, చివరి వన్డే శనివారం(9న) బార్బొడాస్ వేదికగా జరగనుంది.

స్పెయిన్ చేతిలో ఓటమి

ప్రపంచకప్ జూనియర్ హాకీ టోర్నీ

కౌలాలంపూర్: ప్రపంచకప్ జూనియర్ హాకీ టోర్నమెంట్‌లో భారత్‌కు ఓటమి తప్పలేదు. గ్రూప్–సిలో ఉన్న భారత్ గురువారం జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో పటిష్ట స్పెయిన్ చేతిలో ఓడింది. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ 1–4గోల్స్ తేడాతో స్పెయిన్ చేతిలో ఓడింది. స్పెయిన్ తరఫున కబ్రే వెబ్రెల్ 1, 41వ ని.లో రఫి 18, 50వ ని.లో రెండేసి గోల్స్ కొట్టారు. ఇక భారత్ తరఫున ఏకైక గోల్‌ను రోహిత్ రెండో అర్ధభాగంగా 33వ ని.లో చేశాడు. తొలి లీగ్ మ్యాచ్‌లో కొరియాపై 4–2గోల్స్‌తో నెగ్గిన భారత్.. నేటి మ్యాచ్‌లో ఓటమితో గ్రూప–సిలో మూడోస్థానానికి పడిపోయింది. ఇక స్పెయిన్ జట్టు వరుసగా రెండో మ్యాచ్‌లోనూ గెలిచి 6పాయింట్లతో అగ్రస్థానంలో నిలువగా.. కొరియా 4–1గోల్స్‌తో కెనడాను చిత్తుచేసి రెండోస్థానానికి ఎగబాకింది. శనివారం జరిగే ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారతజట్టు కెనడాతో తలపడనుంది. మరో మ్యాచ్‌లో స్పెయిన్–కొరియాతో ఆడనుంది. ఆ మ్యాచ్‌లు ముగిసిన తర్వాత క్వార్టర్‌ఫైనల్ బెర్తులు ఖరారు కానున్నాయి. ఇక గ్రూప్–డిలో పాకిస్తాన్ జట్టు 4–0తో న్యూజిలాండ్‌ను, నెదర్లాండ్స్ జట్టు 5–3తో

రెండోరోజు ఆట వర్షార్పణం

బంగ్లాదేశ్–న్యూజిలాండ్ రెండోటెస్ట్

మీర్‌పుర్: బంగ్లాదేశ్–న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న రెండోటెస్ట్ రెండోరోజు ఆట వర్షం కారణంగా రద్దయ్యింది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ వర్షం కురుస్తూనే ఉండడంతో ఇరుజట్ల కెప్టెన్లతో మాట్లాడి రిఫరీ మ్యాచ్‌ను రద్దు చేశారు. శుక్రవారం యథావిధిగా ఉదయం న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ కొనసాగించనుంది. తొలి టెస్టులో నెగ్గిన బంగ్లాదేశ్ రెండోటెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 172 పరుగులకు పరిమితం కాగా.. న్యూజిలాండ్ జట్టు 55 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ విషయం తెలిసిందే. క్రీజ్‌లో డారిల్ మిచెల్(12), గ్లెన్ ఫిలిఫ్స్(5) ఉన్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68